తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం








శనివారం జనవరి 3, 2026 | సంపుటి :03 | సంచిక :183 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,


## పుతిన్ నివాసంపై డ్రోన్ దాడులు

### అమెరికాకు ఆధారాలు సమర్పించిన రష్యా

### ట్రంప్ చర్యలకు విఘాతంగా మారిన పరిస్థితులు



యుద్ధం ముగించేందుకు ప్రయత్నాలు జరుగుతుండగా.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇల్లే లక్ష్యంగా డ్రోన్ దాడులు జరగడం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది ఉద్రిక్తతలను మరింత పెంచేదిగా మారింది. ఉక్రెయిన్ దళాలు ఈ దాడికి పాల్పడ్డాయంటూ రష్యా ఆరోపించిన సంగతి తెలిసిందే. వీటిని పలు దేశాలు ఖండిస్తున్న నేపథ్యంలో.. దాడి నిజమేనని నిరూపించుకునే పనిలో పడింది రష్యా. పేజి 2లో

## ఇవిఎంలపై దుమారం వేళ కర్నాకలో ఊహించని షాక్

### ఇవిఎంల పనితీరుపై జనం సంతృప్తి వ్యక్తం

### రాహుల్ తరచూ విమర్శలపై బిజెపి ఫైర్



ఇవిఎంలపై దుమారం రేపుతున్న కాంగ్రెస్‌కు అశనిపాతం లాంటి అనుభవం ఎదురయ్యింది. అది కూడా తమ పార్టీ అధికారంలో ఉన్న కర్నాటక నుంచే రావడం విశేషం. ఎన్నికల పక్రియలో విశ్వసనీయత, ఈవీఎంల పనితీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తరచూ విమర్శలు వ్యక్తం చేస్తోన్న వేళ..

## హైదరాబాద్‌ను 360 డిగ్రీలు కవర్ చేసేలా మెట్రో విస్తరణ: మంత్రి శ్రీధర్ బాబు




హైదరాబాద్: మున్సిపల్ పరిపాలన వ్యవస్థను పటిష్టం చేసే దిశగా ముందుకు వెళ్తున్నామని తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. అసెంబ్లీలో పురపాలక, జీహెచ్ఎంసీ చట్టసవరణ బిల్లుపై చర్చలో శ్రీధర్ బాబు మాట్లాడారు. జీహెచ్ఎంసీలో పౌరులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రణాళిక రూపొందించామని చెప్పారు. హైదరాబాద్‌ను మళ్లీ ఎన్ని కార్పొరేషన్లుగా విభజిస్తామో ఇంకా నిర్ణయించలేదని చెప్పారు.

"ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే గ్రేటర్ విలీనం. మూసీ విషయంలో సీఎం ఎవరి పేర్లు ప్రస్తావించలేదు. పేర్లు ప్రస్తావించనప్పుడు భారత రాష్ట్ర సమితి సభ్యులు ఎందుకు స్పందిస్తున్నారు. మూసీ విషయంలో సభ్యుల సూచనలు స్వీకరిస్తామని సీఎం చెప్పారు. గ్రేటర్‌ను ఎన్ని కార్పొరేషన్లుగా విభజించాలో అందరి అభిప్రాయాలు తీసుకుని ముందుకెళ్తాం. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించాలని ప్రాథమికంగా అనుకుంటున్నాం. ప్రస్తుతం హైదరాబాద్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 174 పాయింట్లు ఉంది. నగరంలో గాలి నాణ్యత ముమ్ముందు మరింత పడిపోకూడదని భావిస్తున్నాం. కాలుష్యం మరింత పెరిగిపోకూడదనే.. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలించే ప్రక్రియ చేపట్టాం. హైదరాబాద్‌ను 360 డిగ్రీలు కవర్ చేసేలా.. మెట్రో విస్తరణ చేపట్టాలని నిర్ణయించాం. పేజి 2లో

## తెలంగాణ రాష్ట్రం లో

# మరో కొత్త జిల్లా...?




### రంగారెడ్డి రెండు జిల్లాలుగా ఏర్పాటు!


**గున్నాల అనిల్ రెడ్డి**
**తెలంగాణ తెలుగు వెలుగు ప్రత్యేక ప్రతినిధి**




రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్పంచ్ ఎన్నికలు ఘన విజయం సాధించిన తర్వాత రాజకీయ సమీకరణలు, రూపుదిద్దుకుంటున్నాయి. గ్రేటర్ మహానగర పురపాలక వార్డులు150 నుండి 300కు పెంచుతు పునర్విభజన, విస్తరణ జరిగింది, దేశంలోని అతిపెద్ద నగరం గా నిలిచింది, ఈ నగరం చుట్టూ నాలుగు పోలీస్ కమిషనరేట్ లను పెంచి ,ఫ్యూచర్ సిటీ, తోపాటు రంగారెడ్డి జిల్లా ను రెండు గా విడదీసి మరో జిల్లాగా ఏర్పాటు చేయడం వంటి పనులు చక చక వెంటనే జరిగిపోతున్నాయి. రేవంత్ రెడ్డి అట్లా ఆదేశాలు ఇవ్వడం అధికారులు అలా ప్రణాళికలు వేగంగా సిద్ధం చేస్తుంది. మొదటి నుండి ప్రతి పనికి ఆటంకాలు అడ్డంకులు ఎన్ని వచ్చినా వాటిని లెక్కచేయకుండా విమర్శలను తిప్పికొడుతూ తాను ఏమిటో నని నిరూపించుకునే ప్రయత్నంలో పనులను వేగవంతం చేశారు. ఇప్పటిదాకా గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి, ముందుకు దూసుకెల్లడమే దీనికి తార్కాణం. అధిష్టానం వద్ద తన మెప్పు, మన్ననలు పొందుతూ మంత్రి వర్గాన్ని కూడా దాటిగా దీటుగా నడిపిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు.

గ్రేటర్ పరిధిలో జిల్లాల పునర్విభజనకు ప్రభుత్వం సన్నాహాలు – హైదరాబాద్?, మల్కాజిగిరి జిల్లాల బౌండరీలు మార్చేందుకు వివరాలు సేకరిస్తున్న రెవెన్యూ అధికారులు – అబ్దుల్లాపూర్‌మెట్ మండలంపై నిర?యం పెండింగ్

హైదరాబాద్ మహానగర పాలక సంస్థను పునర్విభజించిన విధంగానే గ్రేటర్ పరిధిలో జిల్లాలను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. నూతనంగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్, పునర్విభజించిన హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల హద్దులు, జిల్లాల సరిహద్దులు ఒకే విధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. గ్రేటర్ హైదరాబాద్? పరిధిలో కొద్దిరోజుల క్రితం వరకు 3 పోలీస్ కమిషనరేట్లు, మూడు జిల్లాలున్నాయి.

గ్రేటర్ హైదరాబాద్ పరిధి నాలుగు పోలీస్ కమిషనరేట్లుగా మార్చిన నేపథ్యంలో మూడు జిల్లాల పరిధిని కూడా మార్చాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించినట్లుగా సమాచారం. హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల బౌండరీలను మార్చేందుకు రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు వివరాలు సేకరిస్తున్నారని తెలిసింది. నూతనంగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధికి సమానంగా ఓ కొత్త జిల్లాను ఏర్పాటు చేయనున్నట్లుగా తెలిసింది. వీటికి సంబంధించిన ముసాయిదా నోటిఫికేషన్ కొద్ది రోజుల్లో విడుదల చేయనున్నట్లు సమాచారం.

హైదరాబాద్ జిల్లాలో మార్పులు, చేర్పులు :హైదరాబాద్ జిల్లాలో పలు మార్పులు చేర్పులు చోటుచేసుకోనున్నాయి. ప్రస్తుతం ఈ జిల్లాలో 16 మండలాలున్నాయి. ఇందులో తిరుమలగిరి, మారేడ్‌పల్లి మండలాలను మల్కాజిగిరి జిల్లాలోకి మార్చనున్నట్లుగా తెలుస్తోంది. అమీర్‌పేట మండలంలోని బేగంపేట ప్రాంతాన్ని మల్కాజ్?గిరి ప్రాంతంలో భాగం చేయనున్నారు. హైదరాబాద్ జిల్లాల సరిహద్దు మండలాలుగా బండ్లగూడ, బహదూర్‌పురలు ప్రస్తుతం ఉండగా, ఇకపై రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాలకు విస్తరించనుంది. ఈ మండలాల్లో జీహెచ్ఎంసీ(గ్రేటర్ హైదరాబాదా మున్సిపల్ కార్పొరేషన్) పరిధి ఎంత వరకు ఉంటుందో అంతవరకు మాత్రమే హైదరాబాద్ జిల్లా పరిధిలోకి రానున్నట్లుగా తెలుస్తోంది.

అబ్దుల్లాపూర్‌మెట్ మండలంపై నిర?యం పెండింగ్ :మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రస్తుతం సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల పరిధిలో విస్తరించి ఉంది. పునర్విభజన అనంతరం మల్కాజిగిరి కమిషనరేట్ పరిధి ఎంతవరకు ఉందో జిల్లా అంతవరకు విస్తరించనున్నట్లుగా తెలుస్తోంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో రంగారెడ్డి జిల్లాలోని హయత్‌నగర్, సరూర్‌నగర్ మండలాలు విలీనం కానున్నాయి. పునర్విభజన అనంతరం మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఎల్బీనగర్(రంగారెడ్డి జిల్లా), కంటోన్మెంట్(హైదరాబాద్ జిల్లా) శాసనసభ నియోజకవర్గాలు మేడ్చల్ జిల్లా పరిధిలోకి రానున్నాయి. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఉండగా అది జీహెచ్ఎంసీ పరిధి దాటి ఉండడం వల్ల ఈ మండలంపై ఇంకా నిర?యం తీసుకోలేదు.

రంగారెడ్డి పరిధిలో మార్పులు :రంగారెడ్డి జిల్లా పరిధి విస్త ృతంగా ఉండడం, జిల్లా పరిధిలో పలు ఐటీ కంపెనీలు, పరిశ్రమలు, గేటెడ్ కమ్యూనిటీలుండడం వల్ల అర్బన్, రూరల్ జిల్లాలుగా విభజించనున్నట్లుగా సమాచారం. సైబరాబాద్ పోలీస్ కమిషరేట్ పరిధి మొత్తాన్ని అర్బన్ జిల్లాగా, ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధిని రూరల్ జిల్లాగా విభజించనున్నారు. షాద్‌నగర్, శంషాబాద్ రూరల్ మండలం, చేవెళ్ల, ఆమనగల్లు, కేశంపేట, తలకొండపల్లి, మాడ్గుల, యాచారం, మంచాల, కందుకూరు, మహేశ్వరం మండలాలను రూరల్ జిల్లాగా ఏర్పాటు చేయనున్నట్లుగా తెలుస్తోంది. జనగణన(సెన్సస్)-2027లో భాగంగా వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు దేశవ్యాప్తంగా హౌసింగ్ సెన్సస్ నిర్వహించనున్నారు. వచ్చే ఏడాది జనవరి చివరలోపు పునర్విభజన ప్రక్రియను చేపట్టనున్నామని సీనియర్ ఐఏఎస్ అధికారి ఒకరు వెల్లడించారు.

జీహెచ్?ఎంసీలో 27 పట్టణ స్థానిక సంస్థలు : హైదరాబాద్? మహానగరం బ ృహత్? నగరంగా మారిందనే విషయం తెలిసిందే. ఈ జీహెచ్?ఎంసీ విస్తరణ ప్రక్రియను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేవలం వారం రోజుల వ్యవధిలోనే మొత్తం తంతు పూర్తి చేసింది. ఔటర్? రింగ్? రోడ్డును(ఓఆర్?ఆర్?) ఆనుకొని ఉన్న 20 పురపాలక సంఘాలు, 7 నగరపాలక సంస్థలను జీహెచ్?ఎంసీలో(గ్రేటర్? హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్?) విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో హైదరాబాద్? మహానగర సరిహద్దులు అనేవి ఔటర్? రింగ్? రోడ్డు వరకు విస్తరించాయి.

## ఏడాదిలో మచిలీపట్నం పోర్టు పూర్తి

### పోర్టు కనెక్టివిటీ కోసం రోడ్ల నిర్మాణం చేయాలి

### ఎంపి బాలశౌరితో కలసి పర్యటించిన మంత్రి కొల్లు



మచిలీపట్నం,జనవరి2: మచిలీపట్నం పోర్టు ఒక సంవత్సరంలో పూర్తి అవుతుందని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. పోర్టు కనెక్టివిటీ కోసం రోడ్ల నిర్మాణం చేయాల్సి ఉందని పేర్కొన్నారు. శుక్రవారం కృష్ణా జిల్లాలో మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించారు. పలు కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడారు. దాదాపు రూ.400 కోట్లతో పోర్టు కనెక్టివిటీ రోడ్డుకు శ్రీకారం చుట్టాలని అనుకుంటున్నామని తెలిపారు మంత్రి కొల్లు రవీంద్ర. పోర్టు కనెక్టివిటీ రోడ్డుకు ఎక్కడ ఫ్లైఓవర్, అండర్ పాసులు ఉండాలో అధికారులు ప్రణాళికలు వేస్తున్నారని చెప్పుకొచ్చారు. మచిలీపట్నం, విజయవాడ జాతీయ రహదారిని 6 లైన్లుగా విస్తరించాలని తమ ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. ఇందుకోసం రూ. 2 వేల కోట్లు ఖర్చవుతాయని వివరించారు. అవుటర్ రింగ్ రోడ్డుకు ప్రతిపాదన చేశామని తెలిపారు. విజయవాడ నుంచి గోశాల వరకు రోడ్డు విస్తరణ చేయాలని ఆలోచన చేస్తున్నామని చెప్పుకొచ్చారు మంత్రి కొల్లు రవీంద్ర. పెడన, గుడివాడ ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో హైవేకు సంబంధించి కొన్ని ప్రతిపాదనలు చెప్పారని ప్రస్తావించారు. కత్తిపూడి, ఒంగోలు జాతీయ రహదారి 350 కిలోమీటర్లు ఉంటుందని వెల్లడించారు. ఈ రహదారికి తీర ప్రాంత గ్రామాలు తాళ్లపాలెం, గిలకలదిండి, కోడూరు ప్రాంతాలను కలపాలని ఎమ్మెల్యేలు చెప్పారని అన్నారు. తీర ప్రాంతాలను కలుపుతూ హైవే నిర్మాణం చేస్తే ఆయా గ్రామాల్లో కూడా అభివృద్ధి జరుగుతుందని మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు. పేజి 2లో

## మాంజా పంజా.. తస్మాత్ జాగ్రత్..

### చైనా మంజా వాడితే కఠిన చర్యలు

### సోదాలు చేపట్టిన సైబరాబాద్ పోలీసులు



నైలాన్ 'చైనీస్' మాంజా, గాజు లేదా లోహంతో కోటింగ్ చేసిన పదునైన దారాల వినియోగం వల్ల రాష్ట్రంలోని ఇటీవల వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆకాశంలో ఎగిరే గాలిపటం ఆనంద హేతువైతే, అదే రోడ్డుపై పడే మాంజా దారం మృత్యువకు కారణం అవుతోంది. ఇది శోఛనీయం. మనుషులు, జంతువులు, పక్షుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తోంది. పేజి 2లో

## నేడు కొండగట్టుకు డిప్యూటి సిఎం పవన్

### టిటిడి నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



అమరావతి,జనవరి2: ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం తెలంగాణ రాష్ట్రంలోని కొండ గట్టు ఆంజనేయ స్వామి క్షేత్రానికి కళ్యాణ్ వెళ్లనున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయ క్షేత్రానికి తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ నిధులు మంజూరు చేసింది. టీటీడీ నుంచి రూ.35.19 కోట్ల నిధులతో సత్రం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలు చేయనున్నారు. ఈ క్రమంలోపవన్ కళ్యాణ్ కొండగట్టుకు వెళ్లి.. ఈ నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. పేజి 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
శనివారం జనవరి 3, 2026

## మూసీ పునరుజ్జీవంతో నగరానికి మహర్దశ

### గోదావరి జలాలతో నిరంతరంగా ప్రవాహం
### మూసీ పరివాహకరంలో నైట్ బజార్ల అభివృద్ధి
### నిర్వాసితులకు పక్కా ఇళ్లు కట్టించి ఇస్తాం
### మూసీ పొడువునా ఎలివెటెడ్ కారడార్ల నిర్మాణం
### అంతర్జాతీయ కన్సల్టెంట్లతో ప్రణాళికలు
### డిపిఆర్ సిద్ధం కాగానే ఎమ్మెల్యేలకు వివరణ
### కొందు కావాలనే మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు
### అసెంబ్లీలో మూసీ అభివృద్ధిపై సిఎం రేవంత్ వివరణ

మూసీ పునరుజ్జీవనంతో హైదారబాద్ ఖ్యాతిని మరింత పెంచడంతో పాటు, మెరుగైన నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. మూసీ పొడువునా గోదావరి నీటిని పారించి సుందరంగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ క్రమంలో నిర్వాసితులకు పునరావసం కూడా కల్పిస్తామని అన్నారు. నిజాం ఎంతో ముందుచూపుతో మూసీ పొడవునా మంచి కట్టడాలు కట్టి ఆదర్శంగా నిలిచారని అన్నారు. నిజాంలు నిర్మించిన ప్రాజెక్టులే హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని అన్నారు. గతంలో జలవనరులను కాపాడుకొనే ప్రయత్నాలు జరగలేదని విమర్శించారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో జరగిని చర్చలో సీఎం మాట్లాడారు. గతంలో జల వనరులను కలుషితం చేశారు. కబ్జాలతో ఫాంహౌస్‌లు నిర్మించారు. వాటి డ్రైనేజీలను జంట జలాశయాలకు కలిపారు. నిందితులపై ఉక్కుపాదం మోపాం. డ్రైనేజీలను కూలగొట్టాం. కాకతీయుల నుంచి నిజాం వరకు నదీ పరివాహకంలోనే ప్రాజెక్టులు చేపట్టారు. వరద ముంపు నుంచి నగరాన్ని రక్షించేందుకు 1922 నాటికి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ ప్రాజెక్టులు చేపట్టారు. ప్రపంచ దేశాలతో హైదరాబాద్ పోటీపడేలా నగరాన్ని నిజాంలు తీర్చిదిద్దారు. వారు చేసిన అభివృద్ధిని గత పాలకులు కనుమరుగు చేశారు. నదులను కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా మార్చారు. నగరంలోని మురుగుకాల్వలను మూసీకి కలిపారు. ఇలా కలుషితం చేయడంతో నల్గొండ జిల్లాలోని మూసీ పరివాహక ప్రజలు జీవించలేని దుర్భర పరిస్థితి నెలకొంది. ఆ పరిస్థితి నుంచి కాపాడాలని వేలాది మంది విజ్ఞప్తి చేశారని సిఎం తెలిపారు. ఈ నేపథ్యంలో మూసీ సుందరీకరణపై అధ్యయనం చేశాం. ఏడాదంతా నదిలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు రూపొందించాం. మూసీ ప్రక్షాళనకు కన్‌స్టలెంట్ కోసం గ్లోబల్ టెండర్లు పిలిచాం. 3 సంస్థలు జాయింట్ వెంచర్ కింద మూసీ పునరుద్ధరణ పనులు చేపట్టాయి. గోదావరి నుంచి 20 టీఎంసీల నీరు నగరానికి తరలించాలనే ప్రణాళిక ఉందని, అందులో ప్రజల దాహార్తిని తీర్చేందుకు 15 టీఎంసీలు, గండిపేటకు మరో 5 టీఎంసీలు తరలించేలా ఆలోచిస్తున్నామని వివరించారు. నదీ పరివాహక ప్రాంతాల్లో సుందరీకరణపై లండన్, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్‌లలో అధ్యయనం చేశాం. ప్రపంచస్థాయి నగరాల్లో నదీ పరివాహక ప్రాంతాలను కాపాడుకొని వ్యాపార కేంద్రాలుగా మార్చారు. ఆర్థికవ్యవస్థ బలోపేతానికి ఆయా దేశాలు పోటీపడుతున్నాయి. గుజరాత్‌లో సబర్మతి నది అభివృద్ధి కోసం 60వేల కుటుంబాలను తరలించారు. యూపీలో గంగా నదిని ప్రక్షాళన చేసి రివర్‌ఫ్రంట్ ఏర్పాటు చేశారు. ఆ అభివృద్ధిని భాజపా ఎన్నికల అజెండాగా మార్చారు. ఆయా రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళనను వ్యతిరేకించడం లేదని రేవంత్ వివరించారు. కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని విపక్ష పార్టీలోని పలువురు కీలక నేతలకు సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు. మూసీ కాలుష్యం కంటే కొందరు మనుషుల కడుపులో ఉన్న విషం అత్యంత ప్రమాదకరమన్నారు. తాను వివరాలు చెబుతుంటే ఎందుకు విషం కక్కుతున్నారంటూ విపక్ష సభ్యులను ఆయన సూటిగా నిలదీశారు. ప్రజలకు నిజాలు తెలియవద్దని చర్చ జరగకుండా చూడాలనుకుంటున్నారా? అని వారిని ప్రశ్నించారు. వివరాలు చెబుతుంటే నొప్పి ఎందుకు మీకు అంటూ విపక్ష సభ్యులపై ఆయన మండిపడ్డారు. మూసీకి అడ్డంగా పడుకుంటామంటున్న వారు..మొన్న వర్షాలు వచ్చినప్పుడు ఎక్కడికిపోయారంటూ వారిని సీఎం రేవంత్ రెడ్డి కడిగేశారు. కొంతమంది తనను రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటున్నారని.. రియల్ ఎస్టేట్ సైతం ఒక ఇండస్ట్రీనే అని ఆయన వివరించారు. హైటెక్ సిటీ నిర్మించాలనుకున్నప్పుడు కూడా ఇలాంటి విమర్శలే చేశారని పేర్కొన్నారు. రోజు రోజుకు పట్టణీకరణ పెరుగుతుందని చెప్పారు. రాబోయే 20 ఏండ్లలో 75 శాతానికి పట్టణీకరణ పెరుగుతుందని తెలిపారు. తెలంగాణలో మూసీ నది 240 కిలోమీటర్లు ప్రవహిస్తుందన్నారు. అనంతగిరి హిల్స్ నుంచి వాడపల్లి వరకు మూసీ ప్రవాహం ఉందన్నారు. మూసీ, ఈసీ నదులు కలిసే చోటు బాపుఘాట్ నిర్మిస్తామని.. అందుకే అక్కడ గాంధీసరోవర్ ప్రాజెక్ట్ చేపట్టామని తెలిపారు. నదీ పరివాహక ప్రాంతంలోనే అభివృద్ధి జరుగు తుందని పేర్కొన్నారు. మూసీ నది ప్రక్షాళనను మొదట 21 కిలోమీటర్లు చేయాలని చూస్తున్నామని.. హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు అభివృద్ధి చేస్తామని చెప్పారు. మార్చిలో తొలి దశ పనులు ప్రారంభిస్తామన్నారు. సంక్రాంతిలోగా తొలి దశ డీపీఆర్‌పై క్లారిటీ ఇస్తామని పేర్కొన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 51 కి.మీ మూసీ అభివృద్ధి చేస్తామని వివరించారు. 51 కి.మీ ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తామన్నారు. మీరాలం ట్యాంక్ కూడా మూసీ అభివృద్ధిలో భాగమేనని స్పష్టం చేశారు. ఈ ట్యాంక్‌పై రూ.450 కోట్లతో బ్రిడ్జి నిర్మిస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. నదులు కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా చేశారని మండిపడ్డారు. నదీ పరివాహక ప్రాంతాల నిర్వాసితులకు ప్రత్యామ్నాయం కోరామని చెప్పారు. మూసీ నది కలుషితం కారణంగా నల్లగొండ జిల్లాలో ప్రజలు జీవించలేని పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కలుషిత నీటి నుంచి కాపాడాలని వేలాదిగా విజ్ఞప్తులు వచ్చాయన్నారు. ఏడాదంతా మూసీలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. మూసీ పరివాహాక ప్రాంతంలో ఆలయాలు, మసీదులు, గురుద్వారాలు, చర్చి నిర్మిస్తామని తెలిపారు. మూసీ నదిని ప్రక్షాళన చేయాల్సిందేనని స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌ను 360 డిగ్రీలు కవర్ చేసేలా మెట్రో విస్తరణ: మంత్రి శ్రీధర్ బాబు

మొదటి పేజీ తరువాయి

అనుమతులు, నిర్వహణలో సమస్యలు రావొద్దనే మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం టేకోవర్ చేస్తోంది. హైదరాబాద్‌లో ముందుందు మొత్తం ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం" అని మంత్రి వెల్లడించారు.

గత ప్రభుత్వం అలా చేసింది..

"జీహెచ్‌ఎంసీలో వార్డుల సమస్య ఉంటే పరిష్కరిస్తాం. ఇప్పటికే 8 మంది జోనల్ కమిషనర్లను నియమించాం. హైదరాబాద్ పరిపాలన కోసం ప్రత్యేకంగా ఇద్దరు ఐఏఎస్ అధికారులను నియమించాం. గత ప్రభుత్వం సిబ్బందిని నియమించకుండానే జిల్లాలను 33కి పెంచింది. 33 కలెక్టరేట్‌లను నిర్మించింది కానీ.. వాటిలో సిబ్బంది లేరు. ఈ ప్రభుత్వం రాగానే టీజీపీఎస్సీ ద్వారా కలెక్టరేట్లలో సిబ్బందిని నియమించాం. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడించింది. ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరు ఉంటే.. అది కూడా తొలగించారు" అని శ్రీధర్ బాబు అన్నారు.

## ఏడాదిలో మచిలీపట్నం పోర్టు పూర్తి

మొదటి పేజీ తరువాయి

పామర్రు నుంచి చల్లపల్లి వరకు ఉన్న రహదారిని పీఎం గతి శక్తి ద్వారా అభివృద్ధి చేస్తామని తెలిపారు. 4 లైన్ల నుంచి 6 లైన్ల రహదారిని అభివృద్ధి చేసే క్రమంలో ఇప్పుడు ఉన్న సమస్యలు పరిష్కారం చేసేలా డీపీఆర్‌లో పెట్టాలని ఎమ్మెల్యేలు కోరుతున్నారని అన్నారు. కంకిపాడు నుంచి గుడివాడ వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదన చేశామని వెల్లడించారు. ఆయా ప్రాజెక్టులు ఆలస్యం అవుతున్నాయంటే దానికి అనేక కారణాలు ఉన్నాయని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## మాంజా పంజా.. తస్మాత్ జాగ్రత్..

మొదటి పేజీ తరువాయి

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్ ? చందానగర్ ప్రధాన రహదారి, మాదాపూర్, హైటెక్ సిటీ, కూకట్‌పల్లి, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో ఇటీవలి కాలం లో ద్విచక్ర వాహనదారుల మెడలకు చైనీస్ మాంజా చిక్కి తీవ్ర గాయాలపాలైన ఘటనలు కలకలం రేపాయి. బాలానగర్ రహదారిపై ట్రాఫిక్ మధ్యలో ద్విచక్ర వాహనదారుడి మెడకు దారం తగలడం వలన మెడకు తీవ్ర గాయమయ్యింది. అపార్ట్ మెంట్లు, మేడలపై నుంచి గాలిపటాలు ఎగురవేయడం కారణంగా మాంజా చెట్ల కొమ్మలకు, విద్యుత్ తీగలకు చిక్కి రోడ్డుపై వేలాడటం కారణం గా ప్రమాదాలకు దారి తీస్తోంది. చైనీస్ మాంజా నైలాన్, సింథటిక్ ÷బైర్‌తో తయారవడంతో పాటు గాజుపొడి, లోహచూర్ణం పూత ఉండటంతో అత్యంత పదునుగా, ప్రమాదకరంగా మారుతోంది. ఈ మాంజా ఒక్కసారిగా వేగంగా మెడకు చుట్టుకుంటే తీవ్ర రక్తస్రావం జరిగి ప్రాణాపాయం ఏర్పడే ప్రమాదం ఉంది. మానవులకే కాదు, పక్షులు, ఇతర మూగజీవలకూ ఈ మాంజా వల్ల తీవ్రంగా నష్టపోతున్నాయి. పిచ్చుకలు, కాకులు, గద్దలు, రెక్కలకు దారాలు చిక్కి ఎగరలేక మృతి చెందుతున్న ఘటనలు నమోదవుతున్నాయి. వీధి కుక్కలు, పశువుల కాళ్లకు దారాలు చుట్టుకుని గాయాలవుతున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రజల భద్రత దృష్ట్యా మాంజా అమ్మినా, వినియోగించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సైరాబాద్ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. సైబరాబాద్ లో ఈ సంవత్సరం చైనీస్ మాంజా విక్రయదారులపై 53 కేసులు నమోదయ్యాయి. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు తనలిఖీలు చేపట్టారు. చైనీస్ మంజా అమ్మకాలపై నిషేదం ఉందని, అమ్మితే కఠినచర్యలు తప్పవవని సైబరాబాద్ పోలీసుల సూచనలు చేశారు. చైనీస్ మాంజా, నైలాన్, గాజు లేదా మెటల్ కోటింగ్ ఉన్న చైనీస్ మాంజాను అమ్మవద్దు, కొనవద్దన్నరు. చైనీస్ మాంజా విక్రయం, నిల్వ, రవాణా చట్టవిరుద్ధమని హెచ్చరించారు. ఇంటి పైకప్పులు, టెర్రస్ ల పై గాలిపటాలు ఎగరవేసేటప్పుడు అదనపు జాగ్రత్తలు తప్పనిసరి. గోడ అంచులు లేని మి÷–దదె పై నుంచి కింద పడే ప్రమాదాలు పొంచి ఉన్నాయి. పిల్లలు గాలిపటాలు ఎగరవేసే సమయంలో ప్రమాదాలు జరగకుండా తల్లిదండ్రులు లేదా పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలి. రోడ్లు, ప్రధాన రహదారులు, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో గాలిపటాలు ఎగరవేయ కూడదు.విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లు, సెల్ టవర్ల సమీపంలో గాలిపటాలు ఎగరవేయడం ప్రమాదకరం. విస్తృతమైన బహిరంగ ప్రదేశాలు, మైదానాలను మాత్రమే గాలిపటాలు ఎగురవేయడానికి అనువైనవి. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. తద్వారా ప్రమాదలను కొంతవరకు నివారించవచ్చు. రోడ్డుపై వేలాడుతున్న గాలిపటాల దారాలు కనిపిస్తే వెంటనే జీహెచ్‌ఎమ్ సీ అధికారులకు సమాచారం ఇవ్వాలి.

తెగిపోయిన గాలిపటాల దారాలను రోడ్లు, చెట్లపై కనిపిస్తే సురక్షితంగా సేకరించి జాగ్రత్తగా డిస్పోజ్ చేయాలి. చెట్లపై లేదా విద్యుత్ తీగలపై చిక్కుకున్న దారాలను స్వయంగా తొలగించే ప్రయత్నం చేయకూడదు.వాహనదారులు గాలిపటాల సీజన్‌లో మితవేగంతో ప్రయాణించాలి.చిన్న పిల్లలను

రోడ్లపై లేదా జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో గాలిపటాలు ఎగరవేయడానికి అనుమతించకూడదు.

చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. చట్టవిరుద్ధంగా చైనీస్ మాంజా వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

## గూడ్స్‌కి వాహనాలపై 7.5 శాతం లైఫ్ టాక్స్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,జనవరి2: తెలంగాణ రాష్ట్రంలో మోటారు వాహనాల పన్ను విధానంలో మార్పులు చోటు చేసుకున్నాయి. శుక్రవారం రవాణా శాఖలో తెలంగాణ మోటారు వాహనాల పన్ను సవరణ చట్టంపై శాసన సభలో చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 4 వీలర్ తేలికపాటి గూడ్స్ వాహనాలకు త్రైమాసిక టాక్స్ ఉండేదని ప్రస్తావించారు. రవాణా శాఖ నిపుణులతో చర్చించి గూడ్స్‌కి సంబంధించిన వాహనాలపై లైఫ్ టాక్స్ విధిస్తూ 7.5 శాతానికి అమలు చేశామని వివరించారు. ఇది కొత్తగా రిజిస్టకనేషన్ అయ్యే వాహనాలకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టంచేశారు.

త్వరలో ఢిల్లీ మాదిరిగా ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్స్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. డ్రైవింగ్ స్కూల్స్‌పై కూడా ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో వాహన సారధిలో తెలంగాణ చేరలేదని చెప్పుకొచ్చారు. దేశంలో 29 రాష్ట్రాలు వాహన సారధిలో చేరితే తెలంగాణ మాత్రం చేరలేదని.. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని వాహన సారధిలో చేర్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో రోడ్ సేఫ్టీపై సెస్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ,కర్ణాటక , మహారాష్ట్ర ,గుజరాత్ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. ద్విచక్ర వాహనాలకు రూ.2 వేలు, లైట్ మోటార్ వాహనాలకు రూ.5 వేలు , హెవీ వాహనాలకు రూ.10 వేలు రోడ్ సేఫ్టీ సెస్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. కొత్తగా రిజిస్టర్ అయ్యే వాహనాలకు మాత్రమే రోడ్ సేఫ్టీ సెస్ విధించినట్లు వివరించారు. ఆటోలు ,ట్రాక్టర్లకు ఇది వర్తించదని స్పష్టం చేశారు. మరణాలు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలతోనే జరుగు తున్నాయని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఇటీవల ఒక ప్రకటన చేశారని ప్రస్తావించారు. జనవరి 1వ తేదీ నుంచి జనవరి 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తాము రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తామని.. విద్యార్థులు వారి తల్లిదండ్రుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. ఇందుకోసం విద్యాశాఖ, సంక్షేమ శాఖ, పలు పాఠశాలలు పాల్గొనేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. రోడ్డు భద్రతాపై విద్యార్థులకు, ప్రతి పౌరుడుకి అవగాహన కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. యూనిసెఫ్ సహకారంతో పలు పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. తెలంగాణను రోడ్డు ప్రమాదాల రహితంగా మార్చడానికి జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామని వెల్లడించారు మంత్రి పొన్నం ప్రభాకర్. రాష్ట్రంలో వెయ్యి మంది రవాణా శాఖ అధికారులు ఉంటే ..1. 80 లక్షల వాహనాలు ఉన్నాయని..ఒక్కొక్కటిగా వాహనాలు పరిశీలించడం కుదరదని చెప్పుకొచ్చారు. ఎవరికీ వారే స్వయంగా వాహనాల ఫిట్‌నెస్ చూసుకోవాలని.. రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు.

వికారాబాద్ బస్సు ప్రమాదంలో ఎవరో చేసిన తప్పిదానికి అమాయకులు చనిపోయారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ విద్యార్థులు, ఇతర పాఠశాలల్లోని విద్యార్థులు రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు , అధికారులు, విద్యార్థులు అందరూ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో పాల్గొనాలని మార్గనిర్దేశం చేశారు. బ్లాక్ స్పాట్‌లను నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అతి వేగాన్ని కట్టడి చేసేలా కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రోడ్ సేఫ్టీ మంత్‌పై లేఖ రాశారని ప్రస్తావించారు మంత్రి పొన్నం ప్రభాకర్. రోడ్ సేఫ్టీపై ప్రజలు, అన్ని విభాగాల అధికారులు భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా చర్యలు తీసుకుంటున్నామనే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు. గూడ్స్ ఆటోలకు , తేలికపాటి వాహనాలకు మాత్రమే త్రైమాసిక టాక్స్ నుంచి లైఫ్ టాక్స్‌లోకి తీసుకుంటున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ఈవీ పాలసీ తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. దాదాపు రూ.1000 కోట్లు టాక్స్‌ను ప్రభుత్వం నష్టపోయిందని అన్నారు.

హైదరాబాద్‌లో ఈరోజు ఎయిర్ క్వాలిటీ 300 దాటిందని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఈవీ పాలసీ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలు పెరుగుతాయని.. దీంతో కాలుష్యాన్ని అరికడుతున్నామని చెప్పుకొచ్చారు. స్క్రాప్ పాలసీ తీసుకొచ్చామని.. 15 ఏళ్లు దాటిన వాహనాలు ఈ స్క్రాప్ పాలసీలోకి వస్తాయని వెల్లడించారు.

## పుతిన్ నివాసంపై డ్రోన్ దాడులు

మొదటి పేజీ తరువాయి

### అమెరికాకు ఆధారాలు సమర్పించిన రష్యా
### ట్రంప్ చర్యలకు విఘాతంగా మారిన పరిస్థితులు

ఇందులోభాగంగా దాడికి సంబంధించి లభ్యమైన కొన్ని ఆధారాలను అమెరికాకు అందజేసింది. ఈ మేరకు ఆ దేశ రక్షణ మంత్రిత్వశాఖ ఓ వీడియో విడుదల చేసింది. రష్యా సైనిక నిఘా సంస్థ అధిపతి అడ్మిరల్ ఇగోర్ కోస్ట్యుకోవ్ మాస్కోలోని యూఎస్ మిలిటరీ అటాచ్ అధికారులతో భేటీ అయ్యారు. ఈసందర్భంగా కోస్ట్యుకోవ్ మాట్లాడుతూ.. దాడికి ఉపయోగించిన మానవరహిత విమానం శకలాలను తాము కనుగొన్నట్లు తెలిపారు. తమ దళాలు కూల్చివేసిన అనేక డ్రోన్లలోని నేవిగేషన్ వ్యవస్థలు చెక్కుచెదరకుండా ఉన్నాయన్నారు. వీటిని తమ ప్రత్యేక నిపుణులతో పరిక్షించగా.. డ్రోన్ల దాడి లక్ష్యం నోవ్‌గొరొడ్ ప్రాంతం లోని పుతిన్ నివాసమేనని నిర్ధరణ అయ్యిందన్నారు. ఈ సందర్భంగా ఆ వివరాలన్నింటినీ కోస్ట్యుకోవ్ అమెరికాకు అప్పగించారు. ఇక, ఉక్రెయిన్ ఈ దాడి చేసిందంటూ రష్యా చేస్తున్న ఆరోపణలను ఆ దేశం ఖండించింది. నాటో దేశాలు కూడా మాస్కోకు మద్దతివ్వలేదు. మరోవైపు కీవ్ దాడికి యత్నించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని యూఎస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ కూడా వెల్లడించినట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో దాడి ఆధారాలను రష్యా అమెరికాకు ఇవ్వడం గమనార్హం. ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం ముగించడానికి చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఈ దాడితో అమెరికాకు కూడా మింగుడుపడడం లేదు. ఇది ట్రంప్ తీసుకున్న చర్యలకు విఘాతంగా మారనుంది.

## ఇవిఎంలపై దుమారం వేళ కర్నాకలో ఊహించని షాక్

మొదటి పేజీ తరువాయి

కర్ణాటకలో చేపట్టిన ఓ ప్రభుత్వ సర్వే ఫలితాలు చర్చనీయాంశంగా మారాయి. ఆ సర్వేలో రాష్ట్రంలోని మెజార్టీ ప్రజలు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ లను విశ్వసిస్తున్నట్లు తేలింది. దీంతో రాహుల్ గాంధీపై భాజపా విమర్శలు గుప్పించింది. ఇవిఎంలను తప్పు పట్టడం ద్వారా రాహుల్ రాజకీయం బయటపడిందని విమర్శలకు పదను పెట్టింది. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలపై కర్ణాటక ప్రభుత్వ ఏజెన్సీ కేఎంఈఏ కర్ణాటక మానిటరింగ్ అండ్ ఎవల్యూషన్ అథారిటీ గతేడాది ఆగస్టులో సర్వే నిర్వహించింది. ఆ రిపోర్ట్‌ను తాజాగా విడుదల చేసింది. దీని ప్రకారం..ఈవీఎంలు విశ్వసించదగినవేనని 83.61శాతం మంది వెల్లడించినట్లు తేలింది. ఇక, ఈ యంత్రాలు కచ్చితమైన ఫలితాలను ఇస్తాయని 69.39 శాతం మంది అంగీకరించినట్లు నివేదిక తెలిపింది. దేశవ్యాప్తంగా ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగాయని 91.31 శాతం విశ్వసించినట్లు సర్వే పేర్కొంది. ఈ సర్వేలో 102 అసెంబ్లీ నియోజవర్గాలకు చెందిన దాదాపు 5,100 మంది పాల్గొన్నారు. బెంగళూరు, బెళగావి, కలబురగి, మైసూరు డివిజన్లలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలను సర్వే చేసి ఈ నివేదిక రూపొందించారు. ఈ సర్వే ఫలితాలపై కర్ణాటక ప్రతిపక్ష నేత, భాజపా నాయకుడు ఆర్.అశోక్ స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, ఈవీఎంలు నమ్మదగినవి కావని గత కొన్నేళ్లుగా రాహుల్ గాంధీ ఒకే పాట పాడుతున్నారు. మన సంస్థలను ఆయన విశ్వసించడం లేదు. కానీ, ఆయన మాట తప్పని కర్ణాటక రుజువు చేసింది. ఎన్నికలను, ఈవీఎంలను, మన ప్రజాస్వామ్య పక్రియను ప్రజలు నమ్ముతున్నారు. ఈ సర్వే కాంగ్రెస్‌కు చెంపపెట్టు. ప్రజాభిప్రాయం ఎలా ఉందో తెలిసినా.. సిద్ధరామయ్య ప్రభుత్వం మాత్రం స్థానిక ఎన్నికలను బ్యాలెట్ విధానంలో నిర్వహిస్తామని ప్రకటించడం హాస్యాస్పదం అన్నారు.

## శ్రీశైలంలో చిరుత సంచారం

మొదటి పేజీ తరువాయి

శ్రీశైలం,జనవరి2(ఆర్ఎన్ఎ): పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశైలంలో చిరుత పులి కలకలం సృష్టించింది. ఓ ఇంటి ప్రాంగణంలోకి చొరబడింది. ఇంటి ఆవరణలో ఆహారం కోసం అటు, ఇటు తిరిగి వెళ్లిపోయింది. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. సత్యనారాయణ అనే వ్యక్తి పాతాళగంగ మెట్లవైపు రేకుల షెడ్డు ఇల్లు కట్టుకుని జీవిస్తున్నాడు. ఆ ప్రాంతంలో చిరుతపులి తిరుగుతోందని సత్యనారాయణకు తెలిసింది. అప్రమత్తంగా ఉండేందుకు ఇంటి ఆవరణలో సీసీ టీవీ కెమెరాలు పెట్టించాడు. ఈ నేపథ్యంలోనే గురువారం అర్ధరాత్రి ఓ చిరుత సత్యనారాయణ ఇంటి ఆవరణలోకి చొరబడింది. అది ఆహారం కోసం ఇంటి ఆవరణలో కలియతిరిగింది. ఏమీ దొరక్కపోవటంతో అక్కడినుంచి వెళ్లిపోయింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఆ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సత్యనారాయణ ఇంటి దగ్గరకు చిరుత రావటం ఇది మొదటి సారి కాదు.. ఇంతకు ముందు ఓ సారి వచ్చింది. కృష్ణానది తీరం కావటంతో చిరుతలు పెద్ద ఎత్తున ఆ ప్రాంతంలో సంచరిస్తున్నాయి. నల్లమల్ల అడవుల్లో ప్రస్తుతం 87 పెద్ద పులులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

## నేడు కొండగట్టుకు డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

మొదటి పేజీ తరువాయి



శనివారం ఉదయం 10గం.30ని. నుంచి 11 గం.30ని. మధ్య డిప్యూటీ సీఎం పవన్ కొండగట్టు క్షేత్రంలో పర్యటించనున్నారు. గతంలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పవన్.. ముక్కులు చెల్లించుకున్నారు. ఆ సమయంలో అక్కడ నిర్మాణాలకు సంబంధించిన అంశాలను అర్చకులు పవన్ కు వివరించారు. కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలపై సీఎం చంద్రబాబుతో పవన్ సమావేశమయ్యారు. టీటీడీ సహకారంతో కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీఎం చంద్రబాబును కోరారు. చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ చైర్మన్ తో పవన్ చర్చించారు. అనంతరం రూ.35.19 కోట్లు మంజూరుకు టీటీడీ బోర్డు అంగీకారం తెలిపింది. నిధులతో కొండగట్టు ఆలయంలో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపట్టనున్నారు. ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా మండపాన్ని నిర్మించనున్నారు. శనివారం పవన్ తో కలిసి టీటీడీ ఛైర్మన్ బి ఆర్ నాయుడు, ఎమ్మెల్సీ హరిప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, ఇతర నేతలు పాల్గొనున్నారు. ఆలయం అభివృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, శ్రేణులతో పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఇటీవలి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన వారితో భేటీ అవనున్నారు. ఈ భేటీలు, సమావేశాలు కొడిమ్యాల సమీపంలోని బృందావనం రిసార్టులో జరగనున్నాయి.

# ఏసీలు లేని 'కూల్' సిటీ.. ఫ్యూచర్ సిటీలో కొత్త టెక్నాలజీ

- హైదరాబాద్ శివారులో 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- 30 నెలల్లో ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని సీఎం రేవంత్ ఆదేశం
- ఏసీలు లేకుండానే చల్లబరిచే డిస్ట్రిక్ట్ కూలింగ్ విధానం అమలు
- ఫార్చ్యూన్ 500 కంపెనీలకు కేంద్రంగా మారనున్న కొత్త నగరం
- ఇప్పటికే ప్రారంభమైన స్కిల్స్ యూనివర్సిటీ, గురుకుల పాఠశాల పనులు



హైదరాబాద్ నగరానికి 40 కిలోమీటర్ల దూరంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా'త్మకంగా చేపట్టిన 'భారత్ ఫ్యూచర్ సిటీ' పనులు వేగవంతం అయ్యాయి. కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్ పేట్, ముచ్చర్ల గ్రామాల మధ్య సుమారు 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్టును వచ్చే 30 నెలల్లోగా పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ మేరకు ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులతో సీఎం స్వయంగా వివరాలు పంచుకుంటూ దిశానిర్దేశం చేశారు. మొదట్లో ఇక్కడ కేవలం స్కిల్స్ యూనివర్సిటీ, ఏఐ సిటీ, స్పోర్ట్స్ సిటీలను మాత్రమే ఏర్పాటు చేయాలని భావించినప్పటికీ, ఇప్పుడు దీని పరిధిని మరింత విస్తరించారు. ప్రపంచంలోని ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో దాదాపు 70 శాతం సంస్థలు తమ కార్యాలయాలను ఇక్కడ ఏర్పాటు చేసేలా ఈ నగరాన్ని తీర్చిదిద్దుతున్నారు. మొత్తం 11 టౌన్‌షిప్‌లుగా విభజించి, పర్యావరణానికి హాని కలగని రీతిలో నిర్మాణాలు చేపట్టనున్నారు. ఇందులో 300 ఎకరాల్లో ఏఐ సిటీ, 200 ఎకరాల్లో హెల్త్ సిటీ, 3 వేల ఎకరాల్లో లైఫ్ సైన్సెస్ హబ్, 500 ఎకరాల్లో ఎడ్యుకేషన్ హబ్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

**ఏసీలు లేని కూలింగ్ సిస్టమ్**

ఈ ఫ్యూచర్ సిటీలో మరో ప్రత్యేకత 'డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్' (డీసీఎస్). సాధారణంగా వాడే ఏసీలకు బదులుగా, పైపుల ద్వారా చల్లని నీటిని పంపి భవనాలను చల్లబరిచే అధునాతన విధానాన్ని ఇక్కడ అమలు చేయనున్నారు. ఇందుకోసం శుద్ధి చేసిన నీటిని 5 డిగ్రీలకు శీతలీకరించి సరఫరా చేస్తారు. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ తరహాలో ఈ టెక్నాలజీని తెలంగాణలో తొలిసారిగా ప్రభుత్వం ప్రవేశపెడుతోంది. దీనివల్ల 30 శాతం విద్యుత్ ఆదా అవ్వడంతో పాటు నగర ఉష్ో?గ్రతలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు.

ఇప్పటికే ఎడ్యుకేషన్ సిటీలో భాగంగా 2024 డిసెంబరులో నైపుణ్య విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించగా, యంగ్ ఇండియా సమీక ృత గురుకుల పాఠశాల పనులు కూడా మొదలయ్యాయి. త్వరలోనే మిగిలిన టౌన్‌షిప్‌ల నిర్మాణాలు కూడా ప్రారంభం కానున్నాయి.

# కవిత చిట్ చాట్: కేసీఆర్ సభకు రాకపోతే బీఆర్ఎస్ పని ఖతం



కేసీఆర్ తప్పు చేయకపోతే సభకు రావాలని కవిత అభిప్రాయం వ్యక్తం చేశారు. శాసనమండలి వద్ద మీడియా ప్రతినిధులతో కవిత ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ సందరరేగా కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడంపై కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ సభకు రాకపోతే బీఆర్ఎస్ పని ఖతమైనట్లేనన్నారు. సభకు రాకుండా పిల్ల కాకులకు సభాసమయాన్ని వదలొద్దని కేసీఆర్‌కు సూచించారు. హరీష్ రావు కు ప్యాకేజీలు, అమ్ముకోవడం తప్ప ఏం తెలియదన్నారు. కేసీఆర్ పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కూడా ఖండించారు.

హరీష్ రావు, రేవంత్ రెడ్డి..సీఎం చాంబర్ లో అరగంట మాట్లాడుకున్నారని కవిత ఆరోపించారు. కేసీఆర్ మాత్రమే నీటి పంపకాలపై సమాధానం ఇవ్వగలదని కవిత స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఫిక్సుడ్ మ్యాచ్ జరుగుతోందన్నారు. హరీష్ కు మాట్లాడే చాన్స్ ఇవ్వడం సరి కాదని కవిత స్పష్టం చేశారు. రేవంత్ వర్సెస్ హరీష్ అన్నట్లుగా అసెంబ్లీ నడవబోతోందని ఇది చాలా ప్రమాదకరమని కవిత వ్యాఖ్యానించారు. కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో తనకు తెలియదని..తాను మాట్లాడి నాలుగు నెలలు అవుతోందన్నారు.

కవిత కేసీఆర్ పై డైరక్ట్ గా ఇలా మాట్లాడటం ఇదే మొదటి సారి. కేటీఆర్, హరీష్ లకు వదిలేస్తే ఆశలు వదిలేసుకోవాల్సిందేనని ఆమె చెప్పడం ఓ పాయింట్ అయితే.. కేసీఆర్ తప్పు చేయకపోతే అసెంబ్లీకి రావాలని అనడం మరో పాయింట్. సాధారణంగా విపక్ష నేతలు .. ఆయన అసెంబ్లీకి రావాలని డిమాండ్ చేసేవారు ఈ పాయింట్ తో విమర్శలు చేస్తారు. కానీ కవిత అలాంటి వ్యాఖ్యలు చేశారు. అంటే కవిత కూడా బీఆర్ఎస్ పార్టీనే కాదు.. కేసీఆర్ ను రాజకీయంగా ఎదుర్కొనేందుకు సిద్ధమయ్యారని అనుకోవచ్చు.

బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేసిన తర్వాత కవిత తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. కానీ మండలి చైర్మన్ ఆమోదించలేదు. సాధారణంగా అయితే రాజీనామాను ఆమోదించాలి. కానీ ఇప్పుడు ఆమోదిస్తే ఉపఎన్నికలు వస్తాయి. లోకల్ ఎలక్షన్స్ పూర్తి అయిన తర్వాత ఆమోదించాలన్న ఆలోచనలో ఉన్నారేమో కానీ.. పట్టించుకోలేదు. ఈ కారణంగా కవిత మరోసారి శాసనమండలి స్పీకర్ ను కలిసి.. తన రాజీనామాను ఆమోదించాలని మరోసారి కోరారు.

# ధరలు పెంచితే దురలవాట్లు మానేస్తారా?



దేశ యువతను ధూమపానం, సిగరెట్లు, గుట్కాలు వంటి వాటికి దూరం చేయాలని కేంద్ర ప్రభుత్వం వాటిపై పన్నులు పెంచుతోంది. ఫిబ్రవరి ఒకటి ఒక్క సిగరెట్ ధర దాదాపుగా రూ.30కి చేరుకుంటుంది. పాన్ మసాలాల రేట్లు ఇంకా ఎక్కువగా ఉంటాయి. ఎందుకు ఇలా పన్నులు పెంచుతున్నారంటే .. షాక్ కొట్టేలా ధరలు పెంచి వినియోగించడం మానేసేలా చేస్తామని కేంద్రం అంటోంది.కానీ చరిత్రలో ఎన్నో సార్లు పన్నులు పెంచారు కానీ.. సిగరెట్లు తాగేవారు, పాల్ మసాలాలు, గుట్కాలు తినేవారు మాత్రం తగ్గడం లేదు.

**సిగరెట్ , గుట్కాలకు బానిస అవుతున్న దిగువ మధ్యతరగతి యువత**

భారతదేశంలో సిగరెట్లు, పొగాకు ఉత్పత్తుల వినియోగం యువతలో ముఖ్యంగా తక్కువ సామాజిక, ఆర్థిక స్థాయి నుంచి వచ్చిన యువతలో పెరుగుతోంది. 2024లో 15 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు గల పెద్దలలో సిగరెట్లు తాగేవారి సంఖ్య 9.3 శాతానికి చేరింది, ఇది 2020లో 8.1 శాతంగా ఉంది. చదువుకున్న యువతలో ఈ అలవాటు తగ్గుతున్న సూచనలు ఉన్నాయి. ఉన్నత విద్యావంతులలో పొగాకు వినియోగం తక్కువగా ఉండగా, తక్కువ విద్యావంతులు, పేదరిక స్థాయిలో ఉన్నవారిలో ఇది ఎక్కువగా కనిపిస్తోంది. ఇది ప్రజారోగ్యానికి పెద్ద సవాలుగా మారింది.

**పన్నులు పెంచడం తప్ప.. అవగాహనపై ద ృష్టి పెట్టని ప్రభుత్వం**

ప్రభుత్వం సిగరెట్లు, గుట్కాల వాడకాన్ని నిరోధించేందుకు పన్నులు పెంచుతోంది, కానీ ఈ విధానం ఫలితాలు ఇవ్వడం లేదు. షాక్ కొట్టేలా ధరలు పెంచడం వల్ల వినియోగదారులు మానేస్తారని భావిస్తున్నప్పటికీ, వాస్తవంలో ఇది నకిలీ ఉత్పత్తులు, స్మగ్లింగ్‌ను పెంచుతోంది. ఇటీవలి బడ్జెట్‌లో సిగరెట్లపై ఎక్సైజ్ డ్యూటీ పెంచడం వల్ల స్మగ్లింగ్ పెరిగే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ప్రతి మూడు లీగల్ సిగరెట్లకు ఒక అక్రమ సిగరెట్ విక్రయమవుతోందని అంచనాలు ఉన్నాయి, ఇది ప్రభుత్వ ఆదాయాన్ని కూడా దెబ్బతీస్తోంది. పన్నుల పెంపు వల్ల వినియోగం తగ్గకపోగా, అక్రమ వ్యాపారం పెరిగి ప్రజలు మరిన్ని రిస్కులకు గురవుతున్నారు.

**గుట్కాను చాలా రాష్ట్రాలు నిషేధించినా విచ్చలవిడి అమ్మకాలు**

గుట్కా మీద చాలా రాష్ట్రాలు నిషేధం విధించినప్పటికీ, ఇది అక్రమ వ్యాపారానికి మాత్రమే లాభదాయకంగా మారింది. పశ్చిమ బెంగాల్, కేరళ, ఏపీ, తెలంగాణ సహా చాలా రాష్ట్రాల్లో గుట్కా నిషేధం పెద్దగా ప్రభావం చూపలేదు, విక్రేతలు , వినియోగదారులు ఇప్పటికీ అక్రమ మార్గాల ద్వారా దీనిని పొందుతున్నారు. నిషేధం తర్వాత కూడా గుట్కా విక్రయాలు కొనసాగుతున్నాయి, కేంద్ర ప్రభుత్వం దురలవాట్ల నియంత్రణలో ఆదాయాన్ని మాత్రమే చూసుకుంటూ, సమగ్ర చర్యలు తీసుకోవడం లేదు. అవగాహనా కార్యక్రమాలు, విద్యా సంస్థల్లో శిక్షణ, మానసిక ఆరోగ్య సహాయం వంటివి పెంచాలి. ప్రభుత్వం ఆదాయం కంటే ప్రజారోగ్యాన్ని ప్రాధాన్యతగా చూడాల్సి ఉంది. కానీ అలా జరగడం లేదన్న అసంత ృప్తి ఎక్కువగానే కనిపిస్తోంది.

# పోలీసు అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురంధర్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

నూతన సంవత్సర%శీ% సందరరేగా రామక ృష? వీధి సంక్షేమ సంఘం అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి శు క్రవారం పలువురు పోలీసు అధికారులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా కూకట్పల్లి సీఐ వెంకట సుబ్బారావుని అదేవిధంగా సిఐ డిఐ కొండలరావుని ఎస్సైలు రామక ృష?, చంద్రశేఖర్ లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు అధికారులకు నూతన సంవత్సర సందరరేగా శాలువాతో సన్మానం చేసి స్వీట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో



కమిటీ సభ్యులు జి ప్రసాద్ ఎస్ శ్రీధర్ రావు రమేషు తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సిఐ కెవి సుబ్బారావు మాట్లాడుతూ కూకట్పల్లి ప్రజలకు ఎలాంటి సమస్య అయినా పరిష్కరించి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సహకరిస్తూ ఉంటానని తెలిపారు. అధ్యక్షులు జె పురేందర్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు అధికారులకు సిబ్బందికి ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి ఇబ్బందులు కలవకుండా సమస్యలు పరిష్కరిస్తూ ఉంటున్న పోలీసు అధికారులకు పేరుపేరునా అభినందనలు హ ృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.

# విజయం వెనుక కార్యకర్తల కష్టం: యువనేత మనోజ్ రెడ్డి

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి/రామవరం):**

తెలుగుదేశం పార్టీ ప్రతి విజయానికి కార్యకర్తల కష్టమే కారణమని అనపర్తి నియోజకవర్గ టిడిపి యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి అన్నారు. శుక్రవారం అనపర్తి



మండలం రామవరం లో తెలుగుదేశం పార్టీకి అత్యుత్తమ సేవలందిస్తున్న కార్యకర్తలకు మనోజ్ రెడ్డి చేతులు మీదుగా అవార్డులు ప్రధానం చేశారు. మనోజ్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ పటిష్టత కు కార్యకర్తలు మరింత క ృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'హరీశ్ రావు ట్రబుల్ షూటర్ కాదు, బబుల్ షూటర్'



మాజీ మంత్రి హరీశ్రావు షూటర్ కాదని, బబుల్ షూటర్ అని కవిత అన్నారు. పార్టీని మోసం చేసి అక్రమాలకు పాల్పడిన వ్యక్తికి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవి కట్టబెట్టారన్నారు. పిల్ల కాకులకు అసెంబ్లీలో బాధ్య తలు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. కేసీఆర్ పార్టీని కాపాడుకోవాలని సూచించారు. పాలమూరులో ప్యా కేజీ అమ్ముకున్న వ్యక్తి హరీశ్రావు అన్నారు. ఇలా అయితే.. బీఆర్ఎస్ పార్టీకి గడ్డు పరిస్థితులు తప్పవని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీష్ గౌడ్ కు శుభాకాంక్షల వెల్లువ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

నూతన సంవత్సరం సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ ని వారి నివాసంలో ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పోశెట్టిగౌడ్, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, రవీందర్, రమేష్, రాజ్యలక్ష్మి, రమాదేవి, పుట్టం దేవి, మణెమ్మ, పుణ్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ కు శుభాకాంక్షలు తెలిపిన దొడ్ల వెంకటేష్ గౌడ్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



నూతన సంవత్సరం సందర్భంగా ఎంబిసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ ని ఆల్విన్ కాలనీ డివిజన్ కు చెందిన పలువురు నాయకులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా దొడ్ల వెంకటేష్ గౌడ్ చైర్మన్ ను శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పోశెట్టిగౌడ్, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, రవీందర్, రమేష్, రాజ్యలక్ష్మి, రమాదేవి, పుట్టం దేవి, మణెమ్మ, పుణ్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ కోదండరాం

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**





తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ కోదండరాం ను రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి హిమా%శీ% హుస్సేన్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం ను అందజేశారు ఈ సందరరేగా కోదండరాం మాట్లాడుతూ త్వరలోనే గ్రేటర్ ఎన్నికలు జరగబోతున్నాయని కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉండాలని సూచించారు, ఏ సమస్యలు వచ్చిన తమ ద ృష్టికి తీసుకువస్తే పరిష్కరించే విధంగా క ృషి చేస్తానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, పటాన్చెరువు నియోజకవర్గం ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షుడు ఇస్మాయిల్, బీసీ సెల్ అధ్యక్షుడు జస్వంత్ కుమార్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు: మాజీ ఎమ్మెల్యే"సత్తి"

## -స్వయంగా కలవలేకపోయినందుకు అన్యధా భావించవద్దు

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**



నూతన సంవత్సరం పురస్కరించుకొని స్వయంగా, ఫోన్, వాట్సాప్, ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా క ృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అనపర్తి మాజీ ఎమ్మెల్యే, వైసిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు భారీగా తరలి రావడంతో కొంతమందిని స్వయంగా కలవలేక పోయినందుకు ఎవరు అన్యధా భావించవద్దని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై ప్రజలకు అపారమైన విశ్వాసం, తనపై చూపిస్తున్న అభిమానం, ఆదరణ ఫలితంగానే భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారని మాజీ ఎమ్మెల్యే అన్నారు. ప్రజలతో ఉన్న అపారమైన అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తూ పార్టీ ఆశయాలకు కట్టుబడి ముందుకు సాగడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి చెప్పారు.

## ముఖ్యమంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ సత్యం శ్రీరంగం...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
నూతన సంవత్సరం సందరరేగా ప్రజాభవన్ లో ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డిని, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని, శుక్రవారం పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే krishna రావుకు శుభాకాంక్షలు వెల్లువ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
నూతన సంవత్సరం సందరరేగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం క ృషా?రావు ని కలసి నియోజకవర్గ ప్రజలు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు కిరణ్ కుమార్ ,అనితలు శుక్రవారం ఎమ్మెల్యే క ృషా?రావు క్యాంపు కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ వుమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యురాలిగా దేశెట్టి రమ...

**- పారిశుద్ధ్య కార్మికులకు టిఫిన్ వాటర్ బాటిల్స్ అందజేత...**




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కు చెందిన దేశెట్టి రమా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యురాలిగా నియమితులయ్యారు. ఈ సందరరేగా ఆమె శుక్రవారం డివిజన్ పరిధిలో పనిచేస్తున్న పరిశుద్ధ కార్మికులకు ఉదయం వేళలో టిఫిన్ మరియు వాటర్ బాటిల్ను అందజేశారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యురాలుగా నియమించినందుకు కౌన్సిల్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇకనుండి తమ పరిధిలో సేవా కార్యక్రమాలను మరింత విస్త ృతం చేస్తానని ఆమె పేర్కొన్నారు.

## మెదక్ జిల్లా చెన్నాపూర్ గ్రామ సర్పంచ్ కి శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మెదక్ జిల్లాలోని శివంపేట్ మండలం చెన్నాపూర్ గ్రామ సర్పంచ్ గా బి.ఆర్.ఎస్ పార్టీ నుండి పోటీ చేసి విజయం సాధించి పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆకుల కొమురయ్య (ఎన్.టి.ఆర్)ను శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నూతన ఆంగ్ల సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా సర్పంచ్ ఆకుల కొమురయ్య మాట్లాడుతూ చెన్నాపూర్ గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అన్నివిధాలా అభివ ృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. నిత్యం గ్రామ ప్రజల సంక్షేమం కోసం పని చేస్తానని, ఎన్నికల సమయంలో కూకట్ పల్లి నుండి వచ్చి తన విజయానికి తోడ్పడిన ప్రతిఒక్కరికి ఆయన పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జర్నలిస్టులు జి.నాగన్న , రాజకుమార్, కె.వెంకటేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, ఆకుల సుధాకర్, చెన్నాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బొల బిక్షపతి, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు యుద్ధం రెడ్డి, 7 వార్డు సభ్యులు చిన్న యాదగిరి, సీనియర్ నాయకుడు రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్బి కాలనీ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు,వీర మహిళల సమక్షం లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
నూతన సంవత్సరం సందరరేగా కెపిహెచ్బి కాలనీలోని 5వ ఫేస్ కుకట్ పల్లి జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ జనశ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి జనసైనికులకు,వీర మహిళలకు, ఇరురాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందరరేగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీని నియోజకవర్గం తో పాటు తెలంగాణ రాష్ట్రంలో కూడా పార్టీని బలోపేతం అయ్యేలా క ృషి చేయాలని నాయకులని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, కలిగినీడీ ప్రసాద్, పులగం సుబ్బు, బంద్రెడ్డి గోపి, గుణశేఖర్, కొల్లా రవీంద్ర, నవీన్, మారుతి, జైరాం, సిద్దు,వీరమహిళలు వెంకట్ లక్ష్మి,అనిత గాలి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు...

**- స్టడీ టూర్ పేరుట కోట్లాది రూపాయల ప్రజాధనం వ ృధా...**
**- బి ఆర్ ఎస్ హయాంలోని కోట్లాది రూపాయలతో కూకట్పల్లి అభివ ృద్ధి...**
**- విలేకర్ల సమావేశంలో మాధవరం క ృషా?రావు...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
స్టడీ టూర్ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం పది కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వ ృథా చేస్తున్నారని కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం క ృషా?రావు ధ్వజమెత్తారు. శుక్రవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం క ృషా?రావు,కార్పొరేటర్లతో కలిసి క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.
ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయిందనీ మూడు కమిషనర్ల చేసి కూకట్ పల్లి నియోజకవర్గన్నీ ముక్కలు చేశారని విమర్శించారు.
స్టడీ టూర్ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం పది కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వ ృథా చేస్తున్నారని
నగరంలో ప్రజలు రోడ్లు లేక డ్రైనేజీ లేక దోమలతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
కూకట్ పల్లి నియోజకవర్గానికి నిధులు ఇవ్వకుండా అభివ ృద్ధి ఆపేశారని కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు.
కూకట్ పల్లి నియోజకవర్గంలో రెండు వేల కోట్ల రూపాయల భూములను అమ్మింది కాంగ్రెస్ ప్రభుత్వం అని రెండు కోట్ల రూపాయల అభివ ృధి పనులను బడ్జెట్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు.
కూకట్ పల్లిలో రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక శంకుస్థాపన చేయలేదని,
ఫతే నగర్ బ్రిడ్జి,బాలానగర్ అండర్ పాసుకి టెండర్లు జరిగినా పనులు చేయట్లేదనీ రేవంత్ సర్కార్ పై మండిపడ్డారు.
స్టడీ టూర్ విహారయాత్రను కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు.
కాంగ్రెస్,బీజేపీ పార్టీకి సంబంధించిన నాయకులు బ్యానర్లు వేస్తే చట్టం ఉండదు
బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన నాయకులు బ్యానర్లు పెట్టితే చించేస్తారనీ
ఇదేం సంస్కృతి అని విమర్శించారు.
ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేసింది కేసీఆర్ ప్రభుత్వమే అని గుర్తు చేశారు.
కళ్యాణ లక్ష్మీ ,రెండు వేల రూపాయల పెన్షన్లు,డబుల్ బెడ్ రూము ఇల్లు బిఆర్ఎస్ ప్రభుత్వమే ఇచ్చిందని తెలిపారు.
నల్ల చెరువు , సున్నం చెరువు అభివ ృధి పనులు చేసిన హైడ్రా నాలా నిర్మాణాలు, రిటైనింగ్ వాల్ వేయకుండా పనులు చేశారనీ
20 సెంటీమీటర్ల వర్షంపడుతే మళ్ళీ ఇండ్లు మునిగిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు.
సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహిస్తామని నేరుగా ప్రజల వద్దకు వెళ్లి గడిచిన పదేళ్లలో జరిగిన అభివ ృద్ధిని వివరించి పరిష్కారానికి నోచుకోని సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రజల్లోనే ఎండగడతామని ఎమ్మెల్యే మాధవరం క ృషా?రావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి ,పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ ,సబియా గౌసిద్దీన్ ,పగుడాల శిరీష బాబురావు ,మహేశ్వరి శ్రీహరి, మందడి శ్రీనివాసరావు ,మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పగడాల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ధరలు పెంచితే దురలవాట్లు మానేస్తారా?

దేశ యువతను ధూమపానం, సిగరెట్లు, గుట్కాలు వంటి వాటికి దూరం చేయాలని కేంద్ర ప్రభుత్వం వాటిపై పన్నులు పెంచుతోంది. ఫిబ్రవరి ఒకటి ఒక్క సిగరెట్ ధర దాదాపుగా రూ.30కి చేరుకుంటుంది. పాన్ మసాలాల రేట్లు ఇంకా ఎక్కువగా ఉంటాయి. ఎందుకు ఇలా పన్నులు పెంచుతున్నారంటే .. షాక్ కొట్టేలా ధరలు పెంచి వినియోగించడం మానేసేలా చేస్తామని కేంద్రం అంటోంది.కానీ చరిత్రలో ఎన్నో సార్లు పన్నులు పెంచారు కానీ.. సిగరెట్లు తాగేవారు, పాన్ మసాలాలు, గుట్కాలు తినేవారు మాత్రం తగ్గడం లేదు.

### సిగరెట్ , గుట్కాలకు బానిస అవుతున్న దిగువ మధ్యతరగతి యువత

భారతదేశంలో సిగరెట్లు, పొగాకు ఉత్పత్తుల వినియోగం యువతలో ముఖ్యంగా తక్కువ సామాజిక, ఆర్థిక స్థాయి నుంచి వచ్చిన యువతలో పెరుగుతోంది. 2024లో 15 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు



గల పెద్దలలో సిగరెట్లు తాగేవారి సంఖ్య 9.3 శాతానికి చేరింది, ఇది 2020లో 8.1 శాతంగా ఉంది. చదువుకున్న యువతలో ఈ అలవాటు తగ్గుతున్న సూచనలు ఉన్నాయి. ఉన్నత విద్యావంతులలో పొగాకు వినియోగం తక్కువగా ఉండగా, తక్కువ విద్యావంతులు, పేదరిక స్థాయిలో ఉన్నవారిలో ఇది ఎక్కువగా కనిపిస్తోంది. ఇది ప్రజారోగ్యానికి పెద్ద సవాలుగా మారింది.

### పన్నులు పెంచడం తప్పు.. అవగాహనపై ద ృష్టి పెట్టని ప్రభుత్వం

ప్రభుత్వం సిగరెట్లు, గుట్కాల వాడకాన్ని నిరోధించేందుకు పన్నులు పెంచుతోంది, కానీ ఈ విధానం ఫలితాలు ఇవ్వడం లేదు. షాక్ కొట్టేలా ధరలు పెంచడం వల్ల వినియోగదారులు మానేస్తారని భావిస్తున్నప్పటికీ, వాస్తవంలో ఇది నకిలీ ఉత్పత్తులు, స్మగ్లింగ్ను పెంచుతోంది. ఇటీవలి బడ్జెట్లో సిగరెట్లపై ఎక్సైజ్ డ్యూటీ పెంచడం వల్ల స్మగ్లింగ్ పెరిగే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ప్రతి మూడు లీగల్ సిగరెట్లకు ఒక అక్రమ సిగరెట్ విక్రయమవుతోందని అంచనాలు ఉన్నాయి, ఇది ప్రభుత్వ ఆదాయాన్ని కూడా దెబ్బతీస్తోంది. పన్నుల పెంపు వల్ల వినియోగం తగ్గకపోగా, అక్రమ వ్యాపారం పెరిగి ప్రజలు మరిన్ని రిస్కులకు గురవుతున్నారు.

### గుట్కాను చాలా రాష్ట్రాలు నిషేధించినా విచ్చలవిడి అమ్మకాలు

గుట్కా మీద చాలా రాష్ట్రాలు నిషేధం విధించినప్పటికీ, ఇది అక్రమ వ్యాపారానికి మాత్రమే లాభదాయకంగా మారింది. పశ్చిమ బెంగాల్, కేరళ, ఏపీ, తెలంగాణ సహా చాలా రాష్ట్రాల్లో గుట్కా నిషేధం పెద్దగా ప్రభావం చూపలేదు, విక్రేతలు , వినియోగదారులు ఇప్పటికీ అక్రమ మార్గాల ద్వారా దీనిని పొందుతున్నారు. నిషేధం తర్వాత కూడా గుట్కా విక్రయాలు కొనసాగుతున్నాయి, కేంద్ర ప్రభుత్వం దురలవాట్ల నియంత్రణలో ఆదాయాన్ని మాత్రమే చూసుకుంటూ, సమగ్ర చర్యలు తీసుకోవడం లేదు. అవగాహనా కార్యక్రమాలు, విద్యా సంస్థల్లో శిక్షణ, మానసిక ఆరోగ్య సహాయం వంటివి పెంచాలి. ప్రభుత్వం ఆదాయం కంటే ప్రజారోగ్యాన్ని ప్రాధాన్యతగా చూడాల్సి ఉంది. కానీ అలా జరగడం లేదన్న అసంత ృప్తి ఎక్కువగానే కనిపిస్తోంది.

# కేసీఆర్ వదిలిన బాణం కవిత.... కోమటిరెడ్డి వెంకటరెడ్డి...

**- కేసీఆర్కు దగ్గరగా ఉన్న నేతలను దూరం చేసేలా కవిత మాట్లాడుతున్నారు: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**
**- కవిత ప్రస్తుతం బీఆర్ఎస్లో ఉన్నారా లేదా అనే విషయం వెల్లడించాలన్న మంత్రి**
**- కేసీఆర్ను విమర్శిస్తే స్పందించిన కవిత, హరీశ్ రావుపై విమర్శలకు స్పందించలేదని వ్యాఖ్య**
**- కేసీఆర్ వదిలిన రాజకీయ బాణంగా కవిత ఉన్నారన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
కవిత ప్రస్తుతం కేసీఆర్కు సన్నిహితంగా ఉన్న బీఆర్ఎస్ నాయకులందరినీ దూరం చేసే ధోరణిలో మాట్లాడుతున్నారని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కేసీఆర్ రోజూ అసెంబ్లీకి వస్తే బీఆర్ఎస్ పుంజుకుంటుందన్న కవిత వ్యాఖ్యలు ఆమె రాజకీయ భవిష్యత్తను ప్రశ్నార్థకం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ లాబీల్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కవిత ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారో లేదో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కవిత చేసిన వ్యాఖ్యలను మంత్రి తీవ్రంగా ఖండించారు. కేసీఆర్పై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు కవిత వెంటనే స్పందించారని, కానీ హరీశ్ రావుపై చేసిన విమర్శలపై ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని కోమటిరెడ్డి నిలదీశారు. ఇది చూస్తుంటే కవిత కేసీఆర్ వదిలిన రాజకీయ బాణంగా ఉన్నారని ఆరోపించారు. నల్గొండ జిల్లాకు కేసీఆర్ హయాంలో జరిగిన అన్యాయాన్ని కవిత ప్రశ్నించి ఉంటే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు.
పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పు చేసిందని కవిత స్వయంగా అంగీకరించడం హర్షణీయమని మంత్రి అన్నారు. బీఆర్ఎస్ నేతలు దోచుకున్నారని కవిత స్వయంగా ఆరోపిస్తున్నారని ఆయన గుర్తు చేశారు.

# ఎం టి ఏ ఆర్ కంపెనీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి...

**- యాజమాన్యంతో సమావేశమై డిమాండ్ చేసిన కార్మిక సంఘం అధ్యక్షులు, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్...**




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
బాలానగర్ ఇండస్ట్రియల్ ఏరియాలోని ఎం టి ఏ ఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీలో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ భారత్ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ( బి ఆర్ టి యు) అధ్యక్షులు, మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి శుక్రవారం సమావేశమయ్యారు.
ఈ సమావేశంలో కార్మిక సంఘం తరపున సంఘ సభ్యులతో కలిసి కార్మికుల డిమాండ్లను వివరిస్తూ వినతిపత్రాన్ని ఎండీ శ్రీనివాస్ రెడ్డికి అందచేసి కార్మికుల సంక్షేమంపై సమగ్రంగా చర్చించారు.
ఈ సందరరేగా మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఐ ఎస్ ఆర్ ఓ, డి ఆర్ డి ఎల్, డి ఆర్ డి ఓ వంటి ప్రతిష'త్మక సంస్థలతో భాగస్వామ్యంతో చంద్రయాన్-2 ఇతర మిషన్లకు స్పేస్, డిఫెన్స్ రంగాల్లో కీలక పరికరాలు, కాంపోనెంట్లను దీరికాలంగా సరఫరా చేస్తున్నందుకు కంపెనీ యాజమాన్యాన్ని అభినందించారు.
కార్మికుల సంక్షేమం గురించి చర్చిస్తూ, అర్హులైన కార్మికులను వెంటనే పర్మనెంట్ చేయాలని, కార్మికుల రిటైర్మెంట్ వయస్సును 60 సంవత్సరాలకు పెంచాలని, కంపెనీలో కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ విషయమై
కంపెనీ ఎండీ శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ కార్మికుల సమస్యలను త్వరలో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కంపెనీ, కార్మిక సంఘం మధ్య సానుకూల వాతావరణంలో జరిగిన ఈ చర్చలు కార్మికుల సంక్షేమానికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ మాయ రాజయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు సత్య ప్రసాద్,జనార్ధన్ రెడ్డి, వెంకట రామయ్య, అడ్వైజర్లు బుచ్చిరెడ్డి, ఎల్లారెడ్డి, యాదిరెడ్డి, రాముడు యాదవ్, సమ్మయ్య, సిద్ది రాములు, వెంకటేశ్వర్ రెడ్డి, స్కైలాబ్, అనంతరావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ శివారులో దట్టమైన పొగమంచు..
# స్తంభించిన ట్రాఫిక్

**- హైదరాబాద్ శివారు ప్రాంతాలను కమ్మేసిన దట్టమైన పొగమంచు**
**- ముందు వెళ్లే వాహనాలు కనిపించక ఇబ్బందులు పడ్డ డ్రైవర్లు**
**- శంషాబాద్ హైవేపై 10 కిలోమీటర్ల మేర నిలిచిపోయిన ట్రాఫిక్**
**- విజయవాడ జాతీయ రహదారిపై లైట్ల వెలుతురులో వాహనాల రాకపోకలు**



హైదరాబాద్ శివారు ప్రాంతాలను శుక్రవారం తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కమ్మేసింది. మంచు తీవ్రత ఎక్కువగా ఉండటంతో రోడ్లు, భవనాలు కనిపించని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా నగర శివార్లలోని ఇబ్రహీంపట్నం, నాగార్జునసాగర్ హైవే, మేడ్చల్, తూంకుంట, శామీర్‌పేట, గండిపేట, మోకిల, పటాన్‌చెరు, వికారాబాద్, రాజేంద్రనగర్, ఆదిబట్ల తదితర ప్రాంతాల్లో జీరో విజిబిలిటీ నమోదైంది. దీంతో ఉదయాన్నే రోడ్డెక్కిన వాహనదారులు, ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పొగమంచు కారణంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు మార్గంతో పాటు బెంగళూరు జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో డ్రైవర్లు తమ వాహనాలను రోడ్డు పక్కనే నిలిపివేశారు. ఫలితంగా శంషాబాద్ నుంచి పాలమాకుల వరకు సుమారు 10 కిలోమీటర్ల మేర భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. అటు ఔటర్ రింగ్ రోడ్డు (ORR)పై కూడా మంచు ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.
మరోవైపు హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై కూడా పరిస్థితి ఇలాగే ఉంది. అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద పది అడుగుల దూరంలో ఉన్న వాహనాలు కూడా కనిపించనంతగా పొగమంచు కురుస్తోంది. విజిబిలిటీ పూర్తిగా తగ్గిపోవడంతో వాహనదారులు హెడ్ లైట్లు, ఇండికేటర్లు వేసుకుని నెమ్మదిగా వెళ్లాల్సి వచ్చింది. రానున్న రోజుల్లో ఉష్ో?గ్రతలు మరింత తగ్గే అవకాశం ఉండటంతో వాహనదారులు ప్రయాణాల్లో జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.

# అత్యంత వైభవంగా ప్రారంభమైన త్యాగరాజ ఆరాధనోత్సవాలు

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (త్యాగరాజు ఆరాధన ఉత్సవాలు, అనపర్తి):**
అనపర్తి శ్రీ శారదా సంగీత కళా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 27వ శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభం అయ్యాయి. అనపర్తి టీటీడీ కల్యాణ మండపం ఆవరణలో ఎనిమిది రోజులపాటు ఆరాధనోత్సవాలు జరగనున్నాయి. శుక్రవారం శృంగేరీ శ్రీ శారదాపీఠాధీశ్వరులు అనంత శ్రీవిభూషితులు శ్రీశ్రీశ్రీ భారతీతీర్థ మహాసన్నిధానంవారి కరకమల సంజాతులు శ్రీశ్రీశ్రీ విధుశేఖరభారతీ సన్నిధానంవారు పీఠంలో 27వవార్షికోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించి ఆర్షవిద్యాతపస్వి, శంకరతత్వ అభియాన్, శ్రీ శృంగేరి శారదా పీఠ ఉభయ తెలుగు రాష్ట్రాల రాజ్య సంచాలకులు బ్రహ్మశ్రీ పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ, శ్రీ శారద సంగీత కళా సమితి సభ్యులకు ఆశీర్వచన అనుగ్రహం అందజేశారు. రాజమండ్రి కి చెందిన గాన సరస్వతి విదుషి శ్రీమతి వి ఎల్ తులసీ విశ్వనాథ్ గాత్రకచేరితో







కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. కీర్తిశేషులు మారెళ్ళ పురుషోత్తమ శర్మ శ్రీమతి సీతామహాలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం కుమారులు ప్రముఖ ఆడిటర్ శ్రీ మారెళ్ళ గంగరాజు శర్మ గారి సౌజన్యంతో కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముందు ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ కార్యక్రమానికి మల్లిడి మాలతి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కుమారి వి నీరజ సహకార గానంతో విద్వాన్ పి నందకుమార్ వయోలిన్, విద్వాన్ బి సురేష్ బాబు మృదంగం సహకారంతో తులసీ విశ్వనాథ్ గాత్రకచేరి ఆహుతలను అలరించింది. ఈ కార్యక్రమంలో కళాసమితి అధ్యక్షులు తమలంపూడి చిన ఆదిరెడ్డి, ఉపాధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాల కృషా?రెడ్డి,సహాయ కార్యదర్శులు కొవ్వూరి సత్యనారాయణరెడ్డి,సభ్యులు నల్లమిల్లి వెంకట మునీశ్వర రెడ్డి, పాలి ఆంజనేయులు,సత్తి రామారెడ్డి,కర్రి వెంకట రామకృషా?రెడ్డి,కొవ్వూరి వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 6 న "అనపర్తి"లో జన్మభూమి ఎక్స్ప్రెస్ హాల్ట్ ప్రారంభం

**- అనపర్తి రైల్వే స్టేషన్ నుండి టికెట్ కొనుగోలు తో శాశ్వత హాల్ట్: ఎమ్మెల్యే నల్లమిల్లి**

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**
ఫైనాన్స్,ఇతరేతర వ్యాపారస్తులు,ప్రయాణికులు అనపర్తి రైల్వే స్టేషన్ నుండి ఆన్లైన్ లేదా రైల్వే స్టేషన్ కౌంటర్లో టికెట్ కొనుగోలు చేయడం ద్వారా జన్మభూమి ఎక్స్ ప్రెస్ హాల్ట్ శాశ్వతంగా నిలబెట్టుకోవాల్సిన అవసరం అందరి పైన ఉందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృషా?రెడ్డి అన్నారు.
ఈనెల ఆరవ తేదీ నుండి జన్మభూమి సూపరాస్ట్ ఎక్స్ప్రెస్ హాల్ట్ సందరరేగా శుక్రవారం ఎమ్మెల్యే నల్లమిల్లి రైల్వేస్టేషన్ సందర్శించి హాల్ట్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనపర్తి, పరిసర ప్రాంత ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న జన్మభూమి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైలు ఈనెల ఆరవ తేదీ నుండి అనపర్తి రైల్వే స్టేషన్ లో ఆగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు.
జన్మభూమి ఎక్స్ప్రెస్ హాల్ట్ ఎంపీ పురందేశ్వరి సహకారంతో





సాధించుకోవడం జరిగిందని అన్నారు. గతంలో మూలారెడ్డి ఎమ్మెల్యే, చంద్రు శ్రీహరి ఎంపీగా ఉండగా గోదావరి ఎక్స్ప్రెస్ హాల్ట్ తీసుకురావడం జరిగిందని 2014-19 మధ్య మురళీమోహన్ ఎంపీ, ఎమ్మెల్యేగా నేను ఉండగా రత్నాచల్, శేషాద్రి ఎక్స్ప్రెస్ కు హాల్ట్ తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి వివరించారు. 2024 ఎన్నికల ముందు ఎంపీగా పురందేశ్వరి, ఎమ్మెల్యే అభ్యర్థిగా నేను ప్రజల్లోకి వెళ్ళినప్పుడు జన్మభూమి ఎక్స్ప్రెస్ హాల్ట్ కోరడం,ఇచ్చిన మాట ప్రకారం హాల్ట్ తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాగా 6 వ తేదీ ఉదయం 7:30 కి అనపర్తి దేవి చౌక్ వద్ద నుండి రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి ఉదయం 8:50 కి జన్మభూమి హాల్ట్ ప్రారంభించడం జరుగుతుందని అనంతరం రైల్వే స్టేషన్ బయట బహిరంగ సభ జరుగుతుందని ఎంపీ పురందేశ్వరి పాల్గొంటారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మండ రామకృషా?రెడ్డి,అనపర్తి మండల టిడిపి అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను), అనపర్తి ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మేడపాటి సత్యనారాయణ రెడ్డి (అన్నవరం), కర్రి వెంకట రామారెడ్డి, పోతంశెట్టి సుభాషిని, మాజీ జడ్పిటిసి కర్రి శేషారత్నం, ఎన్ ఆర్ కే ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గులు వేయడం ఓ కల...

**- రామస్వామి యాదవ్**
**- ఫ్రెండ్స్ వెలోరే అసోసియేషన్ & కొమిరిశెట్టి ఫౌండేషన్**
**- ముత్యాల ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు**





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరి లింగంపల్లి**
మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెలోరే అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా శుక్రవారం బి హెచ్ ఈ ఎల్ టౌన్షిప్ లో గల శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మరియు తారానగర్ లో గల విద్యానికేతన్ హైస్కూల్ నందు ఉపాధ్యాయినులకు విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా , ఫ్రెండ్స్ వెలోరే అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని



అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరంకూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక భంగిమలలో పనిచేయవలసి ఉంటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గరకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. ఈ పోటీలలో ప్రిన్సిపాల్ శ్రీమతి కవిత, విజయలక్ష్మి రమ్య విజేతలను ఎంపిక చేశారు. ఈ పోటీలలో 30 ం 30 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధ్యాపకురాళ్ళు కనకదుర్గ, వందన, ప్రజ్వల, జ్యోతిర్మయి, స్కూల్ కరస్పాండెంట్ రామాచారి మరియు ఫ్రెండ్స్ వెలోరే అసోసియేషన్ సభ్యుడు అమ్మయ్య చౌదరి, శివరామకృష? తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ అసెంబ్లీ బహిష్కరణ - హరీష్‌కు అడ్వాంటేజ్ కాకూడదనే!?



భారత రాష్ట్ర సమితి అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించాలని నిర?యించుకుంది. సోమవారం సభకు వచ్చిన వారు మంగళవారం నుంచి అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకూడదని నిర?యించుకున్నారు. మంగళవారం సభలో కృషా?, గోదావరి జలాల అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఈ సందరరేగా సభలో ఉండాల్సిన వారు బహిష్కరించాలని నిర?యించడం సంచలనంగా మారింది. ఇలా చేయడం పారిపోవడమేనని కాంగ్రెస్ పార్టీతోపాటు సామాన్య ప్రజలూ అనుకునే ప్రమాదం ఉంది . అయినప్పటికీ వారు బహిష్కరించాలనే నిర?యం తీసుకున్నారు.
ఈ నిర?యం హఠాత్తుగా తీసుకున్నారు. దీనికి కారణాలేమిటన్నదానిపై బీఆర్ఎస్‌లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. అసెంబ్లిలో ప్రతిపక్ష డిప్యూటీ నేతగా హరీష్ రావును నియమించారు. కేసీఆర్ హాజరు కావడం లేదు. కేసీఆర్ హాజరు అయితే పూర్తిగా పీపీటీకి..జల వివాదాలకు ఆయనే సమాధానం చెబుతారు. కానీ కేసీఆర్ హాజరు కాదల్చుకోలేదు కాబట్టి హరీష్ రావుకు బాధ్యతలు అప్పగించారు. ఆయన పూర్తిగా ..రెడీ అయ్యారు. అయితే అసెంబ్లీలో రేవంత్ వర్సెస్ హరీష్ రావు అన్నట్లుగా సాగితే మొత్తం అడ్వాంటేజ్ హరీష్ రావుకు ఇస్తుందన్న ఉద్దేశంతో.. ఆ రాజకీయ ఘటన ఎటైనా మలుపులు తిప్పే అవకాశం ఉందన్న అంచనాలతో అలాంటి పరిస్థితి రాకుండా అవాయిడ్ చేయాలని బీఆర్ఎస్ ముఖ్యులు భావించినట్లుగా తెలుస్తోంది.
రేవంత్, హరీష్ మధ్య అరగంట సమావేశం జరిగిందని కవిత చిట్ చాట్ లో ఆరోపించారు. హరీష్ రావు హైలెట్ అయితే బీఆర్ఎస్ పార్టీకి మంచిది కాదని కవిత చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. కాసేపటికే కేసీఆర్ బహిష్కరణ నిర?యం తీసుకోవడం సంచలనంగా మారింది. పూర్తిగా ఈ అంశంలో రేవంత్ రెడ్డి చెప్పేది ప్రజలు ఎలా తీసుకుంటారన్నది పక్కన పెడితే ముందుగా పార్టీలో అంతర్గతసమస్యలను పెంచుకోవడం కన్నా.. బహిష్కరించడం మంచిదనే నిర?యానికి వచ్చినట్లుగా కనిపిస్తోంది.

# హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులుగా దుశ్యంతలను గెలిపించండి

**అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి**





**తెలుగు వెలుగు, హైదరాబాద్,జనవరి 02:**
తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులుగా పోటీ చేస్తున్న వనం దుశ్యంతలను గెలిపించాలని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి పిలుపునిచ్చారు. అఖిల భారత పద్మశాలి సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు, అడ్వొకేట్ వనం దుశ్యంతల అధ్యక్షతన శుక్రవారం నారాయణగూడ లోని పద్మశాలి భవన్లో మహిళా ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందరరేగా పద్మశాలి మహిళా సంఘం నూతన సంవత్సర క్యాలండర్ను ఆయన ఆవిష్కరించారు. పద్మశాలి మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, మహిళల అభివృద్ధి, సంక్షేమానికి పద్మశాలి సంఘం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. బార్ కౌన్సిల్ సభ్యులుగా పోటీ చేస్తున్న తనకు మద్దతు తెలపాలని వనం దుశ్యంతల పద్మశాలీలకు విజ్ఞప్తి చేశారు. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన వందేమాతర గీతాన్ని కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో అందరూ ఆలపించి దేశభక్తిని చాటారు. కార్యక్రమంలో గుండు ప్రభాకర్, కొక్కుల దేవేందర్, రాంచంద్రం, పుట్టపాండు రంగయ్య, అవ్వారి బాస్కర్, బాసాని పద్మ, విశ్వరేఖ, బండారి లక్ష్మీ, రూపా సదాశివ్, పోరండ్ల శారధ, కృష? సంతోషి, కీర్తనబీ శోభ, అరుణ, స్రవంతి, వర?లీల, తిరుమల, మాధవి, సుజాత, అశ్వత, విమల, వాణి, గీత, వెంకట్, విధ్య, సంతోషి, అనిత, పద్మ, నీరజ, విజయలక్ష్మీ, వీణా, సుకన శశికల, అరుణ, రేఖ, స్వరూపా, ప్రేమ, అమృతం కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# సిఐ రవికుమార్ ను కలిసిన సర్పంచ్ లు

సిద్దిపేట జిల్లా గజ్వేల్ సిఐ రవికుమార్ ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసిన గజ్వేల్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిట్కుల శివారెడ్డి ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గజ్వేల్ సిఐ రవికుమార్ ను మర్యాద కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు వారితో పాటు సర్పంచ్ నక్కేర్త గోపాల్,సర్పంచ్ వెంకట్ రెడ్డి,సర్పంచ్ చెన్నారెడ్డి,సర్పంచ్ సులోచన మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# ఉచితంగా హెల్త్ కార్డులు పంపిణీ

బెజ్జంకి:ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలోనే కాదు, వార్డు ప్రజల ఆరోగ్యం విషయంలో కూడా శ్రద్ధ తీసుకుంటున్న 9వ వార్డు మెంబర్ లింగాల వెంకటేష్ గారు. తన స్వంత ఖర్చులతో 9వ వార్డు ప్రజలకు ఉచితంగా హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు. పెద్ద పెద్ద కార్పొరేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకోవాలంటే వేళల్లో, లక్షల్లో ఖర్చు అవుతుందని అది పేద మధ్యతరగతి కుటుంబానికి భారంగా మారుతుందని, ఈ యొక్క హెల్త్ కార్డుల వల్ల ఆ బారం సగానికి తగ్గుతుందని, ప్రజల ఆరోగ్యం కోసం తను ఈ మంచి పనికి శ్రీకారం చుట్టానని, ముందు ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని ఆయన తెలిపారు.

# జర్మనీలో తెలుగు విద్యార్థి హృతిక్ రెడ్డి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎంపీ డా. కడియం కావ్య

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 2**
జర్మనీ దేశంలోని మాగ్డేబర్గ్ నగరంలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం జనగామ జిల్లా పరిధిలోని చిల్పూర్ మండలం, మల్కాపూర్ గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి అగ్ని ప్రమాద ఘటనలో హ ృతిక్ రెడ్డి ప్రమాదవశాత్తు మ ృతి చెందడం పట్ల వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తీవ్ర దిగ్భ్రాంతి ని, విచారాన్ని వ్యక్తం చేశారు. డిసెంబర్ 30, 2025 న అర్ధరాత్రి సమయంలో ఆయన నివాసం ఉంటున్న అపార్ట్మెంట్‌లో జరిగిన అగ్ని ప్రమాదం కారణంగా నాలుగో అంతస్తు నుంచి దూకి ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని అన్నారు. ఈ సంఘటన ఆయన కుటుంబ సభ్యులను, బంధు మిత్రులను తీవ్ర శోకంలో ముంచిందని తెలిపారు. ఈ ఘటనపై వెంటనే స్పందించిన ఎంపీ డా. కడియం కావ్య గారు మ ృతుని కుటుంబానికి పూర్తిస్థాయి సహాయం అందించేందుకు తక్షణమే చర్యలు చేపట్టారు. 31వ తేది నుండి జర్మనీలోని భారత రాయబార కార్యాలయం (బెర్లిన్) మరియు జర్మనీ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, మ ృతదేహాన్ని వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకురావడానికి అవసరమైన అన్ని


Dr. KADIYAM KAVYA
MEMBER OF PARLIAMENT
(LOK SABHA)

To
His Excellency,
The Ambassador of India to Germany,
Embassy of India, Berlin, Germany
Subject: Request for Assistance Regarding the Death of Mr. Hrutik Reddy in Magdeburg

Thank you for your attention and cooperation.

Yours sincerely,
Dr.Kadiyam Kavya
Member of Parliament
Warangal, Telangana

చర్యలు తీసుకుంటున్నారు. మ ృతుని కుటుంబానికి సంబంధించిన చట్టపరమైన, పరిపాలనా ప్రక్రియలు త్వరగా పూర్తయ్యేలా భారత రాయబార కార్యాలయం సహకరించాలని ఎంపీ కోరారు. మ ృతుని కుటుంబానికి ధైర్యం కల్పిస్తూ, అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. హ ృతిక్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు, బంధువులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే నాయిని, నాగరాజు, మేయర్..

» గ్రేటర్ వరంగల్ డివిజన్ల పెంపు, కాజీపేట బస్ స్టేషన్ భూ కేటాయింపుపై వినతి

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 2**
హైదరాబాద్ సెక్రటేరియట్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తో పలు కీలక అంశాలపై చర్చించారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలో ప్రస్తుతం ఉన్న 66 డివిజన్లను జనాభా, విస్తీర?ం ఆధారంగా పెంచాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి కి వివరించారు. వరంగల్ నగరం రాష్ట్రంలో రెండో అతిపెద్ద నగరంగా వేగంగా అభివ



ృద్ధి చెందుతోందని, నగర విస్తరణకు అనుగుణంగా పాలనా సౌలభ్యం కోసం డివిజన్ల సంఖ్య పెంపు అవసరమని స్పష్టం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కి వినతి పత్రాన్ని అందజేశారు. కాజీపేట బస్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన భూ కేటాయింపు ప్రక్రియను రైల్వే శాఖ ద్వారా వేగవంతం చేయాలని కోరారు. ఇప్పటికే కాజీపేట రైల్వే స్టేషన్ ఆవరణలో రైల్వే అధికారులు సర్వే నిర్వహించారని, తదుపరి చర్యలు త్వరితగతిన చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. బస్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే కాజీపేటతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యాలు గణనీయంగా మెరుగుపడతాయని ఎమ్మెల్యేలు తెలిపారు. భద్రకాళి అమ్మవారి ఆలయ అభివ ృద్ధి అంశం,ఆలయ అభివ ృద్ధి పనులతో పాటు మాడ వీధుల నిర్మాణం జరుగుతున్న విషయాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యమంత్రి కి వివరించారు. భద్రకాళి అమ్మవారి దర్శనానికి వరంగల్‌కు రావాలని ముఖ్యమంత్రి ని ఆహ్వానించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వరంగల్ నగర అభివ ృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

# విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

» హసన్ పర్తిలోని ఎంజెపి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
» హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 2**
విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం జయగిరి రోడ్డు లో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల(కాజీపేట )ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వివిధ తరగతి గదులను సందర్శించి విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. పదో తరగతి విద్యార్థినులను సైన్స్ పాఠ్యాంశానికి సంబంధించి



బోర్డుపై రాయించారు. పాఠ్యాంశాలకు సంబంధించిన పలు ప్రశ్నలను విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయినులతో తరగతుల నిర్వహణ, చదువుల్లో విద్యార్థినుల ప్రగతి, పాఠ్యాంశాలకు సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థినులు వంద శాతం ఫలితాలు



సాధించే విధంగా ఉపాధ్యాయులు క ృషి చేయాలన్నారు. విద్యార్థినులకు సులభంగా అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాల బోధన సాగాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ కిరణ్ కుమార్, ఎం జె పి ఆర్ సి ఓ రాజ్ కుమార్, ప్రిన్సిపల్ ప్రపుల్ల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏడాదిలో మచిలీపట్నం పోర్టు పూర్తి

»పోర్టు కనెక్టివిటీ కోసం రోడ్ల నిర్మాణం చేయాలి
»ఎంపి బాలశౌరితో కలసి పర్యటించిన మంత్రి కొల్లు

**తెలుగు వెలుగు మచిలీపట్నం,జనవరి2**
మచిలీపట్నం పోర్టు ఒక సంవత్సరంలో పూర్తి అవుతుందని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. పోర్టు కనెక్టివిటీ కోసం రోడ్ల నిర్మాణం చేయాల్సి ఉందని పేర్కొన్నారు. శు క్రవారం కృష్ణా జిల్లాలో మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించారు. పలు కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడారు. దాదాపు రూ.400 కోట్లతో పోర్టు కనెక్టివిటీ రోడ్డుకు శ్రీకారం చుట్టాలని అనుకుంటున్నామని తెలిపారు మంత్రి కొల్లు రవీంద్ర. పోర్టు కనెక్టివిటీ రోడ్డుకు ఎక్కడ ఫ్లైఓవర్, అండర్ పాసులు ఉండాలో అధికారులు ప్రణాళికలు వేస్తున్నారని చెప్పుకొచ్చారు. మచిలీపట్నం, విజయవాడ జాతీయ రహదారిని 6 లైన్లుగా విస్తరించాలని తమ ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. ఇందుకోసం రూ. 2 వేల కోట్లు ఖర్చవుతాయని వివరించారు. అవుటర్ రింగ్ రోడ్డుకు ప్రతిపాదన చేశామని తెలిపారు. విజయవాడ నుంచి గోశాల వరకు రోడ్డు విస్తరణ చేయాలని ఆలోచన చేస్తున్నామని చెప్పుకొచ్చారు మంత్రి కొల్లు రవీంద్ర. పెడన, గుడివాడ ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో హైవేకు సంబంధించి కొన్ని ప్రతిపాదనలు చెప్పారని ప్రస్తావించారు. కత్తిపూడి, ఒంగోలు జాతీయ రహదారి 350 కిలోమీటర్లు ఉంటుందని వెల్లడించారు. ఈ రహదారికి తీర ప్రాంత గ్రామాలు తాళ్లపాలెం, గిలకలదిండి, కోడూరు ప్రాంతాలను కలపాలని ఎమ్మెల్యేలు చెప్పారని అన్నారు. తీర ప్రాంతాలను కలుపుతూ హైవే నిర్మాణం చేస్తే ఆయా గ్రామాల్లో కూడా అభివృద్ధి జరుగుతుందని మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు. పామర్రు నుంచి చల్లపల్లి వరకు ఉన్న రహదారిని పీఎం గతి శక్తి ద్వారా అభివృద్ధి చేస్తామని తెలిపారు. 4 లైన్ల నుంచి 6 లైన్ల రహదారిని అభివృద్ధి చేసే క్రమంలో ఇప్పుడు ఉన్న సమస్యలు పరిష్కారం చేసేలా డీపీఆర్‌లో పెట్టాలని ఎమ్మెల్యేలు కోరుతున్నారని అన్నారు. కంకిపాడు నుంచి గుడివాడ వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదన చేశామని వెల్లడించారు. ఆయా ప్రాజెక్టులు ఆలస్యం అవుతున్నాయంటే దానికి అనేక కారణాలు ఉన్నాయని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# నేడు కొండగట్టుకు డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

– టిటిడి నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**తెలుగు వెలుగు అమరావతి,జనవరి2 :**
ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం తెలంగాణ రాష్ట్రంలోని కొండ గట్టు ఆంజనేయ స్వామి క్షేత్రానికి కళ్యాణ్ వెళ్లనున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయ క్షేత్రానికి తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ నిధులు మంజూరు చేసింది. టీటీడీ నుంచి రూ.35.19 కోట్ల నిధులతో సత్రం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలు చేయనున్నారు. ఈ క్రమంలోపవన్ కళ్యాణ్ కొండగట్టుకు వెళ్లి.. ఈ నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. శనివారం ఉదయం 10గం.30ని. నుంచి 11 గం.30ని. మధ్య డిప్యూటీ సీఎం పవన్ కొండగట్టు క్షేత్రంలో పర్యటించనున్నారు. గతంలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పవన్.. ముక్కులు చెల్లించుకున్నారు. ఆ సమయంలో అక్కడ నిర్మాణాలకు సంబంధించిన అంశాలను అర్చకులు పవన్ కు వివరించారు. కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలపై సీఎం చంద్రబాబుతో పవన్ సమావేశమయ్యారు. టీటీడీ సహకారంతో కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీఎం చంద్రబాబును కోరారు. చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ చైర్మన్ తో పవన్ చర్చించారు. అనంతరం రూ.35.19 కోట్లు మంజూరుకు టీటీడీ బోర్డు అంగీకారం తెలిపింది. నిధులతో కొండగట్టు ఆలయంలో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపట్టనున్నారు. ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా మండపాన్ని నిర్మించనున్నారు. శనివారం పవన్ తో కలిసి టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు, ఎమ్మెల్సీ హరిప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, ఇతర నేతలు పాల్గొనున్నారు. ఆలయం అభివృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, శ్రేణులతో పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఇటీవలి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన వారితో భేటీ అవనున్నారు. ఈ భేటీలు, సమావేశాలు కొడిమ్యాల సమీపంలోని బృందావనం రిసార్టులో జరగనున్నాయి.

# శ్రీశైలంలో చిరుత సంచారం
## ఓ ఇంటి ముందు తచ్చాడినట్లు సిసి కెమెరాల్లో గుర్తింపు

**తెలుగు వెలుగు శ్రీశైలం,జనవరి2**
పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశైలంలో చిరుత పులి కలకలం సృష్టించింది. ఓ ఇంటి ప్రాంగణంలోకి చొరబడింది. ఇంటి ఆవరణలో ఆహారం కోసం అటు, ఇటు తిరిగి వెళ్లిపోయింది. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. సత్యనారాయణ అనే వ్యక్తి పాతాళగంగ మెట్లవైపు రేకుల షెడ్డు ఇల్లు కట్టుకుని జీవిస్తున్నాడు. ఆ ప్రాంతంలో చిరుతపులి తిరుగుతోందని సత్యనారాయణకు తెలిసింది. అప్రమత్తంగా ఉండేందుకు ఇంటి ఆవరణలో సీసీ టీవీ కెమెరాలు పెట్టించాడు. ఈ నేపథ్యంలోనే గురువారం అర్ధరాత్రి ఓ చిరుత సత్యనారాయణ ఇంటి ఆవరణలోకి చొరబడింది. అది ఆహారం కోసం ఇంటి ఆవరణలో కలియతిరిగింది. ఏమీ దొరక్కపోవటంతో అక్కడినుంచి వెళ్లిపోయింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఆ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సత్యనారాయణ ఇంటి దగ్గరకు చిరుత రావటం ఇది మొదటి సారి కాదు.. ఇంతకు ముందు ఓ సారి వచ్చింది. కృష్ణానది తీరం కావటంతో చిరుతలు పెద్ద ఎత్తున ఆ ప్రాంతంలో సంచరిస్తున్నాయి. నల్లమల్ల అడవుల్లో ప్రస్తుతం 87 పెద్ద పులులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

# ఏబిఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 2**



కాకతీయ యూనివర్సిటీ గ్రంథాలయం దగ్గర శు క్రవారం ఏబిఎస్ఎఫ్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీని ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ ఉపాధ్యక్షులు దార సురేష్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. కాకతీయ యునివర్సిటీ ఏబిఎస్ఎఫ్ అధ్యక్షుడిగా అడ్డ రాజేష్, ప్రధాన కార్యదర్శిగా రాయరాల నరసింహా రావు, ఉపాధ్యక్షులుగా బండారి శ్రీనివాస్, చల్ల శ్రీకాంత్, చెట్టుపల్లి నందకిషోర్, పోతురాజు ఉదయ్ కిరణ్, మాతంగి విజయ్, కేయూ ఇన్చార్జిగా హర్షం చరణ్ రాజ్, కేయూ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇప్ప భరత్, కార్యదర్శిలుగా కొమ్ము మధు, కట్ల ఆనందు కమిటీ సభ్యులుగా పున్నం ప ృధ్వి, నైతం రాజేష్, ఆరేపల్లి సందీప్ కంపల్లి ప్రసన్న, రామావత్ శ్రీకాంత్ మంద పవన్ కళ్యాణ్, అమ్మ అభి, చెప్పాల వేణు, జెల్ల కార్తీక్, అర్జున రాజు, మారపల్లి భరత్ లను ఎన్నుకున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి, టి-పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేసిన బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి




**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 2**
నూతన సంవత్సరం సందర్భంగా.., హైదరాబాదులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను గురువారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధిలో ముందుకు తీసుకు వెళుతున్న సీఎం రేవంత్ రెడ్డికి ఈ నూతన సంవత్సరం మరింత వెలుగులు నింపి, సేవా పథంలో కొత్త శిఖరాలను అధిరోహించే శక్తి ఇవ్వాలని కోరుకుంటున్నామన్నారు. ఆయన వెంట పార్టీ శ్రేణులు, నాయకులు ఉన్నారు

# హృతిక్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 2**





చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన హ ృతిక్ రెడ్డి కుటుంబ సభ్యులను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శు క్రవారం పరామర్శించారు. ఇటీవల జరిగిన దుర్ఘటనలో హ ృతిక్ రెడ్డి మ ృతి పట్ల ఎంపీ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి తాను అండగా ఉంటానని ఎంపీ భరోసా కల్పించారు. అనంతరం ఎంపీ డా. కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ.. హ ృతిక్ రెడ్డి మరణం చాలా బాధాకరం అన్నారు. విషయం తెలిసిన వెంటనే 31వ తేది నుండి జర్మనీలోని భారత రాయబార కార్యాలయం, జర్మనీ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, మ ృతదేహాన్ని వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకురావడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నమని స్పష్టం చేశారు. ఎంపీ వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులుగా దుశ్యంతలను గెలిపించండి

» అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 2**






తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులుగా పోటీ చేస్తున్న వనం దుశ్యంతలను గెలిపించాలని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి పిలుపునిచ్చారు. అఖిల భారత పద్మశాలి సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు, అడ్వొకేట్ వనం దుశ్యంతల అధ్యక్షతన శుక్రవారం నారాయణగూడ లోని పద్మశాలి భవన్లో మహిళా ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పద్మశాలి మహిళా సంఘం నూతన సంవత్సర క్యాలండర్ను ఆయన ఆవిష్కరించారు. పద్మశాలి మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, మహిళల అభివ ృద్ధి, సంక్షేమానికి పద్మశాలి సంఘం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. బార్ కౌన్సిల్ సభ్యులుగా పోటీ చేస్తున్న తనకు మద్దతు తెలపాలని వనం దుశ్యంతల పద్మశాలీలకు విజ్ఞప్తి చేశారు. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన వందేమాతర గీతాన్ని కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో అందరూ ఆలపించి దేశభక్తిని చాటారు. కార్యక్రమంలో గుండు ప్రభాకర్, కొక్కుల దేవేందర్, రాంచంద్రం, పుట్టపాండు రంగయ్య, అవ్వారి బాస్కర్, బాసాని పద్మ, విశ్వరేఖ, బండారి లక్ష్మీ, రూపా సదాశివ్, పోరండ్ల శారధ, క ృష? సంతోషి, కీర్తనబీ శోభ, అరుణ, స్రవంతి, వర?లీల, తిరుమల, మాధవి, సుజాత, అశ్వత, విమల, వాణి, గీత, వెంకట్, విధ్య, సంతోషి, అనిత, పద్మ, నీరజ, విజయలక్ష్మీ, వీణా, సుకన శశికల, అరుణ, రేఖ, స్వరూపా, ప్రేమ, అమ ృతం కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

**తెలుగు వెలుగు న్యూస్ సికింద్రాబాద్**
జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు -2026
రాణిగంజ్ డిపో ఆధ్వర్యంలో ఈరోజు జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు 2026 కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది ఈయి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిప్యూటీ ఆర్.ఎం పవిత్ర గారు గాంధీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ రాహుల్ సబ్ ఇన్స్పెక్టర్ గారు రాణిగంజ్ డిపో మేనేజర్ ఏ శ్రీధర్ గారు రాణిగాని ఎలక్ట్రిక్ డిపో మేనేజర్ రమేష్ గారు ఓ.ఎస్ గణేష్ గారు అసిస్టెంట్ మేనేజర్ మహమ్మద్ అలీ గారు సరిత ఎం.ఎఫ్ గారు గోవింద్ రాజ్ ఎం.ఎఫ్ గారు సోమయ్య ఎస్.డి. ఐ గారు ఎస్.ధర్మేందర్ సి.ర్.సి గారు గాంధీనగర్ పోలీస్ కానిస్టేబుల్ శివకుమార్ జగదీష్ ఆంజనేయులు గారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది కార్యక్రమానికి ఉద్దేశించి డివిఎం పవిత్ర గారు మాట్లాడుతూ రోడ్డు భద్రత బాధ్యతలపై డ్రైవర్లకు కొన్ని సూచనలు అందించడం జరిగినది అందులో




ముఖ్య భాగంగా బస్సులు అతివేగంగా నడప రాదని ప్రమాద రహిత డ్రైవింగ్ బాధ్యత డ్రైవర్ల పై ఆధారపడి ఉంటుందని వారికి మంచి అలవాట్లు అలవర్చుకోవాలని మంచి ఆహారం తీసుకోవాలని సరైన నిద్ర చేయాలని జాగ్రత్తగా బస్సులు నడపాలని చెప్పడం జరిగినది సబ్ ఇన్స్పెక్టర్ రాహుల్ గారు మాట్లాడుతూ డ్రైవర్లు ఎప్పుడు లెఫ్ట్ సైడ్ డ్రైవింగ్ చేయాలని సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని యాక్సిడెంట్లు జరగకుండా చూసుకోవాలని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం జరిగినది డ్రైవర్ల అందరూ కచ్చితంగా మీరు చెప్పిన సూచనలను పాటిస్తామని తెలపడం జరిగినది రాణిగంజ్ డిపో మేనేజర్ ఏ శ్రీధర్ గారు మాట్లాడుతూ గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు రాణిగంజ్ డిపో లో జీరో యాక్సిడెంట్ రేషియో ఉన్నదని ఒక యాక్సిడెంట్ కూడా జరగలేదని డ్రైవర్ల అందరూ మెరుగైన డ్రైవింగ్ చేస్తున్నారని మేడం సారు చెప్పినట్లుగా ఇంకా డ్రైవింగ్ ని మెరుగుపరచుకోవాలని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలపడం జరిగినది

# విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య ,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్( ఐఏఎస్),**

**తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 2, 2026:**
ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థినీ, విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని వేమనపల్లి మండలం నీల్వాయి లో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులు, వంటశాలను, వేమనపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ, విద్యార్థులకు వేరువేరుగా




మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వేమనపల్లి, మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి వంటశాల, భోజనశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆహారం నాణ్యతలో ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలు కల్పిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యత పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన బర్రె జహంగీర్....

**●దళిత సంఘాల నాయకులు**

**తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
భువనగిరి జిల్లా నూతన ఎస్పీని కలిసి నూతన శుభాకాంక్షలు తెలిపిన బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్.. నాయకులు శుక్రవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ను బర్రె జహంగీర్ భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్, దళిత సంఘాల నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యాదాద్రి-భువనగిరి జిల్లా నూతన ఎస్పీగా బాధ్యత స్వీకరించిన నూతన తొలి ఎస్పీ అక్షాంశ్ యాదవ్ లను మరియు నూతన ట్రేన్నర్స్ అడిషనల్ కలెక్టర్లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి



సందర్భాలతో రాజకీయ నాయకులు అధికారులతో సత్సంబంధాలను కొనసాగించే ప్రయత్నం చేస్తాయని, తద్వారా జిల్లా అభివృద్ధికి అడుగులు ముందుకు సాగుతాయని, 2026వ సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ, సామాజిక వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు చేరే విధంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో బట్టు రాంచంద్రయ్య దళిత



ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు, సురుపంగా శివలింగం, ఇటుకల దేవేందర్ మాదిగ, పిట్టల బాలారాజు కుత డి సురేష్, అన్నం పట్ల కృష్ణ, నాగారం శంకర్, జక్కి నగేష్, జలంధర్, అందే సాయి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# శనివారం దివ్య భద్రాద్రిలో గోదావరి నది హారతి : జిల్లా కలెక్టర్

**తెలుగు వెలుగు న్యూస్ జనవరి 2 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**
భద్రాచలంలో 03-01-2026 (పూర్ణిమ, శనివారం) నాడు సాయంత్రం 5:30 గంటల నుండి భద్రాచల క్షేత్రంలో గోదావరి నది హారతి కార్యక్రమం నిర్వహించబడుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, తెలిపారు.మన దేశంలో నదులు ప్రజల జీవనానికి ఆధారంగా నిలిచి, నాగరికత అభివృద్ధికి మూలాధారంగా పనిచేశాయి. తరతరాలుగా నదులు ప్రజల జీవన విధానం, సంస్కృతి మరియు పర్యావరణంతో ముడిపడి ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అటువంటి నదుల్లో దక్షిణ భారతదేశంలో ప్రవహించే ప్రధాన నది గోదావరి.చరిత్రాత్మకంగా మరియు సాంస్కృతికంగా విశిష్టత కలిగిన గోదావరి నది తీరప్రాంతాలు అనేక సంప్రదాయాలు, కథనాలకు కేంద్రంగా నిలిచాయి. భద్రాచలం ప్రాంతం కూడా గోదావరి నదితో విడదీయరాని అనుబంధాన్ని కలిగి ఉండి, కాలక్రమేణా ఒక ప్రముఖ సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందింది.ముక్కోటి ఏకాదశి సందర్భంగా నిర్వహించిన "ఏరు ది రివర్ ఫెస్టివల్" లో భాగంగా గత శనివారం నుండి గోదావరి నదికి నది హారతి కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నది హారతి కార్యక్రమాన్ని ఇకనుండి ప్రతి వారం భద్రాచలంలో నిర్వహించనున్నట్లు పౌరుల అభిప్రాయం మేరకు 03.01.2026 రోజున మరియు వచ్చే ప్రతి శనివారం నిర్వహించాలని పేర్కొన్నారు.భద్రాచలం ప్రాంతంలో ప్రవహించే గోదావరి నది ఔన్నత్యాన్ని ప్రజలకు మరింతగా తెలియజేయడంతో పాటు, నది ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం మరియు పర్యావరణ పరిరక్షణకు ప్రజలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని, గోదావరి నది సంరక్షణ పట్ల అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి ,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ (ఐఏఎస్),**

**తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 2, 2026:**
ప్రభుత్వ పాఠశాలలు, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేటలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను విద్యార్థులకు అవసరమైన



మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో కిష్టంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. చెన్నూర్ మండల కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆసుపత్రుల నిర్మాణం చేపట్టి వైద్య సేవలను అందుబాటులో ఉంచుతుందని తెలిపారు. ఈ క్రమంలో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. చెన్నూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని చెన్నూరు తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి సందర్శించారు. వివిధ భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరి చూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి త్వరగా జారీ చేసే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**తెలుగు వెలుగు న్యూస్ జనవరి 1**
రాజన్న సిరిసిల్లకేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్వేములవాడ పట్టణంలోని 26వ వార్డులో కాంగ్రెస్ నాయకులు సిద్రం ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో అలాగే తిప్పాపూర్ వద్ద ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ వేడుకలకు వేములవాడ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి ప్రజలకు కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులుగా ఉప సర్పంచులుగా మరియు వార్డు సభ్యులుగా ఎన్నికైన ఆటో యూనియన్ సభ్యులను ఆది శ్రీనివాస్ ఘనంగా సత్కరించారుఈ సందర్భంగా మాట్లాడుతూ రాజన్న భీమేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు ప్రతి ఏటా ఆటో యూనియన్ నిర్వహించే వేడుకల్లో పాల్గొనడం




సంతోషంగా ఉందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నూతన సంవత్సరంలో మరిన్ని విజయాలతో ముందుకు సాగుతుందని ధీమా వ్యక్తం చేశారు కార్మిక ధార్మిక క్షేత్రమైన రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా అన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో డైరీక్యాలెండర్ ఆవిష్కరణ

**తెలుగు వెలుగు న్యూస్ ప్రతినిధి జనవరి 02,**
ఎర్రుపాలెం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) ఎర్రుపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో డైరీక్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి. మురళీమోహన్, మండల డెవలప్మెంట్ ఆఫీసర్, ఎంఆర్వో ఉషా శారద ముఖ్య అతిథులుగా పాల్గొని టీఎస్ యుటిఎఫ్ డైరీక్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ విడుదల చేసిన డైరీక్యాలెండర్ ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉండి, సర్వీస్ రూల్స్, నిబంధనలు, ఉద్యోగ సంబంధిత కీలక సమాచారాన్ని సులభంగా అందిస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల సమస్యల పరిష్కారానికి టీఎస్ యుటిఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తూ హక్కుల సాధనలో ముందుంటోందని తెలిపారు. టీఎస్ యుటిఎఫ్ సంఘటిత పోరాటాలు ఇతర ఉద్యోగ సంఘాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం మండల అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు,



ప్రధాన కార్యదర్శి నంద్రు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు నీలం సైదారావుతో పాటు టీఎస్ యుటిఎఫ్ నాయకులు, మరబత్తుల నాగేశ్వరరావు, భరత్ , మురళి, సత్యనారాయణ, నాగమణి, సుబ్బరామ రాజు,జీవన్, సందీప్, ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ మండల కమిటీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు

# వ్యాస స్కూల్ లో ప్రారంభమైన నవోదయ కోచింగ్ సెంటర్

**ఖానాపూర్ నియోజకవర్గం తెలుగు వెలుగు న్యూస్ జనవరి 02ఇంద్రవెల్లి**
ఇంద్రవెల్లి మండలంలో వ్యాస గ్రూప్ అఫ్ స్కూల్స్ బ్రాంచ్ లో నవోదయ, సైనిక్, గురుకుల కోచింగ్ సెంటర్ ప్రారంభం జరిగింది.. ఈ ప్రారంభ కార్యక్రమం లో ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ ముఖడే, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మోహన్ నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి కోచింగ్ సెంటర్ ని ప్రారంభించడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంద్రవెల్లి లాంటి మారుమూల ప్రాంతంలో లో కోచింగ్ సెంటర్ లు లేక చాలా మంది పిల్లలు ఇబ్బంది పడుతూ ఇతర ప్రాంతాలకి వెళ్తున్నారు అని, ఇప్పటి నుండి మన ప్రాంతంలోనే కోచింగ్



సెంటర్ ప్రారంభం అయినందున పిల్లలకి సౌలభ్యంగా ఉంటుంది అని తెలిపారు... ఈ అవకాశం ని ప్రతి ఒక్క తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలియచేసారు... ఈ కార్యక్రమం లో స్కూల్స్ చైర్మన్ వినోద్ నాయక్, అంబేద్కర్ అసోసియేషన్ మండలం అధ్యక్షులు జితేందర్ సోన్ కంబ్లె, సమక్క గ్రామ సర్పంచ్ రాజేష్ రావు, ప్రకాష్, తల్లితండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు..

# జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుంది

**తెలుగు వెలుగు న్యూస్ జనవరి 2 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్ రెడ్డి మల్ల నర్సయ్య**
జిల్లా పరిధిలో ఈనెల 31 వరకు పోలీసు యాక్ట్ అమలు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని పోలీసు యాక్ట్1861 ప్రకారం నెలరోజుల( జనవరి ఒకటో తేదీ నుంచి 31 వరకు ) జిల్లావ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమల్లో ఉంటుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు దీని ప్రకారం పోలీస్ అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు రాస్త రోకోల నిరసనలు ర్యాలీలు పబ్లిక్ మీటింగులు సభలు సమావేశాలు నిర్వహించరాదని నిబంధనకు విరుద్ధంగా డీ.జే వినియోగించరాదని తెలిపారు శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్ట రాదని సూచించారు



కాబట్టి జిల్లా ప్రజలు పోలీసువారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకరం అందించాలని సూచించారు.

# మధిరపోలీస్ శాఖ అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసిన రాయపట్నం గ్రామం సర్పంచ్ మరియు వార్డు సభ్యులు

**తెలుగు వెలుగు న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..**
మధిర మండలం రాయపట్నం గ్రామంలో నూతన సంవత్సరం సర్పంచ్ గా ఎన్నికైన కంచం గోపి ఈరోజు మధిర టౌన్ సిఐ రమేష్ గారిని మర్యాదపూర్వకంగా కలసి శాలుహతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మధిర టౌన్ ఎస్సై చంద్రశేఖర రావు గారు , ఎస్ ఐ కిషోర్ గారిని శాలుహతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ వార్డు నెంబర్లు నాయకులు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వార్షిక రుణ లక్ష్యాల సాధనకు బ్యాంక్ లు సమన్వయంతో కృషి చేయాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, (ఐఏఎస్)**

తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 2, 2026:





మంచిర్యాలజిల్లా వార్షిక రుణ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేలా బ్యాంకర్లు కృషి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల జిల్లా లీడ్ బ్యాంకుడిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎ.జి.ఎం. చేతన్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ప్రశాంత్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ సురేష్ లతో కలిసి వివిధ బ్యాంకుల అధికారులతో రుణ లక్ష్యసాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్-2025 వరకు పంట రుణాలకు 2 వేల 541 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 1 వేయి 45 కోట్ల రూపాయలు, వ్యవసాయ దీర్ఘకాలిక రుణాలకు గాను 922 కోట్ల రూపాయలకు గాను 323 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, వ్యవసాయ రంగానికి 4 వేల 322 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 1 వేయి 572 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 1 వేయి 105 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 437 కోట్ల రూపాయలు, విద్యా రుణాలు 138 కోట్ల రూపాయలు లక్ష్యం 4.6 కోట్ల రూపాయలు, గృహనిర్మాణ రుణాల లక్ష్యం 269 కోట్ల రూపాయలకు గాను 34 కోట్ల రూపాయలు, ప్రాధాన్యత రంగాల క్రింద 5 వేల 936 కోట్ల రూపాయలకు గాను 2 వేల 81 కోట్ల రూపాయలు, ప్రాధాన్యేతర రంగాల క్రింద 1 వేయి 940 కోట్ల రూపాయలకు గాను 1 వేయి 256 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. ముద్ర రుణాల క్రింద 11 వేల 272 మందికి 125 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, 9 వేల 315 స్వయం సహాయక సంఘాలకు గాను 679 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 380 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద 212 మంది లబ్ధిదారులకు 2.07 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి జన్ ధన్ పథకం క్రింద 3 లక్షల 15 వేల 486 మందికి ఖాతాలు తెరువడం జరిగిందని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం క్రింద 1 లక్షా 24 వేల 389 మందికి, ప్రధానమంత్రి సురక్షా భీమా యోజనలో 3 లక్షల 28 వేల 275 మందికి, అటల్ పెన్షన్ యోజన పథకం క్రింద 39 వేల 20 మంది నమోదు చేసుకున్నారని తెలిపారు. మంచిర్యాల జిల్లాకు చెందిన 105 మందికి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల ద్వారా శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డు క్రింద చేపల పెంపకం కొరకు 9 మంది లబ్దిదారులకు, పాడి పశువులకు గాను 96 మంది లబ్దిదారులకు లబ్ది చేకూర్చడం జరిగిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ఆధారంగా అభివృద్ధి చెందే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రాధాన్యత రంగాలలో రుణాల కొరకు వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. చిరు వ్యాపారాలు, విద్య, గృహ రుణాలను వినియోగించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపన, అభివృద్ధిపై ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ప్రజలకు వివరించాలని తెలిపారు. షెడ్యూల్డ్ తెగల మహిళలకు పట్టు పరిశ్రమ నిర్వహణపై శిక్షణ అందించి ఉపాధి పొందే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. వ్యవసాయ సాగుకు సంబంధించి రుణాలు పొందిన రైతులు సకాలంలో తిరిగి చెల్లించి అవసరమైన నూతన రుణాలు పొందేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించే విధంగా బ్యాంక్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, బ్యాంకుల మేనేజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పత్రికల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి,,

**●జనసముద్రం న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,,**

తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 2 2026:




ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకొని వచ్చే విధంగా పత్రికలు, పనిచేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు, శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలుగు వెలుగు న్యూస్ పత్రిక 2026 సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం ద్వారా, వాటిని పరిష్కరించడానికి వీలవుతుందని, అలాగే ప్రజల కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రచురించడం ద్వారా ప్రజలు పథకాలను సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంటుందని, సమాజంలో పత్రికలకు చాలా గౌరవం ఉంటుందని, నకిలీ వార్తలు ప్రచురించకుండా, వాస్తవాలను ప్రచురించడం ద్వారా పత్రిక యొక్క గొప్పతనం పెరుగుతుందని , తెలుగు వెలుగు న్యూస్ ప్రజల పక్షాన పనిచేయాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్, పివిఆర్ న్యూస్ చైర్మన్ తాళ్లపల్లి రమేష్ గౌడ్ పాల్గొన్నారు

# నక్ష తోవ కబ్జా చేసి , రోడ్డు పనులు జరగకుండా అడ్డుకుంటున్న కాంగ్రెస్ నేత కోలగని అనిల్, లక్ష్మయ్యపై చర్యలు తీసుకోవాలి..

**●జిల్లా కలెక్టర్ కు తీగల గుట్టపల్లి రైతుల ఫిర్యాదు....**

తెలుగు వెలుగు న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 02



తీగల గుట్టపల్లి లో నక్ష తోవ కబ్జా చేసి , మట్టి రోడ్డు పనులు జరగకుండా అడ్డుకుంటున్న కాంగ్రెస్ నాయకులు కోలగని అనిల్ అతని తండ్రి లక్ష్మయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ తీగలగుట్టపల్లి రైతులు కాశెట్టి దామోదర్ ,దాసరి ప్రభాకర్ గాజే నరేష్ ,కొలగాని దివాకర్, దాసరి అనిల్ ,దాసరి అశోక్ వద్నాల తిరుపతి ,కొట్టే సాయి కిరణ్ ,దాసరి భూపతి, దాసరి గోపయ్య, కాశెట్టి రమేష్ చింతపండు కనకయ్య ,గాజే సంతోష్ ,గాజ సురేష్ తదితర రైతులు శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. తీగల గుట్టపల్లి ప్రజల అవసరాలకు ఉపయోగపడే నక్ష రహదారి కబ్జాకు గురి కావడంతో లోగడ మండల సర్వేయర్ తో సర్వే చేయించి , రోడ్డు కోసం హద్దురాళ్ళు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం కరీంనగర్ నగరపాలక సంస్థ ఇక్కడి ప్రాంతంలో మట్టి రహదారిని ఏర్పాటు చేయడానికి నిధులు కూడా మంజూరు చేసిందని తెలిపారు. అయితే కాంగ్రెస్ నేత కొలగని అనిల్, అతని తండ్రి లక్ష్మయ్య మట్టి రోడ్డు నిర్మాణ పనులు జరగకుండా అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. , కాంట్రాక్టర్ ను బెదిరిస్తూ , స్థానిక ప్రజలను, రైతులను దుర్భాషలాడుతూ పనులు జరగకుండా అడ్డుకుంటున్న కాంగ్రెస్ నేత కొలగని అనిల్, అతని తండ్రి లక్ష్మయ్య పై చట్టపరమైన చర్యలు తీసుకొని , నక్షత్రోవ నిర్మాణాన్ని సత్వరం పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని రైతులు ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు.

# ప్రయాణం చేసేటప్పుడు సీట్ బెల్ట్ విధిగా ధరించండి

**హుజురాబాద్ ఏం వి ఐ అధికారి కంచి వేణు**

తెలుగు వెలుగు న్యూస్ కరీంనగర్ జనవరి 02



జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భంగా హుజురాబాద్ పరకాల రోడ్డు క్రాస్ వద్ద సీట్ బెల్ట్ పై అవగాహన సదస్సు నిర్వహించిన హుజూరాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు.ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ ప్రయాణంలో సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి అని, ఇది ప్రమాదాల్లో ప్రాణాలను కాపాడుతుంది, తీవ్రమైన గాయాల నుండి రక్షిస్తుంది, చట్టపరంగా కూడా ఇది తప్పనిసరి, డ్రైవర్లు మరియు ప్రయాణీకులు (ముందు, వెనుక సీట్లలో ఉన్నవారు) అందరూ ప్రతి ప్రయాణంలో, ఎంత చిన్నదైనా సరే తప్పకుండా ధరించాలి ప్రాణాలను కాపాడుతుంది.ప్రమాదం జరిగినప్పుడు వాహనం నుండి బయటకు విసిరివేయబడకుండా నిరోధిస్తుంది, ఇది మరణాలకు ప్రధాన కారణం కారు లోపలి భాగాలను ఢీకొనకుండా, లేదా పక్కకు విసిరివేయబడకుండా కాపాడుతుంది, తీవ్రమైన గాయాల ప్రమాదాన్ని సగానికి పైగా తగ్గిస్తుంది.ఇది భారతదేశంలో మోటారు వాహన చట్టాల ప్రకారం తప్పనిసరి, ఉల్లంఘించినవారికి జరిమానా విధిస్తారు.వెనుక సీటులో కూర్చున్న వారు కూడా సీట్ బెల్ట్ పెట్టుకోకపోతే ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయే అవకాశం ఎక్కువ అని అన్నారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన భట్టి విక్రమార్క గారికి ధన్యవాదాలు

**●మొదుగుబాబు 11వా డివిజన్ అధ్యక్షులు**

తెలుగు వెలుగు న్యూస్ మధిర ప్రతినిధి// గద్దల కళ్యాణ్...



మధిర మున్సిపాలిటీ లోని ఎస్సీస్మశాన వాటికకు నిధులు మంజూరు చేసిన ప్రియతమ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్క గారికి ఎస్సీ కాలనీ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాముఈరోజు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిరియాల రమణ గుప్తా ఆధ్వర్యంలో స్మశాన వాటికను పరిశీలించడానికి పెద్దలు డాక్టర్ రామనాథం గారు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రంగా శ్రీనివాస్, తన్ని రామకృష్ణ, పారుపల్లి విజయ్ మరియు మధిర మున్సిపాలిటీ అధికారులు పరిశీలించి కావలసిన సదుపాయాలను ఎస్సీ కాలనీ పెద్దల, అఖిల పక్ష నాయకులు సమక్షంలో చర్చించి వివరాలు తీసుకున్నారు మధిర మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత ఎస్సీ కాలనీకి స్మశాన వాటిక నిధులు మంజూరు చేయటం పట్ల ఎస్సీ కాలనీ ప్రజలు హర్ష్యం వక్తం చేసారు అలానే ౦ఎ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి కి నిధులు మంజూరూ చేయాలిసింది గా మధిర పట్టణ డెవల్ప్మెంట్ కమిటి దృష్టికి ౦ఎ కాలనీ ప్రజలు తీసుకొని వెళ్లారు

## చొప్పదండి మండలంలో మైనర్ నీటిపారుదల జనగణన

చొప్పదండి(తెలుగు వెలుగు న్యూస్);



2023 నుండి 2024 వ్యవసాయ సంవత్సరాన్ని రిఫరెన్స్ సంవత్సరంగా ఉపయోగించి 7వ మైనర్ ఇరిగేషన్ సెన్సస్‌తో కలిపి నీటి వనరుల రెండవ జనాభా గణన నిర్వహించబడుతుంది. జనాభా గణన పూర్తిగా డిజిటల్ మోడ్‌లో నిర్వహించబడుతుంది, మొబైల్ అప్లికేషన్ ద్వారా డేటా సేకరణ మరియు వెబ్ అప్లికేషన్ ద్వారా డేటా ధ్రువీకరణ పర్యవేక్షణ జరుగుతుంది. జనాభా గణన యొక్క వెబ్ అప్లికేషన్‌లో రియల్ టైమ్ పురోగతిని చూపించే డాష్‌బోర్డ్ కూడా చేర్చబడింది. కావున గ్రామ రైతులు అందరూ తమ తమ బావుల వద్ద వుండి బావులు, బోర్ లు మరియు చెరువులు వివరాలు సంబధిత గ్రామ పాలన అధికారులకు తెలుపాలి. తహశీల్దార్ చొప్పదండి ఆధ్వర్యంలో ఇట్టి సర్వే ఎంపీఎస్వో గారిచే గ్రామ పాలన అధికారులకు రుక్మాపూర్ లోని వ్యవసాయ భావి యజమాని గొల్ల ఆగయ్య గారి భావి సర్వేనెంబర్ 205 వద్ద సర్వే శిక్షణ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మండల రెవెన్యూ పరిశీలకులు 1.2, గ్రామపాలన అధికారులు, రుక్మాపూర్ గ్రామ సర్పంచ్ కర్రె ప్రేమలత శ్రీనివాస్ మరియు రైతులు పాల్గొన్నారు.

## 6వ వార్డు సమస్యలపై మున్సిపాలిటీ కమిషనర్ కు వినతి

చొప్పదండి(తెలుగు వెలుగు న్యూస్):



చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డ్ లోని చాలా కాలంగా ఉన్నటువంటి, ప్రస్తుత పలు సమస్యలపై మున్సిపాలిటీ కమిషనర్ గారికి తెలియచేస్తూ, వారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 6వ వార్డు యువజన నాయకులు అరవింద్ మొదలగు వారు పాల్గొన్నారు.

## మిస్టేరియస్ సినిమా ను ప్రతి ఒక్కరు చూడాలి

తెలుగు వెలుగు ప్రతినిధి పి శ్రీనివాస్.



ఆమనగల్లు పట్టణానికి చెందిన ఉప్పు రాము ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా నిర్మించిన మిస్టేరియస్ సినిమాను ప్రతి ఒక్కరూ చూడాలని మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర టాకీస్ లో ప్రదర్శించిన సినిమాను వీక్షించి ఉప్పు రాము ను శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నేటి సమాజంలో కుటుంబాలు ఏరకంగా చిదిరం అవుతున్నాయని కళ్ళకు కట్టినట్లు చూపించారన్నారు. నేటి సమాజానికి కావాల్సిన ముఖ్యమైన చిత్రం చిన్న చిన్న డైరెక్టర్లు గొప్ప ఆలోచనతో సమాజంలో మార్పు తేవడానికి వారియొక్క శ్రమకు సమాజం ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో రేవల్లి రాజు, జంతుక శంకర్, నాగిళ్ళ జగన్, పూసల భాస్కర్,ప్రభు శంకర్, నాజర్, శ్రీను నాయక్, కోట రాములు, హిమానియాల్, ఉప్పు సురేష్, పాలధి శ్రీను, ప్రేమ్, రమేష్, ప్రవీణ్, కొర్ర

## తెలుగు వెలుగు న్యూస్ పత్రిక 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన పెద్దపల్లి మండల తాహశీల్దార్ రాజయ్య

తెలుగు వెలుగు న్యూస్ : జనవరి02 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)



పెద్దపల్లి మండల తాహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రోజు తాహశీల్దార్ రాజయ్య తెలుగు వెలుగు న్యూస్ పత్రిక 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలను చైతన్యం చేసే వార్తలు రాయాలని , వార్తలు పరిశోధనాత్మకంగా ఉండాలని ప్రభుత్వ పథకాలు ప్రజలకు అవగాహన అయ్యే విధంగా వార్తలు రాయాలని వార్తాపత్రికల వలన సమాజంలో మార్పు రావాలని అనేక విషయాలు పత్రికల ద్వారానే తెలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి సీనియర్ అసిస్టెంట్ రాజిరెడ్డి , విష్ణువర్ధన్ , తెలుగు వెలుగు న్యూస్ పత్రిక పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ బొబ్బిలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ భద్రత పై అవగాహన కార్యక్రమం

తెలుగు వెలుగు న్యూస్ కరీంనగర్ జనవరి 02



కరీంనగర్ లోని తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రోడ్డు భద్రత నివారణపై ప్రజలకు వాహనదారులకు పలు జాగ్రత్తలు ప్రమాదాల నివారణకు సూచనలు తెలియజేశారు. ప్రజలు ప్రమాదాల నివారణకు విధిగా హెల్మెట్ ధరించాలని మద్యం తాగి వాహనాలు నడపరాదని ప్రజలకు తెలిపారు. రాంగ్ రూట్లో వాహనాలు నడపరాదని మద్యం తాగి అతివేగంతో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వాయిస్ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు ప్రజలు పాల్గొన్నారు.

## పందుల కొట్టంతో ఇబ్బంది పడుతున్న నివాస ప్రాంతీయులు

తెలుగు వెలుగు న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్



మధిర శివాలయం దగ్గరలోని స్మశాన వాటిక దగ్గర నివాస ప్రాంతాలలో పందుల కొట్టం ఏర్పాటు చేయటం తీవ్రమైన ఇబ్బందిగా ఉందని నివాస ప్రాంతీయులు తెలియజేశారు. పందుల కొట్టంలోని పెంట, మురుగు నీటితో తీవ్రమైన దుర్వాసన, దోమలుతో నివసించలేకపోతున్నామని వాపోయారు. ఈ సమస్యలు తీవ్రమైన అంటు వ్యాధులు ప్రబలి, ఆరోగ్య సమస్యలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలియజేశారు. ఈ సమస్యను మధిర మున్సిపల్ కమిషనర్ గారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నారు.

# 'ఒకే శాఖ - ఒకే వేతన విధానం'-వరంగల్ ఉమ్మడి జిల్లా సదస్సులో ధ్వజమెత్తిన అర్చక జేఏసీ నేతలు

**తెలుగు వెలుగు న్యూస్ కోహెడ జనవరి 2:(కోహెడ ప్రసాదరావు)**

దేవాలయ వ్యవస్థకు మూలస్తంభాలైన అర్చక ఉద్యోగులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని, రాష్ట్రవ్యాప్తంగా ఒకే శాఖ – ఒకే వేతన విధానాన్ని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ డిమాండ్ చేసింది. శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లా అర్చక ఉద్యోగుల సదస్సు పాతర్లపాడు నరేష్ శర్మ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ విశిష్ట అతిథిగా, రాష్ట్ర కన్వీనర్ డివిఆర్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.జీవో 577 అమలులో అధికారుల నిర్లక్ష్యంసదస్సులో జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ అన్నారు. 2017లో ప్రభుత్వం విడుదల చేసిన జీవో 577 ప్రకారం 686 దేవాలయాల్లోని 5625 మంది అర్చక ఉద్యోగులకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా వేతనాలు అందాల్సి ఉందన్నారు. అయితే, నేటికీ కేవలం 3327 మందికి మాత్రమే వేతనాలు అందుతున్నాయని, మిగిలిన 2223 మందిని దేవాదాయ శాఖ అధికారులు అన్యాయంగా విస్మరించారని మండిపడ్డారు. ముఖ్యంగా 121 జీవోను సాకుగా చూపి 1500 మందికి పైగా అర్చకులకు అన్యాయం చేస్తున్నారని, ఆ జీవోను బేషరతుగా రద్దు చేయాలని ఆయన డిమాండ్



చేశారు.అధికారులకు రాజభోగం.. అర్చకులకు అర్ధాకలి..జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డివిఆర్ శర్మ మాట్లాడుతూ, దేవాదాయ శాఖలో నెలకొన్న అసమానతలను తీవ్రంగా ఎండగట్టారు. "కోట్లాది రూపాయల ఆదాయాన్ని సమకూరుస్తున్న అర్చకులకు కనీసం రూ.1500 వేతనం కూడా అందడం లేదు. కానీ, అదే ఆదాయం నుంచి 12 శాతం ఈ ఏ ఎఫ్ ద్వారా జీతాలు పొందుతున్న అధికారులు మాత్రం ట్రెజరీ వేతనాలు, పెన్షన్లు, హెల్త్ కార్డులతో అన్ని సౌకర్యాలు అనుభవిస్తున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. 60 శాతం మంది అర్చకులు నేటికీ కుటుంబాలను పోషించుకోలేని దుస్థితిలో ఉన్నారని, దీనికంతటికీ కారణం అధికారుల సౌలభ్యం కోసం గతంలో రూపొందించిన పాత చట్టాలేనని ఆయన విమర్శించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పదవ షెడ్యూల్ ప్రకారం నూతన దేవాదాయ చట్టాన్ని



రూపొందించాల్సిన అవసరం ఉందని నేతలు అభిప్రాయపడ్డారు. అధికారుల కోసమే కాకుండా, హిందూ ధర్మ పరిరక్షకులైన అర్చకుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని "ఒకే శాఖ – ఒకే వేతనం" సూత్రం ఆధారంగా చట్ట సవరణ చేయాలని వరంగల్ వేదికగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా తెలంగాణ రాష్ట్ర అర్చక సమాఖ్య అధ్యక్షులు గట్టు శ్రీనివాసాచార్యులు, రవీంద్రాచార్యులు, వెల్ఫేర్ బోర్డు సభ్యులు కృష్ణమాచారి, శ్రావణ కుమార చారి, నారాయణస్వామి, జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనంద్ శర్మ, ఉపాధ్యక్షులు టక్కరి సత్యం టిఎన్జీవోస్ నాయకులు ఆకుల రాజేందర్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ సిఐ కరుణాకర్ కు ఘన సన్మానం.

### సిఐ కరుణాకర్ కు ఉత్తమ సేవా పథకం రావడం పట్ల పట్టణ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం

**తెలుగు వెలుగు న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 02**

హుజురాబాద్ సిఐ కరుణాకర్ కు ఉత్తమ సేవా పథకం వచ్చిన సందర్భంగా సిఐ కరుణాకర్ కు ఘన సన్మానం చేసిన బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకులు. హుజురాబాద్ లో మంచి సేవలు, నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత, మహిళలు, పిల్లల రక్షణ, సైబర్ నేరాల నివారణ వంటి కీలక



అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి హుజురాబాద్ పట్టణంలో శాంతిభద్రలు నెలకొల్పేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తున్నారని గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం సిఐ కరుణాకర్ కు ఉత్తమ సేవా పథకం రావడం పట్ల హుజురాబాద్ ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, పట్టణ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బీసీ ఆజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, బీసీ జేఏసీ కన్వీనర్ సందెల వెంకన్న, మండల అధ్యక్షులు నడిగోటి రమేష్, ఉపాధ్యక్షులు కొలిపాక క్రాంతి కుమార్, హుజురాబాద్ 26 వార్డ్ కాంగ్రెస్ నాయకులు మంద బిక్షపతి (కె.ఆర్), ఎర్ర బజ్జ నారాయణ, పంజాల వెంకటేశ్వర్లు గౌడ్, రాజు, కందుకూరి భాస్కర్, తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొని సిఐ కరుణాకర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష

### పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశం

**తెలుగు వెలుగు న్యూస్ కోహెడ జనవరి 2:**

( కోహెడ ప్రసాదరావు)సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గం జరుగుతున్న అభివృద్ధి పనులపై శుక్రవారం జిల్లా కలెక్టర్ కె హైమావతి అధికారులతో సమీక్షించారు. నియోజకవర్గంలోని హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపైన ఆయా మండల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష సమావేశం ఆర్డీవో రామ్మూర్తి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య లతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కే హైమావతి మాట్లాడుతూ,నియోజకవర్గం లో పంచాయతీ రాజ్ శాఖల లో చేపడుతున్న ఏంజిఎన్ఆర్ఈజీఎస్ సీసీ రోడ్, బి టి రోడ్, హెల్త్ సబ్ సెంటర్, అంగన్వాడి టాయిలెట్స్, ప్రైమరీ హెల్త్ సెంటర్ రిపైర్, కాంపౌండ్ వాల్ నిర్మాణం, కింద సీసీ రోడ్స్, జీపి బిల్డింగ్, అంగన్వాడి సెంటర్స్, వివిధ రహదారుల నిర్మాణంలో ఉన్నవి పూర్తి చెయ్యాలని అలాగే పనులు మొదలు కానివి ప్రారంభించాలని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కాంట్రాక్టర్ లు




వేగంగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం కింద చేపట్టిన పి ఎచ్ సి ల మేజర్ మైనర్ రిపేర్లు వేగంగా పూర్తి చెయ్యాలని కోరారు.అర్ అండ్ బి శాఖ అధికారులు చేస్తున్న రోడ్ నిర్మాణాలు పూర్తి చెయ్యాలి. హుస్నాబాద్ నుండి కొత్తపల్లి నాలుగు వరసల రోడ్ నిర్మాణంలో ఎలక్ట్రిసిటీ స్తంభాలు, చెట్లు నరకడం తొలగించడం పనులు పలు శాఖల సమన్వయంతో పూర్తి చేసి రోడ్ నిర్మాణ పనులు మొదలవ్వాలి ఆదేశించారు.మున్సిపల్ లో జంక్షన్ డెవలప్మెంట్, ఎల్లమ్మచెరువు వెళ్ళేందుకు రోడ్ నిర్మాణం, అర్చులు, సుందరీకరణ పనులు ఇతరత్ర పనులు నిర్ణిత కాలం లో పూర్తి చేయాలని ఆదేశించారు.నేషనల్ హైవే సిద్ధిపేట-ఎల్కతుర్తి 85 శాతం రోడ్ పనులు పూర్తి చేశామని పందిళ్ళ టోల్ ప్లాజా నిర్మాణం, బస్వాపూర్



ఫారెస్ట్ క్లియరెన్స్ చేసుకుని రోడ్ నిర్మాణం, రోడ్ వెంబడి గల పలు విగ్రహాల తొలగింపుకు ఆయా గ్రామాల సర్పంచ్, సెక్రటరీ లను కలిసి అందరి సమక్షంలో రోడ్లపై నుండి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి.విద్యుత్ శాఖ ఆయా గ్రామంలో నిర్మాణంలో ఉన్న విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణం పూర్తి చెయ్యాలని తెలిపారు.గౌరవెల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీలో చేపడుతున్న మిషన్ భగీరథ పనులు నిర్ణిత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు.ఆయిల్ ఫామ్ సాగు గూర్చి ఇచ్చిన టార్గెట్ ను తప్పనిసరిగా పూర్తి చెయ్యాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించి ఆయిల్ ఫామ్ సాగు చేసేలా ప్రోత్సహించాలని తెలిపారు.

# శనివారం దివ్య భద్రాద్రిలో గోదావరి నది హారతి : జిల్లా కలెక్టర్

**తెలుగు వెలుగు న్యూస్ జనవరి 2 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

భద్రాచలంలో 03-01-2026 (పూర్ణిమ, శనివారం) నాడు సాయంత్రం 5:30 గంటల నుండి భద్రాచల క్షేత్రంలో గోదావరి నది హారతి కార్యక్రమం నిర్వహించబడుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, తెలిపారు.మన దేశంలో నదులు ప్రజల జీవనానికి ఆధారంగా నిలిచి, నాగరికత అభివృద్ధికి మూలాధారంగా పనిచేశాయి. తరతరాలుగా నదులు ప్రజల జీవన విధానం, సంస్కృతి మరియు పర్యావరణంతో ముడిపడి ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అటువంటి నదుల్లో దక్షిణ భారతదేశంలో ప్రవహించే ప్రధాన నది గోదావరి.చరిత్రాత్మకంగా మరియు సాంస్కృతికంగా విశిష్టత కలిగిన గోదావరి నది తీరప్రాంతాలు అనేక సంప్రదాయాలు, కథనాలకు కేంద్రంగా నిలిచాయి. భద్రాచలం ప్రాంతం కూడా గోదావరి నదితో విడదీయరాని అనుబంధాన్ని కలిగి ఉండి, కాలక్రమేణా ఒక ప్రముఖ సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందింది.ముక్కోటి ఏకాదశి సందర్భంగా



నిర్వహించిన "ఏరు ది రివర్ ఫెస్టివల్" లో భాగంగా గత శనివారం నుండి గోదావరి నదికి నది హారతి కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నది హారతి కార్యక్రమాన్ని ఇకనుండి ప్రతి వారం భద్రాచలంలో నిర్వహించనున్నట్లు పౌరుల అభిప్రాయం మేరకు 03.01.2026 రోజున మరియు వచ్చే ప్రతి శనివారం నిర్వహించాలని పేర్కొన్నారు.భద్రాచలం ప్రాంతంలో ప్రవహించే గోదావరి నది ఔన్నత్యాన్ని ప్రజలకు మరింతగా తెలియజేయడంతో పాటు, నది ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం మరియు పర్యావరణ పరిరక్షణకు ప్రజలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని, గోదావరి నది సంరక్షణ పట్ల అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# రెండవ అంగన్వాడి సెంటర్ లో ఏ ఎల్ ఎం సి నూతన కమిటీ

### ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ గుర్రాల స్వతంత్ర

**తెలుగు వెలుగు న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి02**

ఆకునూరు గ్రామంలో ఏ ఎల్ ఎం సి నూతన కార్యవర్గ కమిటీ నియమించారు. ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ గుర్రాల స్వతంత్ర మాట్లాడుతూ పిల్లలకి పౌష్టికాహారం పండ్లు గుడ్లు మాంసం చాపలు పాలకూర తదితర పౌష్టికాహారం పిల్లలకి ఇవ్వాలి నేటి బాలలే రేపటి పౌరులు అని తెలిపారు నూతన కమిటీ సభ్యులుగా ఎన్నికైన సభ్యులు చైర్ పర్సన్ గుర్రాల స్వతంత్ర, అంగన్వాడి టీచర్లు



రజిత, రమాదేవి, జెల్ల సుమ, రూబీన, ఎం రమ్య, పి స్వాతి, ఎండి తస్లీమా, జిల్ల అనూష, జెల్ల స్వరూప, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ నెంబర్ జిల్ల నాగరాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ముదిగుంట-మిట్టపల్లి రోడ్డు వెంబడి ముళ్ళ పొదల తొలగింపు,,

### ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెలుగులోకి తెచ్చిన తెలుగు వెలుగు న్యూస్,

**తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 2 :**

జాతీయ రహదారి 63 నుండి ముదిగుంట, మిట్టపల్లి, కాన్కూర్ గ్రామాలకు ఉన్నా ప్రధాన రహదారి ముళ్ళపూదలతో నిండి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని గతంలో తెలుగు వెలుగు న్యూస్ పత్రికలో వార్త ప్రచురించడం జరిగింది, మొన్న జరిగిన స్థానిక సంస్థల



ఎన్నికలలో ముదిగుంట గ్రామ సర్పంచిగా గెలిచిన ఆకుల రవికుమార్ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, గ్రామపంచాయతీ సిబ్బంది చేత రోడ్డు ఇరువైపులా ఉన్న మొక్కలను తొలగించారు, కార్యక్రమంలో ముదిగుంట గ్రామస్తులు పాల్గొన్నారు

# గోదావరిఖనిలోని 5వ ఇంక్లైన్ లో పారిశుధ్య కార్మికులకు స్వీట్లు పంపిణి చేసిన మద్దెల దినేష్

**తెలుగు వెలుగు న్యూస్ : జనవరి 02 ( పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి )**

నూతన సంవత్సరం సందర్భంగా 43వ (పాత 33వ) డివిజన్ లో పని చేస్తున్న సింగరేణి మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య సిబ్బందికి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్ బాక్స్ లు పంపిణి చేసిన ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్.అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు డివిజన్ లోని ప్రజలు బాగుండాలని వారి వారి పని విభాగలలో పనిచేస్తు ముందుకు సంగతున్నారని పేర్కొన్నారు.



# పోగొట్టుకున్న పర్సు అందజేత,,

### యువకుడిని అభినందించిన జైపూర్ సిఐ, ఎస్సై,,

**తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 2:**

జైపూర్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పై దొరికిన పర్స్ ను జైపూర్ మండల కేంద్రానికి చెందిన షారుక్ అనే యువకుడు జైపూర్ సిఐ కె. నవీన్ కుమార్, ఎస్సై జె. శ్రీధర్ ఆధ్వర్యంలో తిరిగి భీమారం మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన జాడీ తిరుపతి అనే వ్యక్తికి అందజేశారు, జైపూర్ సీఐ కె. నవీన్ కుమార్ మాట్లాడుతూ రోడ్డుపై దొరికిన పర్స్ ను జైపూర్ మండల కేంద్రానికి చెందిన షారుఖ్ అనే వ్యక్తి తిరిగి




పోగొట్టుకున్న వ్యక్తికి అందజేయడం చాలా గొప్ప విషయమని, కాబట్టి ప్రజలు ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు, ఈ కార్యక్రమంలో జైపూర్ ఎస్సై జె. శ్రీధర్ పాల్గొన్నారు

---

### నూతన సంవత్సర సందర్భంగా మాజీ సీఎంని కలిసిన మాజీ ఎమ్మెల్యే

**మేడ్చల్ మల్కాజిగిరి ,02 జనవరి , తెలుగు వెలుగు న్యూస్..**

నూతన సంవత్సర శుభ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.



### బయ్యారం గ్రామంలో నేడు విద్యుత్ సరఫరా అంతరాయం.

**పినపాక, జనవరి 2,తెలుగు వెలుగు న్యూస్.**

పినపాక మండలంలోని బయ్యారం గ్రామంలో నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. 11 కేవీ బయ్యారం1 ఫీడర్ పరిధిలో లైన్ మెయింటెనెన్స్ పనులు, చెట్ల కొమ్మల తొలగింపు చేపట్టనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఏఈ జి. వేణుగోపాల్ తెలిపారు. ఈ సమయంలో విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# సిపిఐ 100 ఏళ్ల ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయాలి

- డిండి సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కార్యవర్గ సమావేశం-కామ్రేడ్ బర్ధన్ కు నివాళులర్పించిన సిపిఐ నేతలు
- సిపిఐ సర్పంచ్,వార్డు మెంబర్లకు సన్మానం-పార్టీ నూతన సభ్యత్వం,సభ్యత్వ పునరుద్ధరణ చేపట్టాలి.
- సిపిఐ నల్లగొండ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి పిలుపు.





**తెలుగు వెలుగు న్యూస్ జనవరి 02: డిండి :-**
ఈనెల 18న,ఖమ్మం నగరంలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్ళ ముగింపు బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూము బుచ్చిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో మండల సహాయ కార్యదర్శి తిప్పర్తి విజేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో తూం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు అండ సిపిఐ జెండా, దున్నేవాడిదే భూమి అనే నినాదంతో లక్షలాది ఎకరాలు పేదలకు పంచిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని అన్నారు.సామ్రాజ్యవాద వ్యతిరేక భూస్వామ్య పెట్టుబడుదారు వర్గాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి నేటితో 101వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని,దేశంలో 100 సంవత్సరాల ఉద్యమ పార్టీగా సిపిఐ ఖ్యాతి పొందిందని అన్నారు.గ్రామాల్లో సిపిఐ గ్రామ శాఖల సమావేశాలను నిర్వహించి నూతన సభ్యత్వం,సభ్యత్వ పునరుద్ధరణ చేయాలని అన్నారు.ప్రజల్లోకి పార్టీ నాయకులు శాఖ సమావేశాల ద్వారా పార్టీ చరిత్రను ప్రజలకు తెలిసేలా కార్యకర్తలను చైతన్యం చేయాలని సూచించారు.అనంతరం సిపిఐ అగ్ర నేత,మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏ.బి.బర్ధన్ 10వ,వర్ధంతి సందర్భంగా కామ్రేడ్ బర్ధన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కామ్రేడ్ బర్ధన్ జీవితం స్ఫూర్తి దాయకమని ఆయన ఆశయాలకు పునరంకితమవ్వాలని పార్టీ శ్రేణులకు బుచ్చిరెడ్డి పిలుపునిచ్చారు.అనంతరం సిపిఐ తరుపున సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన సర్పంచ్ లను,వార్డు సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్, మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్,కార్యవర్గ సభ్యులు హనుమండ్ల కేశవులు,వంగాల జైపాల్ రెడ్డి,సోమిడి శ్రీనయ్య,నూనె వెంకటేశ్వర్లు,ఎనమల్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆస్తికి నష్టం కలిగించిన వారిపై కేసు నమోదు చేసిన జన్నారం పోలీస్ ఖానాపూర్ నియోజకవర్గం

**తెలుగు వెలుగు న్యూస్ జనవరి 02**
జన్నారం మండలంలో కలమడుగు గ్రామాల గోదావరి నది ఒడ్డు ప్రక్కన విద్యుత్ శాఖ వారు ఏర్పరిచిన కరెంటు స్తంభాలను ట్రాక్టర్ తో కూలగొట్టిన విషయంలో కలమడుగులోని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు స్థానిక పోలీస్ స్టేషన్ ఎ.ఎస్.ఐ రాథోడ్ ఉమేష్ కుమార్ తెలిపారు. తెలియజేయునది ఏమనగా, జన్నారం మండల విద్యుత్ అధికారి ఏ ఈ లచ్చన్న తెలిపిన వివరాల ప్రకారం (గురువారం) న ఉదయం సుమారు 8:00 గంటల సమయంలో మా లైన్మాన్ కె, వెంకటేశ్వర్లు తమ విధులలో భాగంగా కాలమడుగు విలేజిలో విధులు నిర్వహించుచుండగా, గోదావరి శివారు లో జంగిలి కొమురయ్య మరియు మెరుగు కొండయ్యల వ్యవసాయ భూములలో గల మూడు (3) విద్యుత్ పోల్స్ గుర్తుతెలియని వ్యక్తులచే విరగొట్టబడినట్లు గుర్తించడమైనది.ఈ విషయమై అక్కడికి వెళ్లి విచారించగా, అక్కడున్న రైతులు ఈ పని ఎలుకిసి మహేష్ ట్రాక్టర్ ద్వారా రాత్రి సమయంలో విద్యుత్ పోలన్ను గుద్దినట్లు తెలిపారు. అదేవిధంగా, ఆ ట్రాక్టర్ యజమాని జక్కుల మధు అని పేర్కొన్నారు. ఈ సంఘటన వల్ల సుమారు రూ.50,000/- వరకు ప్రభుత్వ విద్యుత్ ఆస్తికి నష్టం వాటిల్లినదేగాక, రైతులకు పంట కాలంలో తీవ్ర అంతరాయం మరియు అపర నష్టం కలిగినది.కావున, పై విషయమై సమగ్ర విచారణ జరిపి, ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించిన వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవలసిందిగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు వారి ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో విత్తిర్ శాఖకు నష్టం కలిగించిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఏఎస్ఐ రాథోడ్ ఉమేష్ కుమార్ తెలిపారు,

# సిపిఐ ప్రచార జాతను విజయవంతం చేయండి

**- సరెడ్డి పుల్లారెడ్డి.పినపాక,**
**జనవరి 2,తెలుగు వెలుగు న్యూస్.**



జనవరి 18వ తేదీన ఖమ్మంలో జరిగే సిపిఐ 100 సంవత్సరాల ముగింపు వేడుకలను విజయవంతం కోరుతూ ఈనెల 3 వ తేదీన చర్లలో ప్రారంభమైన ప్రచార జాత బూర్గంపాడు, అశ్వాపురం,మణుగూరు మీదుగా పినపాక 4వ తారీకున 4 గంటలకు చేరుకుంటుందని ప్రధాన రహదారి కూడల్లో మీటింగ్ ఏర్పాటు చేసుకొని, పినపాక నుండి కరకగూడెం,ఆళ్లపల్లి,గుండాల కు చేరుకుంటుందని,చర్ల నుండి ప్రారంభమైన ఈ ప్రచార జాతర విజయవంతం చేయాలని సిపిఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం రోజున ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలోముఖ్యఅతిథిగా సరెడ్డి పుల్లారెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా 5 లక్షల మందితో బహిరంగ సభ నిర్వహించనున్నామని, జనవరి 18వ తేదీన జరుగు బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పత్తిపాటి నాగేశ్వరరావు, గడ్డం మనోహర చారి, మండల కార్యదర్శి పద్మనాభ రాజు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి గడ్డం వెంకటాచారి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి తోగటి కుమార్, ఐలయ్య రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేతకాని బహిరంగ సభను విజయవంతం చేయాలి

**- దుర్గం ప్రేమ్ కుమార్.కరకగూడెం,**
**జనవరి 2,తెలుగు వెలుగు న్యూస్.**



జనవరి 18న వరంగల్లో జరిగే నేతకాని ప్రజల భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ పిలుపునిచ్చారు.కరకగూడెంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్‌లోని కేడీసీ గ్రౌండ్స్‌లో వేలాది మందితో ఈ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణలో మెజారిటీగా ఉన్న నేతకాని కులస్తులు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ ప్రయోజనాలు పొందలేకపోతున్నారని, ప్రభుత్వ ఉద్యోగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రూ.5,000 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ బహిరంగ సభలో నేతకాని ప్రజలంతా పెద్ద సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్, జిల్లా యూత్ లీడర్ గోగు సాయి, జిల్లా కార్యదర్శి దుర్గం సురేందర్, నియోజకవర్గ అధ్యక్షులు జాడి దినేష్, పినపాక మండలం అధ్యక్షులు గుమాస శంకర్, మండల అధ్యక్షులు జాడి రితీష్, మండల కార్యదర్శి వినయ్, మండల యూత్ లీడర్ దుర్గం సందీప్, జాడి ప్రకాష్, జిమ్మిడి యాదగిరి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్,ఫీజు రీయంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి:- ఏఐఎస్ఎఫ్

**తెలుగు వెలుగు న్యూస్ జనవరి 02 : డిండి :-**






నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల,జడ్పీ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సురికి వినయ్ కుమార్,వట్టెపు శివకుమార్ మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి విద్యార్థి సంస్థ ఏదైనా ఉందంటే అది కేవలం ఏఐఎస్ఎఫ్ మాత్రమేనని అన్నారు.భారతదేశానికి స్వాతంత్ర్యం రావాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు,పోరాటాలు చేస్తూ భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో ఎంతో ముఖ్యపాత్ర పోషించిందని అన్నారు.నేటికి,నాటికి భారతదేశంలోని విద్యార్థుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేస్తూ, ఎన్నో సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నటువంటి ఏకైక సంస్థ ఏఐఎస్ఎఫ్ అని అన్నారు.పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్,ఫీజురీయంబర్స్మెంట్ లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని,ప్రభుత్వ పాఠశాల,కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హర్షిత,హబీబా, అక్షర,అనూష,కార్తీక్,జీవన్, కావ్య,సింధు,మౌనిక,నికిల్, జశ్వంత్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటించాలి

- చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు
- సిద్దిపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ



**తెలుగు వెలుగు న్యూస్ కోహెడ జనవరి 2 : (కోహెడ ప్రసాదరావు)**
ప్రతి వాహనదారుడు తప్పకుండా రోడ్డు నిబంధనలు పాటించాలని సిద్ధిపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని పలు ప్రధాన కూడళ్ల వద్ద వాహనదారులకు రహదారి భద్రత నిబంధనల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ మాట్లాడుతూ నిబంధనలు పాటించకపోవడంతోనే అధిక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు.ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపే సమయంలో సీటు బెల్టు తప్పకుండా బిగించుకోవాలన్నారు. వాహనాలకు సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లను కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా సీటు బెట్టు ధరించి వాహనాలు నడుపుతున్న వారికి గులాబీ పువ్వులు ఇచ్చి అభినందనలు తెలిపారు. నిబంధనలు పాటించని వారికి జరిమానాలు విధించినట్లు తెలిపారు.ఈ మాసోత్సవల్లో ఏఎంవిఐ శ్రీకాంత్ రెడ్డి, ఏవో నజీర్, సిబ్బంది ఉన్నారు.

# రోడ్డు భద్రత నియమవాలి అవగాహన

**తెలుగు వెలుగు న్యూస్, చిన్న శంకరంపేట మండలం, జనవరి 2, మెదక్ జిల్లా:**



హెల్మెట్ లేకుండా వాహనాలు నడపరాదు అని స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ ద్విచక్ర వాహనదారులకు సూచించారు. శుక్రవారం చిన్న శంకరంపేట లో మెదక్ - చేగుంట ప్రధాన రహదారిపై వాహనలను తనిఖీ చేస్తుండగా హెల్మెట్ లేకుండా వెళ్తున్న ఇద్దరు ద్విచక్ర వాహనా చోదకులకు గులాబీ పువ్వులను అందించి రోడ్డు భద్రత నియమావళి పై అవగాహన కల్పించారు. అనంతరం హెల్మెట్ దరించనందుకు వారికి చలానాలను విధించాడు. ఆయన వెంట థాణా సిబ్బంది ఉన్నారు.

# అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్

**గన్ పార్క్ వద్ద ధర్నా..ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు**
**సభలో మాట్లాడనీయకుండా మైక్ కట్ చేస్తారా**
**స్పీకర్ తీరుపై హరీష్ రావు అసహనం**

హైదరాబాద్,జనవరి2: శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. సీఎం మాట్లాడిన తర్వాత సభలో మాట్లాడేందుకు, నిరసన తెలిపేందుకు అవకాశం ఇవ్వడం లేదని ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఆరోపించారు. సభలో ప్రభుత్వం పెట్టే బిల్లులపై చర్చకు దూరంగా ఉండాలని నిర్ణయించారు. ఎమ్మెల్యేల ప్రవేశద్వారం వద్ద వారు ఆందోళనకు దిగారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారంటూ నినాదాలు చేశారు. అనంతరం గన్‌పార్క్ వద్దకు వెళ్లి అక్కడ బైఠాయించి నిరసన తెలిపారు. సభలో సభ్యులకు సమాన హక్కులుంటాయని.. వాటిని స్పీకర్ కాపాడాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఏడు రోజుల సభ నిర్వహణపై బీఏసీలో చర్చకు రాలేదని చెప్పారు. సభలో చర్చించే అంశాలను 24 గంటల ముందు పంపాలని డిమాండ్ చేశారు. తాము అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం ఇవ్వడం లేదని ఆక్షేపించారు. నిరసనలు తెలిపేందుకు మైక్ ఇవ్వకపోవడం.. ప్రతిపక్షం గొంతు నొక్కడమేనన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో నిరసన తెలపడం ప్రతిపక్ష సభ్యుల హక్కు అని చెప్పారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ ఏకపక్ష వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అసెంబ్లీ నుంచి గన్‌పార్క్ వద్దకు కాలినకడన వచ్చిన ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టారు. స్పీకర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఇదేమి రాజ్యం.. దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం అంటూ నినాదాలు చేశారు. ఇది శాసనసభనా? గాంధీ భవనా అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అంతకుముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో మూసీ సుందరీకరణ అంశంపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని వ్యాఖ్యానించారు. దీనిపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. సీఎం వ్యాఖ్యలపై చర్చించేందుకు సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. కానీ అందుకు స్పీకర్ నిరాకరించడంతో బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు.

# మూసీ ప్రణాళికపై స్పష్టత ఏదీ

**వ్యయంపైనా గందరగోళ వ్యాఖ్యలు**
**నిర్వాసితులకు అన్యాయం చేస్తే అడ్డుపడతాం**
**బుల్‌డోజర్లను అడ్డుకుంటామన్న హరీష్ రావు**




హైదరాబాద్,జనవరి2: మూసీ ప్రక్షాళనకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనకు డబ్బులు ఎక్కడి నుంచి తెస్తున్నారని అడిగారు. ఒకసారి లక్ష కోట్లు అన్నారని.. మరోసారి లక్షన్నర కోట్లు అన్నారని తెలిపారు. మూసీ సుందరీకరణకు ఒరిజినల్ వ్యయమెంత అని నిలదీశారు.రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ప్రశ్నోత్తరాల సమయంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. మూసీ సుందరీకరణ కోసం ఇప్పటివరకు ఎన్ని ఇండ్లు కూల్చివేశారని ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టులో భాగంగా నిర్వాసితులందరికీ ఇండ్లు ఇచ్చారా అని అడిగారు. ప్రాజెక్టు కోసం ఎంత ప్రైవేటు భూమిని సేకరిస్తున్నారని ప్రశ్నించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రూ.14.50 లక్షల చొప్పున నిర్వాసితులకు పరిహారం ఇవ్వాల్సి ఉంటుందని గుర్తుచేశారు. అలాగే 200 గజాల ఇంటి స్థలం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. మరి నిర్వాసితులకు కేసీఆర్ కట్టిన డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసీలోకి నీళ్లు తీసుకొస్తామని మంత్రి చెప్పారని హరీశ్‌రావు తెలిపారు. రెండున్నర టీఎంసీల గోదావరి జలాలను ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మల్లన్న సాగర్ నుంచి తీసుకొస్తున్నారా? లేదా గాలిలో నుంచా అని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు ఎంత ఖర్చు పెట్టాలని ప్రభుత్వం అనుకుంటుందో సమాధానం చెప్పాలన్నారు. మూసీలోకి మురుగునీరు రాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వంలో 30కి పైగా ఎస్టీపీలు నిర్మించామని, వికారాబాద్‌లో కూడా ఎస్టీపీలు నిర్మించామని తెలిపారు.

# తెలంగాణ ముఖ్యమంత్రి కి టీపీసీసీ అధ్యక్షులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రణవ్

**తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్ జనవరి 2**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. నూతన సంవత్సరం సందరరేగా హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వొడితల ప్రణవ్‌కు సీఎం ఎంతో ఆప్యాయంగా పలకరించి కుశల ప్రశ్నలు వేశారు. ఈ సందరరేగాహుజురాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన రాజకీయ, సామాజిక, అభివ ృద్ధి పరిస్థితులపై సీఎం రేవంత్ రెడ్డి సుదీరంగా ఆరా తీశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ప్రజల నుంచి వస్తున్న స్పందన, గత పాలనలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు, గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై సీఎం వివరాలు తెలుసుకున్నారు.




హుజురాబాద్ నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివ ృద్ధి, రహదారులు, తాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై వొడితల ప్రణవ్ ముఖ్యమంత్రికి వివరించారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల్లో నెలకొన్న ఆశాభావాన్ని సీఎం ద ృష్టికి తీసుకెళ్లారు.

ఈ సందరరేగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ అభివ ృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ పక్కన పెట్టబోమని, నియోజకవర్గ అభివ ృద్ధికి అవసరమైన నిధులు, సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి లోటు లేకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలతో నిత్యం మమేకమై వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

అలాగే కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు మరింత బలోపేతం చేయాలని, కార్యకర్తలకు అండగా నిలవాలని సీఎం రేవంత్ రెడ్డి వొడితల ప్రణవ్‌కు దిశానిర్దేశం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పని చేస్తే రాబోయే రోజుల్లో హుజురాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఖచ్చితంగా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను కూడా వొడితల ప్రణవ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా హుజురాబాద్ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, కార్యకర్తల ఉత్సాహం, రాబోయే రాజకీయ కార్యాచరణపై చర్చ జరిగింది. పార్టీ నాయకత్వం ఎల్లప్పుడూ తమకు అండగా ఉంటుందని పీసీసీ చీఫ్ భరోసా ఇచ్చారు.నూతన సంవత్సర ఆరంభంలోనే సీఎం, పీసీసీ చీఫ్‌లను కలిసి ఆశీర్వాదాలు తీసుకోవడం తనకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చిందని వొడితల ప్రణవ్ తెలిపారు.

హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లేందుకు క ృషి చేస్తానని ఈ సందరరేగా స్పష్టం చేశారు.

# కరీంనగర్‌లో టిసిఎన్జీవోస్ (కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్) జిల్లా సంఘం ఎన్నికలు ఏకగ్రీవం.

**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 2**

కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న కరీంనగర్ జిల్లా టిసిఎన్జీవోస్ (కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్) ఉద్యోగుల సంఘం ఎన్నికలు స్థానిక టీఎన్జీవోల సంఘం భవనంలో ఏకగ్రీవంగా నిర్వహించబడ్డాయి.

ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా టీఎన్జీవోల సంఘం కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి బాధ్యతలు నిర్వర్తించగా, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ప్రజాస్వామ్యబద్ధంగా, ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా ప్రశాంతంగా పూర్తయ్యింది. ఈ సందరరేగా సంఘం అధ్యక్షులుగా - సర్దార్ ప్రీత్ పాల్ సింగ్,కార్యదర్శిగా - సల్వాజి తిరుమల్ రావు,



సహాధ్యక్షులుగా - రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ, కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సమస్యలను టీఎన్జీవోల సంఘం ద్వారా ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లడం, ఉద్యోగ భద్రత, పదోన్నతులు, పని పరిస్థితుల మెరుగుదల కోసం నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి , కేంద్ర సంఘం నాయకులు సర్దార్ హర్మీందర్ సింగ్, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు జలాలొద్దీన్ అక్బర్ హాజరై నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్ నాయకులు మనోజ్, కావ్య, సాజిద్, రఫీకా, వనజ, రమ్య, తహసీన్ తదితరులు పాల్గొన్నారు. ఎన్నికలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కార్పోరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి

**- కాంగ్రెస్ ప్రభుత్వ చేతగాని పాలనను ప్రజల్లోకి తీసుకువేళ్లాలి**
**- రామగుండంలో డైవర్షన్ పాలిటిక్స్**
**- కార్పొరేషన్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి**
**- దిశానిర్దేశం చేసిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 02:**

రాబోవు మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి... కాంగ్రెస్ ప్రభుత్వ చేతగాని పరిపాలనాను ప్రజల్లోకి తీసుకువేళ్లాలని రామగుండం కార్పోరేషన్ పై గులాబీ జెండా ఎగురాలని, గులాబీ సైనికులు గెలుపే లక్ష్యంగా పని చేయాలని బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ దిశానిర్దేశం చేశారు. శుక్రవారం 8 కాలనిలో బీ.ఆర్.ఎస్ పార్టీ సమావేశం లో ఆయన మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతగాని పాలనను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు గులాబీ సైనికులు సిద్ధం కావాలని, త్వరలో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పిలుపునిచ్చారు. అబద్ధపు హామీలకు రెండేళ్లు రేవంత్ సర్కార్ చేతగాని పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు నాడు జాతీయ సంఘాలు



పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను తొలి సీఎం కేసీఆర్ పట్టుబట్టి కారుణ్య నియామకం ద్వారా మళ్లీ అమలు చేయించి సింగరేణి సంస్థకు పురుడు పోశాడని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం కారుణ్య నియామకాలను రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు. అమలు కానీ ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి విధ్వంస పాలనతో రెండేళ్లు గడిపిందని, ఈ రెండేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. రామగుండంలో ఈ రెండేళ్లలో జరిగిన అభివ ృద్ధి ఏమిటో చెప్పుకోలేని స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు. రామగుండం కార్పొరేషన్ కు త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీకి అనుకూలమైన ఓట్లను చీల్చేందుకు అధికారం అడ్డుపెట్టుకొని కుట్రలు చేస్తున్నారని, ఈ కుట్రలను తిప్పికొట్టేందుకు కార్యకర్తలు బాధ్యత తీసుకొని ప్రజల్లోకి వెళ్లి వివరించాలని సూచించారు. ఈనెల 10వ తేదీన మరొకసారి సమావేశమై ఎన్నికల్లో విజయం లక్ష్యంగా ముందుకు వెళ్లే విధానాలపై కార్యచరణ ప్రకటిస్తామని అన్నారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి, ఇక్కడ రెండేళ్లుగా సాగుతున్న విధ్వంస పాలనకు చరమగీతం పాడాలన్నారు. అధికార బలం, ధన బలంతో ఓట్లను కొనేందుకు ప్రయత్నాలు చేస్తారని, ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, ఈ విషయంలో కార్యకర్తలు సైనికుల పనిచేసి రామగుండం కార్పొరేషన్ లో గులాబీ జెండా ఎగిరేల కష్టపడి పనిచేయాలన్నారు. వారి వైఫల్యాలే మన విజయానికి బాట వేస్తాయని భరోసాగా చెప్పారు. 8వ కాలనీ బీ.ఆర్.ఎస్ ?పార్టీ పట్టణ అధ్యక్షుడు మేడి సదానందం అధ్యక్షతనా జరిగిన సమావేశంలో మాజీ కార్పొరేటర్లు మందల కిషన్ రెడ్డి, కొంద్ర స్టాలిన్ గౌడ్, బాదే అంజలి దేవి, నాయకులు పులి రాకేష్, గూడెల్లి రామచందర్, నారాయణదాసు మారుతి ముత్యాల గౌడ్, కుమార్ నాయక్, ముక్కెర మొగిలి, దాసరి రాజమౌళి, బాలరాజు, సుజాత, స్వరూప, రోజా, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆటవిక సంరక్షణపై శంషా రెడ్డి పల్లి తండాలో అవగాహన సదస్సును నిర్వహించిన అటవీశాఖ సిబ్బంది

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 2**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంఅటవీ సంరక్షణపై శంషా రెడ్డి పల్లి తండాలో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందరరేగా ఆటో విశాఖ సిబ్బంది మాట్లాడుతూ అటవీ సంపదను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని, అడవులను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తప్పవని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు. శుక్రవారం శంషా రెడ్డి పల్లి తండాలో అటవీ చట్టాలపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



?అడవికి నిప్పు పెట్టడం నేరం అని అటవీ ప్రాంతాల్లో ఉద్దేశపూర్వకంగా మంటలు పెట్టడం వల్ల వన్యప్రాణులకు, పర్యావరణానికి జరిగే నష్టాన్ని వివరించారు. అటవీ జంతువులను వేటాడటం చట్టరీత్యా నేరమని, అటువంటి పనులకు పాల్పడితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. అటవీ భూములను ఆక్రమించడం శిక్షార్హమని, అటవీ రక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గణేష్, ఫారెస్ట్ సెక్షన్ అధికారి శ్రీనివాస్, బీట్ అధికారి భరత్ గ్రామస్తులు పాల్గొన్నారు. అటవీ రక్షణలో తాము ఎప్పుడూ ముందుంటామని ఈ సందరరేగా గ్రామస్తులు తేలిపారు

# విధ్వంసమైన వరంగల్ మహానగర పునర్నిర్మాణం వేగవంతం చేయండి

**– ఆచార్య కూరపాటి వెంకటనారాయణ,తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల వేదిక చైర్మన్**

**తెలుగు వెలుగు –హనుమకొండ:**



విధ్వంసమైన వరంగల్ మహానగర పునర్నిర్మాణం వేగవంతం చేయాలని రాష్ట్ర ఉద్యమకారుల వేదిక చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకటనారాయణ అన్నారు. నూతన సంవత్సరం సందరరేగా హన్మకొండ, బాలసముద్రంలో తన స్వగ ృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో తెలంగాణ రాష్ట్ర జిల్లాల పునర్విభజన ఒక ప్రహసనంగా మారిందనీ . జనాభా ప్రాతిపదిక గాని , వైశాల్యం, వనరుల లభ్యత ,
అభివ ృద్ధి సామర్థ్యం లాంటి అంశాలను పరిగణలోకి తీసుకోకుండా కేవలం చౌకబారు రాజకీయ ప్రకటనలతో ప్రజలను ప్రలోభ పెట్టే ఎత్తుగడలతో వరంగల్ ఉమ్మడి జిల్లాను ఆరు ముక్కలు చేసి ప్రాంత అభివ ృద్ధిని అడ్డుకుని కాకతీయ చరిత్రను విధ్వంసం చేయడానికి పూనుకున్నారని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర వేదిక చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ గత పాలకులపై ధ్వజమెత్తారు. ప్రస్తుత పాలకులు ఈ నగర పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఈరోజు ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ తన స్వగ ృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు డాక్టర్ సంగని మల్లేశ్వర్, సాయిని నరేందర్, డాక్టర్ చందా మల్లయ్య, డాక్టర్ నల్లాని శ్రీనివాస్,మెరుగు బాబు యాదవ్, డాక్టర్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ శేరిలఅంగన్వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు అన్నప్రాసనల కార్యక్రమాన్ని నిర్వహించిన

**– అంగన్వాడి ఉపాధ్యాయురాలు దేవలత లక్ష్మి**



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధిజనవరి 2–**

మెదక్ జిల్లావెల్దుర్తి మండలంలోని నూతనంగా ఏర్పాటు అయిన గ్రామపంచాయతీ లో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో శుక్రవారం అంగన్వాడి ఉపాధ్యాయురాలు దేవలత, లక్ష్మి ల ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు అన్నప్రాసనలు, అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచి బంజే లావణ్య రవి ఉప సర్పంచ్ బత్తుల నవీన్ పాల్గొని గర్భిణీ బాలింతలకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు. అంగన్వాడి కేంద్రంలో అందజేసే పాలు గుడ్లు ఆకుకూరల ఒకపూట భోజనం చేసి ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచనలు తెలియజేశారు. క్రమం తప్పకుండా ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ సబ్ సెంటర్లో అందజేసి ఐరన్ మాత్రమే వేసుకోవాలని గర్భిణులకు తెలియజేశారు అదనపు ఆహారాన్ని తీసుకొని పండంటి బిడ్డకు జన్మని ఇవ్వాలని బాల్యం తలను కోరుతున్నామని వారు తెలిపారు. పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలనే తాగించాలన్నారు. ఆరు నెలల అనంతరం అనుబంధాహారాన్ని అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అనిత గ్రామ పెద్దలు బంజే రాములు వార్డు సభ్యులు సినింగి లింగం బండ నాగరాజు తో పాటు మరికొంతమంది ఉన్నారు.

# పెనుబల్లి మండలం గణేష్ పాడు గ్రామ శివారు లోని కాలువలో బోల్తా పడిన స్కూల్ బస్



ప్రమాద సమయంలో బస్సులు 107 మంది విద్యార్థులు..20 మంది విద్యార్థులకు గాయాలు..స్థానిక ఆసుపత్రులకు తరలింపు..వేంసూరు మండలం మొద్దులగూడెం గ్రామంలోని శ్రీ వివేకానంద పాఠశాలకు చెందిన బస్..పరిమితికి మించి విద్యార్థులతో వెళుతుండగా అదుపుతప్పి కాలువలో పడిన బస్..కాలువలో నీళ్ళు లేకపోవటం తో తప్పిన పెను ప్రమాదం..డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడని తెలుపుతున్న విద్యార్థులు.

# ఈకేవైసీ నమోదు చేసుకోని 77వేలమంది అయినా ప్రతినెలా బియ్యం సరఫరా

రేషన్ కార్డుల్లో పేర్లు ఉన్నా..కొందరు మాత్రం ఎక్కడున్నారో తెలియడం లేదు. అయినా వారిపేరు మీద నెలనెలా రేషన్ సరఫరా జరిగిపోతోంది. ప్రభుత్వం కిలో బియ్యానికి రూ.46 వెచ్చిస్తోంది. ఈ లెక్కన జిల్లాలో ఈకేవైసీ పెండింగ్‌లో ఉన్న సభ్యులకు ప్రతినెలా రూ.1.64కోట్ల విలువైన బియ్యం సరఫరా చేస్తున్నారు. ఏడాదికి ఈ లెక్క రూ.20 కోట్లకు చేరుతోంది. కాకినాడ జిల్లాలో కార్డుదారులకు ప్రతినెలా 9,300 టన్నుల బియ్యం సరఫరా చేస్తున్నారు. వీరిలో ఈకేవైసీ చేసుకోని 77వేల మందికి 385 టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఇదంతా పక్కదారి పట్టినట్లే.. ఇలా ఏడాదికి 4,620 టన్నుల బియ్యం అక్రమార్కుల పాలవుతోందని గుర్తిచారు. రేషన్‌కార్డుదారులు శాశ్వతంగా ఇతర రాష్ట్రాలకు వలసవెళ్లినా, కుటుంబ సభ్యులు మరణించినా, ఇతర దేశాలకు వెళ్లిన వారికి యథావిధిగా ప్రభుత్వం ప్రతినెలా రేషన్ బియ్యం విడుదల చేస్తోంది. ఈ విధానంతో పెద్ద ఎత్తున సరకు పక్కదారి పడుతోందని, దీని అడ్డుకట్టకు కార్డులోని ప్రతి సభ్యుడు విధిగా ఈకేవైసీ నమోదు చేసుకోవాలని కేంద్రం ఆదేశించింది. గత కొన్ని నెలలుగా జిల్లాలో ఈ పక్రియను ప్రారంభించారు. ఇప్పటికీ 77 వేల మంది ఈకేవైసీ పెండింగ్‌లో ఉంది. వీరు ఎక్కడున్నారనే వివరాలు తెలియడం లేదు. అయినా కార్డులోని అందరికీ ప్రతీనెలా రేషన్ పంపిణీ మాత్రం జరుగుతోంది.రేషన్‌కార్డుల్లోని సభ్యుల ఈకేవైసీకి 2025, నవంబరు 30 వరకు గడువు ఇచ్చారు. అందరూ డీలరు, గ్రామ,వార్డు సచివాలయాల్లో తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకో వాలని సూచించారు. గడువులోగా ఈ పక్రియ పూర్తి చేసుకోకపోతే కార్డుల్లో వారి పేర్లు తొలగిస్తామని ప్రభుత్వం ఆదేశించింది. అయినా వీరంతా ఇప్పటి వరకు పట్టించుకోలేదు. ఫలితంగా ప్రతినెలా రూ.కోట్ల విలువైన బియ్యాన్ని అక్రమార్కులు భోంచేస్తున్నారు. అలాగే వరుసగా ఆరు నెలలు రేషన్ తీసుకోక పోయినా కార్డు రద్దుకు మార్గదర్శకాలు జారీ చేసింది. జిల్లాలో ప్రతినెలా 10 శాతం కార్డుదారులు సరకులు తీసుకోవడం లేదు. వీటిని ప్రభుత్వ గణాంకాలు రుజువు చేస్తున్నాయి. దీంతోనిజమైన లబ్దిదారులు ఉంటే.. ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకునేలా అధికారులు దృష్టిసారించాల్సి ఉంది.

# ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థ ఢిల్లీ "ఎయిమ్స్"లో..ఎం సి హెచ్ సీటు సాధించనున్న హుజురాబాద్ విద్యార్థి డా. సిరంశెట్టి సాయి ప్రీతం

– ఇని–సెట్ లో జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన డా. సాయిప్రీతం



**తెలుగు వెలుగు హుజురాబాద్, జనవరి 2**
హుజురాబాద్ పట్టణానికి చెందిన డా. సాయిప్రీతం ఢిల్లీలో ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ఆలిండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) లో పిజి సీటు (ఎంసిహెచ్ యూరాలజీ) సాధించనున్నాడు. స్థానిక పట్టణానికి చెందిన విశ్రాంత ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిరంశెట్టి వీరయ్య కుమారుడైన పిల్లల వైద్య నిపుణుడు డా. సి భాస్కర్ – మాధవి దంపతుల కుమారుడే డా. సాయి ప్రీతమ్. సాయిప్రీతం ఎంబిబిఎస్, పీజీలో ఎమ్మెస్ జనరల్ సర్జరీ కూడా ఎయిమ్స్ లోనే పూర్తి చేయడం గమనార్హం. తాజాగా జాతీయ స్థాయిలో జరిగిన ఇని–సెట్ (ఇన్స్టిట్యూట్ ఆఫ్ నేషనల్ ఇంపార్టెన్స్ కంబైన్డ్ ఎంట్రన్స్ టెస్ట్) రాసిన సాయి ప్రీతమ్ ఎం సీహెచ్ యూరాలజీ విభాగంలో మొదటి ర్యాంకు సాధించడం విశేషం. వైద్య రంగంలో ఎం సి హెచ్ అనేది ప్రతిష్టాత్మకమైన అత్యున్నత పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సు. ఈ కోర్సు పూర్తి చేసిన వైద్యులు సర్జికల్ విభాగాల్లో నిపుణులుగా, పరిశోధనాత్మక వైద్యులుగా ఉంటారు. దేశంలోనే అత్యున్నత విద్యాసంస్థలో ప్రతిష్మాకమైన కోర్సులో సీటు సాధించనున్న హుజురాబాద్ వైద్య విద్యార్థి డా. సాయి ప్రీతమ్ ను అందరూ అభినందిస్తున్నారు.

# ప్రయాణం చేసేటప్పుడు సీట్ బెల్ట్ విధిగా ధరించాలి

– ప్రాణాల రక్షణకు ఇదే ప్రధాన భద్రతా సాధనం –
హుజురాబాద్ ఎంవీఐ కంచి వేణు





**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ జనవరి 2**
జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా హుజురాబాద్ పట్టణ పరిధిలోని పరకాల రోడ్డు క్రాస్ వద్ద సీట్ బెల్ట్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు ఆధ్వర్యంలో నిర్వహించగా, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎంవీఐ కంచి వేణు మాట్లాడుతూ ప్రయాణ సమయంలో సీట్ బెల్ట్ ధరించడం ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా మారాలని సూచించారు. సీట్ బెల్ట్ అనేది చిన్న విషయం కాదని, ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడే అత్యంత కీలకమైన భద్రతా సాధనమని వివరించారు. వాహనాన్ని నడిపే డ్రైవర్‌తో పాటు ముందు సీటు, వెనుక సీటులో కూర్చున్న ప్రయాణీకులు అందరూ తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని స్పష్టం చేశారు.
ప్రమాదం జరిగినప్పుడు సీట్ బెల్ట్ లేకపోతే వాహనం నుంచి బయటకు విసిరివేయబడే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, ఇదే అనేక మరణాలకు ప్రధాన కారణంగా మారుతుందని తెలిపారు. సీట్ బెల్ట్ ధరించడం వల్ల వాహనం లోపలి భాగాలను ఢీకొనకుండా, పక్కకు విసిరివేయబడకుండా కాపాడుతుందని, తీవ్రమైన గాయాల ప్రమాదాన్ని సగానికి పైగా తగ్గిస్తుందని వివరించారు. గణాంకాల ప్రకారం సీట్ బెల్ట్ ధరించిన వారు, ధరించని వారితో పోలిస్తే 45 నుంచి 60 శాతం వరకు ఎక్కువ భద్రతలో ఉంటారని తెలిపారు.
భారతదేశంలో మోటారు వాహన చట్టాల ప్రకారం సీట్ బెల్ట్ ధరించడం చట్టపరంగా తప్పనిసరి అని, దీనిని ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించబడతాయని హెచ్చరించారు. ముఖ్యంగా వెనుక సీటులో కూర్చున్న వారు సీట్ బెల్ట్ అవసరం లేదని భావించడం పూర్తిగా తప్పని, ప్రమాదాల సమయంలో వెనుక సీటులో ఉన్నవారికి కూడా ప్రాణహాని ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో వెనుక సీటు ప్రయాణికుల కోసం కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయని గుర్తు చేశారు.
సీట్ బెల్ట్ నిబంధనలు కేవలం వ్యక్తిగత వాహనాలకు మాత్రమే కాకుండా, క్యాబ్స్, టాక్సీలు, అద్దె వాహనాల్లో ప్రయాణించే వారికీ వర్తిస్తాయని స్పష్టం చేశారు. ఎంత చిన్న ప్రయాణమైనా, ఎంత దగ్గరి దూరమైనా ప్రతి సారి సీట్ బెల్ట్ ధరించాలనే అలవాటు చేసుకోవాలని సూచించారు.
పిల్లలకు చిన్న వయసు నుంచే సీట్ బెల్ట్ అలవాటు చేయాలని, అవసరమైతే బూస్టర్ సీట్లు తప్పనిసరిగా ఉపయోగించాలని తెలిపారు. వాహనాల్లో ఉండే సీట్ బెల్ట్ అలారాలు, నిబంధనలు ప్రజలను ఇబ్బంది పెట్టేందుకు కాదని, పూర్తిగా వారి భద్రత కోసమేనని చెప్పారు. వాటిని నిర్లక్ష్యం చేయకుండా పాటించాలన్నారు.
సీట్ బెల్ట్ ఎయిర్‌బ్యాగ్‌లతో కలిసి పనిచేసే ముఖ్యమైన భద్రతా వ్యవస్థ అని, ఎయిర్‌బ్యాగ్‌లు ద్వితీయ రక్షణ కాగా, సీట్ బెల్ట్ ప్రాథమిక రక్షణ వ్యవస్థగా పనిచేస్తుందని తెలిపారు. రెండూ కలిసే పూర్తి స్థాయి భద్రతను అందిస్తాయని వివరించారు.
సంక్షిప్తంగా చెప్పాలంటే, సీట్ బెల్ట్ చిన్నదిగా కనిపించినా, ప్రతి ప్రయాణంలో ప్రాణాలను కాపాడే అత్యంత ముఖ్యమైన భద్రతా సాధనమని ఎంవీఐ కంచి వేణు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నియమాలు పాటించడం ద్వారానే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.
ఈ అవగాహన కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ నాగరాజు, హెూంగార్డ్ బుర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు కాలేజీ బస్సు బోల్తా.. 60 మంది విద్యార్థులకు గాయాలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట వద్ద రోడ్డు ప్రమాదం మణుగూరు నుంచి పాల్వంచ వెళ్తుండగా ప్రమాదవశాత్తు బోల్తా పడిన స్కూల్ బస్సు బస్సు క్యాబిన్ లో ఇరుక్కుపోయిన విద్యార్థులను బయటకు తీసి ఆసుపత్రికి తరలింపు గాయపడ్డ వారిలో ఇద్దరి పరిస్థితి విషమం అతివేగమే ప్రమాదానికి కారణంగా భావిస్తున్న పోలీసులు కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రుల డిమాండ్

# విద్యా సంస్థల పక్కనే మద్యం మాఫియా ..?

**– జమ్మికుంటలో విద్యార్థుల భద్రతను బలి చేస్తున్న క ృష? వైన్ షాప్**
**– తక్షణమే తరలించకపోతే రోడ్లెక్కుతాం –**
**– బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు హెచ్చరిక**



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 2**
జమ్మికుంట పట్టణంలో చదువు, సంస్క ృతి, భద్రత అనే మాటలకు అర్థమే లేకుండా చేస్తున్న క ృష? వైన్ షాప్‌ను వెంటనే అక్కడి నుంచి తరలించాలని బీజేపీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు తీవ్ర స్వరంతో డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడేలా, మహిళల గౌరవాన్ని తాకట్టు పెట్టేలా, దేవాలయాల పవిత్రతను మట్టిలో కలిపేలా ఈ వైన్ షాప్ కొనసాగుతుండటం పాలకుల వైఫల్యానికి ప్రత్యక్ష నిదర్శనమని మండిపడ్డారు.
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు కేవలం 90 మీటర్ల దూరంలోనే మద్యం దుకాణం కొనసాగుతుండగా, కాకతీయ పాఠశాల ప్రధాన గేటుకు కేవలం 50 మీటర్ల దూరంలో వైన్ షాప్ ఏర్పాటు చేయడం ఎంతటి అఘాయిత్యమో పాలకులు, అధికారులు ఆలోచించారా అని ప్రశ్నించారు. రోజూ పుస్తకాలు చేతబట్టి కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, విద్యార్థినులు మద్యం మత్తులో ఊగిపోయే తాగుబోతుల మధ్య భయభ్రాంతులతో నడవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.
ప్రత్యేకంగా బాలికలపై జరుగుతున్న అసభ్య వ్యాఖ్యలు, వెక్కిరింపులు, అడ్డుకోవడం వంటి ఘటనలు రోజురోజుకీ పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చదువు చెప్పాల్సిన ప్రాంతం మద్యం మత్తు అడ్డాగా మారితే భవిష్యత్తు ఎలా ఉంటుందని ప్రశ్నించారు. యువత చెడు అలవాట్లకు బానిసలవ్వడానికి ఇదే ప్రధాన కారణంగా మారుతుందని హెచ్చరించారు.
ఈ వైన్ షాప్ ప్రభావం విద్యార్థుల వరకే కాకుండా గీతామందిర్, కన్యకాపరమేశ్వరి ఆలయాలకు వెళ్లే మహిళా భక్తులపై కూడా తీవ్రంగా పడుతోందన్నారు. భక్తిశ్రద్ధతో ఆలయాలకు వెళ్లే మహిళలు తాగుబోతుల చూపులు, వ్యాఖ్యలతో అవమానాలకు గురవుతుండటం సమాజం తలదించుకునే పరిస్థితిగా మారిందన్నారు. ఇది మతపరమైన పవిత్రతపై నేరుగా దాడి చేసినట్లేనని అన్నారు.
ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యా సంస్థలు, దేవాలయాలు, జనావాసాలకు సమీపంలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడం నిషేధమని స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నా, అవన్నీ తుంగలో తొక్కి ఈ వైన్ షాప్ కొనసాగుతుండటం వెనుక ఎవరి ఆశీర్వాదాలున్నాయో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యమా..? లేక మద్యం మాఫియాకు వత్తాసా..?, అని తీవ్రంగా ప్రశ్నించారు.
ఈ అంశంపై బీజేపీ జమ్మికుంట పట్టణ కమిటీ తరఫున ఎక్సైజ్ సీఐకి వినతి పత్రం ఇచ్చామని తెలిపారు. అయితే ఇక వినతులు, హెచ్చరికలతో సరిపెట్టుకోబోమని స్పష్టం చేశారు. తక్షణమే క ృష? వైన్ షాప్‌ను రాష్ట్ర రహదారి పక్కన, జనావాసాలకు దూరంగా తరలించకపోతే, విద్యార్థులు, మహిళలు, భక్తులతో కలిసి బీజేపీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఘాటుగా హెచ్చరించారు. అవసరమైతే రోడ్లపై కూర్చుని పోరాటం చేస్తామని ప్రకటించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, దొంతుల రాజ్ కుమార్, రాజేష్ ఠాకుర్, కైలాసకోటి గణేష్, దాసరి రవిందర్, యాంసాని సమ్మయ్య, అప్పాల రవిందర్, కొండపర్తి ప్రవీణ్, మురికి మహేష్, ఇటుకాల స్వరూప, నిరుపమా రాణి, బచ్చు శివన్న, కొండ్లె నగేష్, దొడ్డే వేణుగోపాల్, మెరుపురి రాజు, ఉడుగుల మహేందర్, పొనగంటి రవి, తూడి రవిచందర్, ఆవాంచ వెంకటేష్, ఆకుల పోచయ్య, తిరుపతి, సిరియాల విజయ్ తదితరులు పాల్గొని ఉద్యమానికి పూర్తి మద్దతు ప్రకటించారు.

# ప్రపంచంలోనే నంబర్ 1.. సుప్రీంకోర్టు రికార్డు!



భారత సుప్రీంకోర్టు 2025లో సరికొత్త చరిత్ర స ృష్టించింది. గత ఏడాది దేశ అత్యున్నత న్యాయస్థానం మొత్తం 75,280 కొత్త కేసులను స్వీకరించగా, అందులో 65,403 (87%) కేసులను పరిష్కరించి రికార్డు నెలకొల్పింది.అమెరికా, బ్రిటన్ దేశాల సుప్రీంకోర్టుల కంటే ఇది ఎంతో మెరుగైన ఫలితం. నవంబర్ 2024లో బాధ్యతలు చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి (CJI) జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలో ఈ వేగం పుంజుకుంది.

# మానకొండూరు తహసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన జాగృతి నిర్వాహకులు.



**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి2**
తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల భూమి కేటాయించాలని, ఉద్యమకారులతో కలిసి తెలంగాణ జాగ ృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్, ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు కనకం కుమారస్వామి లతో మానకొండూర్ మండల తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.
జాగ ృతి జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ మాట్లాడుతూ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం 250 గజాల భూమి ఇస్తానని హామీ ఇచ్చిందని ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల దాటిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీని ఇప్పటికీ నెరవేర్చలేదు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఆదిశగా చర్యలు తీసుకొని ఉద్యమకారులను ఆదుకోవాలని వారు మానకొండూర్ తహసీల్దార్ కు ఇచ్చిన వినతిపత్రం లో కోరారు. జాగ ృతి అధ్యక్షురాలు కవిత జాల గుట్టలో ఉన్న ఐదు ఎకరాల భూమి ఉద్యమకారుల కాలనీ అని కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిందనీ,కవిత ప్రభుత్వాన్ని కోరిన విధంగా ఉద్యమకారులకు ప్రభుత్వమే పట్టాలు ఇచ్చి ఇల్లు కట్టించి ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి పై అధికారులకు తెలియపరుస్తానని ఇక మేరకు హామి ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో జాగ ృతి జిల్లా మహిళ విభాగం నాయకురాలు అక్కం శివరాణి, ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, బాసవేణి రాజేందర్, యువజన నాయకుడు హుస్నాబాద్ రాజ్ కుమార్, మహిళ నాయకురాలు పోతల రూప, ఉద్యమ నాయకురాలు ఐయిల్ల ప్రసన్న, కొమ్మిడి తిరుమల, కరుపాల ను

# తెలంగాణ రైజింగ్ - 2047 విద్యారంగంపై డిటిఎఫ్ విద్యా సదస్సు




**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట జనవరి 2**
హుజురాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ – 2047 విద్యారంగంపై డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి విద్యా సదస్సుకు సంబంధించిన కరపత్రం, ఆహ్వాన పత్రాన్ని డిటిఎఫ్ ఇల్లందకుంట మండల అధ్యక్షులు సార్ల సంపత్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ వేణు ఆధ్వర్యంలో గురువారం తేదీ 02-04-2026 న జడ్పిహెచ్ఎస్ ఇల్లందకుంట పాఠశాల ఆవరణలో ఘనంగా ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా అధ్యక్షులు సార్ల సంపత్ మాట్లాడుతూ.. డిటిఎఫ్ సీనియర్ నాయకులు పల్కల ఈశ్వర్ రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా తేదీ 04-01-2026 న హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ హాల్‌లో జిల్లా విద్యా సదస్సుతో పాటు అభినందన సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సులో తెలంగాణ రైజింగ్ – 2047 విద్యారంగంపై ప్రముఖ విద్యావేత్త, సంపాదకులు ఎన్. వేణుగోపాల్ ప్రసంగం ఉండనున్నదని, అలాగే తెలంగాణ ఉద్యమ నాయకులు ప్రొఫెసర్ ఎం. కోదండరాం గారు ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్ నిర్మాణంలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని, అందుకే ఈ సదస్సు ఉపాధ్యాయులకు దిశానిర్దేశకంగా నిలుస్తుందని అన్నారు. కావున జిల్లావ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు, విద్యావేత్తలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.
ఇల్లందకుంట మండల డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ వేణు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు సంబంధించిన మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు, జిపిఎఫ్ బిల్లులు, డీఏ బకాయిలు, సరెండర్ బిల్లులు ఇంకా పెండింగ్‌లో ఉండటం దురద ృష్టకరమని అన్నారు. అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను ఆలస్యం లేకుండా విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2026 నూతన సంవత్సర, సంక్రాంతి కానుకగా ఉద్యోగులకు పిఆర్సి అమలు చేయాలని బలంగా డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ ఇల్లందకుంట మండల అధ్యక్షులు సార్ల సంపత్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ వేణుతో పాటు ఉపాధ్యాయులు సమ్మిరెడ్డి, జయప్రకాష్, సురేష్, రాధికా రాణి, ఉమాదేవి, వీరస్వామి, లక్ష్మణ చారి, సుంకరి యాదయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రేకుర్తి డివిజన్లో మున్సిపల్ ఎన్నికల సమావేశం. జాడి బాల్రెడ్డి



**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 2**
కరీంనగర్ రేకుర్తి 19 డివిజన్లో మున్సిపల్ ఎన్నికల సన్నాహా సమావేశం బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాలారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు .ముఖ్య అతిథిగా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో పశ్చిమ జోన్ లో ఉన్న 12 డివిజన్లో కాషాయం జెండా ఎగురవేయాలని అన్నారు. పార్లమెంట్ సభ్యులు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్ కార్పొరేషన్ లో స్మార్ట్ సిటీ కి సుమారు 450 కోట్ల నిధులను తీసుకువచ్చి కరీంనగర్ కార్పొరేషన్ అభివ ృద్ధి చేశారని అన్నారు. బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే కేంద్రం నుండి మరిన్ని నిధులు తెప్పించి అభివ ృద్ధిలో ముందు ఉంటారని రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని కేవలం మోడీ కేంద్ర నిధులతో నే అభివ ృద్ధి జరుగుతుందని అన్నారు .ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, మాజీ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొండపల్లి సతీష్ ,పెద్దపల్లి జితేందర్ ,బండ రమణారెడ్డి, వాసు, పోన్నల రాము, లాలా మురళి, విష? ,ప్రసాద్ రావు, వరాల దేవేందర్, జి .రమేష్ ,ఎల్లంపల్లి రమేష్ , తదితరులు పాల్గొన్నారు.